


2వ పేజీలో...

## ఇల్లు పేద ప్రజల ఆత్మ గౌరవానికి ప్రతీక

**ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్..**

వేములవాడ రూరల్ మండలం చెక్కపల్లి గ్రామంలో ఇందిరమ్మ ఇళ్లను పరిశీలించిన ప్రభుత్వ విప్


# కరీంనగర్ వార్త

కరీంనగర్ - జగిత్యాల - పెద్దపల్లి - రాజన్నసిరిసిల్ల

సోమవారం 11, ఆగష్టు 2025 16 పేజీలు




# స్మార్ట్ కుమ్మక్కు

## లేనిది ఉన్నట్టు... కాసుల కోసం కనికట్టు

2 లో..

**కరీంనగర్ క్రైమ్,ప్రభాతవార్త:** కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ స్మార్ట్ సిటీ పనుల్లో అవకతవకలు అడ్డగోలుగా బయటపడుతున్నాయి.బిల్లు రాగానే రికార్డులు మాయం చేస్తున్న కాంట్రాక్టర్లు,అసలు రికార్డు వాళ్ళ చేతికి ఎవరు ఇస్తున్నారో అన్న విషయాన్ని బయటకు రానివ్వడం లేదు. మరికొన్ని రోజుల్లో ఎన్నికలు రాబోతున్న తరుణంలో అక్రమాలు బయటపడకుండా ఉండేందుకు అప్పటి పాలకులు కాంట్రాక్టర్ లతో చేతులు కలిపి రికార్డులు మాయం చేస్తున్నారని కార్పొరేటర్లు ఫిర్యాదు చేసిన చర్యలు తీసుకోవడంలో అధికారులు మీనమేషాలు లెక్కిస్తున్నారు.కమాండ్ కంట్రోల్ సెంటర్ పనుల్లో కూడా లెక్కకు మించి తప్పులు చేసిన కాంట్రాక్టర్ బిల్లులు తీసుకునేందుకు అడ్డదారుల్లో పయనిస్తున్న తీరుపై ప్రభాతవార్త కథనం....

**స్మార్ట్ సిటీ పనుల్లో అవకతవకలు**

**బిల్లుల కోసం కాంట్రాక్టర్ అడ్డదారులు**



2 లో..

## వ్యవసాయ మార్కెట్ గోదాంలో..
# భారీ అగ్ని ప్రమాదం

**సుమారు రూ.70 లక్షల విలువగల 7లక్షల గన్ని సంచులు దగ్ధం.?**

**మూడు ఫైర్ ఇంజన్ లతో మంటలు ఆర్పే ప్రయత్నం**

**మూసి ఉన్న గోదాంలో అగ్నిప్రమాదం ఎలా జరిగిందో ఇంకా అంతుచిక్కడం లేదు..!**

**సంఘటన స్థలానికి చేరుకుని పరిస్థితిని సమీక్షించిన జిల్లా ఎస్పీ అశోక్ కుమార్,డిఎం జితేంద్ర ప్రసాద్**



మెట్‌పల్లి,ప్రభాతవార్త

మెటుపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ ఆవరణలో పాత గన్ని సంచుల గోదాంలో ఆదివారం ఉదయం భారీ అగ్నిప్రమాదం చోటు చేసుకోగా..సుమారు రూ.70 లక్షల విలువ గల 7లక్షల పాత గన్ని సంచులు దగ్ధం అవగా..రాత్రి 8 గంటల వరకు ఫైర్ అధికారి కృష్ణకాంత్ ఆధ్వర్యంలో,

# చివరి మజిలీకి తప్పని కష్టాలు



2వ పేజీలో...

**వినియోగం లేని వైకుంఠధామాలు.. పట్టించుకోని ప్రభుత్వం.**

ప్రభాతవార్త, కొనరావుపేట

చివరి మజిలీకి తప్పని తిప్పలు వినియోగంలో లేని వైకుంఠధామాలు. గత ప్రభుత్వం ప్రతి గ్రామంలో వైకుంఠధామాలను నిర్మించి, దహన సంస్కారాలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా వైకుంఠధామాలను

# ధర్మపురిలో చిరుత పులి సంచారం

**భయాందోళనలో పరిసర ప్రాంత ప్రజలు**

ధర్మపురి, ప్రభాతవార్త

ధర్మపురి శివారులో చిరుత పులి సంచరించడంతో మండలంలోని కమలాపూర్, నాగారం గ్రామానికి చెందిన గ్రామస్తులు భయాందోళన చెందుతున్నారు.ధర్మపురి శివారులోని పోచం పంపు ప్రాంతంలో చిరుత సంచరిస్తుండగా పొలం పనులకు వెళ్లి తిరిగి వస్తున్న ఓ రైతుకు కనిపించడంతో గ్రామస్తులకు తెలిపాడు. దాంతో అటవీశాఖ అధికారులకు సమాచారం ఇవ్వగా ఆదివారం ఉదయం అటవీ శాఖ నేరెళ్ల బీట్ ఆఫీసర్ జీవన్ తమ సిబ్బందితో కలిసి పులి ఆచూకీ కోసం గాలించారు. రైతు సమాచారం మేరకు వారు పోచం పంపు వద్దకు వెళ్లి పరిశీలించగా చిరుత అడుగు ముద్రలు ఉన్నట్టు గుర్తించారు. ఈ సందర్భంగా బీట్ అధికారి జీవన్ మాట్లాడుతూ



2వ పేజీలో...

## స్మార్ట్ కుమ్మక్కు...

(మొదటి పేజీ తరువాయి..)

**సీసీ కెమెరాల బిల్లుల కోసం:**

సీసీ కెమెరాల ఏర్పాటు చేసిన స్మార్ట్ సిటీ కాంట్రాక్టర్ వాటి పనులు నాణ్యత లేకపోవడంతో బిల్లుల కోసం అడ్డదారుల్లో పయనిస్తున్నారు.సిగ్నల్స్, కెమెరాలు,వైఫై అన్ని ఏర్పాటు చేసి వినియోగంలోకి తెచ్చి బిల్లుకు తీసుకోవాలి.కానీ అవి పనిచేయకపోవడంతో బిల్లుల కోసం లేనిది ఉన్నట్లు చూపేలా కనికట్టు చేశారు.పనిచేయకున్న సిగ్నల్స్ పని చేసినట్టు 3 నెలలు చూపిస్తే బిల్లు తీసుకోవచ్చు.అయితే దీనికి ఖాకీల అనుమతి తప్పనిసరి.దానికోసం గడిచిన పక్షం రోజులుగా సిగ్నల్స్ పని చేస్తున్నట్టు వాటి ద్వారా చలానా లు విధిస్తున్నట్టు ప్రకటనలు విడుదల చేశారు.నెలరోజుల్లో 2 కోట్లు వచ్చినట్టు అధికారులు ప్రకటన విడుదల చేయడం వెనక కాంట్రాక్టర్ హస్తవాసి బాగా పనిచేసినట్టు తెలుస్తుంది.

**సిసిసి ఉన్నదెక్కడ:**

సీసీ కెమెరాల ద్వారా 2కోట్లు సంపాదించినట్లు అధికారికంగా లెక్కల్లో చూపిన అధికారులు అసలు కమాండ్ కంట్రోల్ సెంటర్(సిసిసి)తాత్కాలికంగా జిల్లా కేంద్రంలోని మున్సిపల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విషయం మరిచారు.తాత్కాలికంగా ఏర్పాటు చేసిన సెంటర్ లో అసలు పర్యవేక్షణ ఎవరు చేస్తున్నారు.మున్సిపల్ సిబ్బంది పర్యవేక్షణలో చలానాలు ఎవరు పంపుతున్నారో అర్థం కానీ ప్రశ్నలా మిగిలిపోతుంది.పోలీసులు చలానా పంపితే కంట్రోల్ రూమ్ లో బాధ్యత ఎవరు తీసుకున్నారో తెలియని ప్రశ్న .

**ప్రజాధనం వృధా:**

కమాండ్ కంట్రోల్ సెంటర్ తాత్కాలికంగా మున్సిపల్ కార్యాలయంలో ఏర్పాటు చేశారు.ప్రస్తుతం చక్కగా పనిచేస్తుంది.మరైతే దానికోసం 12 కోట్లతో కొత్త బిల్డింగ్ నిర్మించడం ఎవరి స్వలాభం కోసం అన్నది మున్సిపల్ అధికారులే చెప్పాలి.ఒకవేళ కంట్రోల్ సెంటర్ నిర్మిస్తే దాని పర్యవేక్షణ ఎవరు చేస్తారో అంతూ చిక్కకుండా ఉంది.

**కాంట్రాక్టర్ కోసం ఖాకీలు:**

కాంట్రాక్టర్ బిల్లుల కోసం ఖాకీలు అవినీతి అధికారులు నాయకులతో చేతులు కలిపినట్లు తెలుస్తుంది.నాసిరకం పనులు చేసిన కాంట్రాక్టర్ కోసం అడ్డదారుల్లో ప్రయాణిస్తున్న అధికారులపై ఏసిబి అధికారులు దృష్టి సారించాల్సిన అవసరం ఎంతయినా ఉంది.

కాంట్రాక్టర్,అధికారులు ఒక్కతాటిపై నడుస్తూ ఎవరికి వచ్చేది వారికి వస్తే చాలు, ఏది ఏమైపోతే మాకేమిటి అన్న చందంగా వ్యవహరిస్తున్న తీరు విమర్శలకు తావిస్తుంది..అయినప్పటికీ అవేమీ పట్టించుకోకుండా అధికారులు,బిల్లులు కాంట్రాక్టర్ కి చెల్లించేందుకు సిద్ధమవుతున్నట్లు సమాచారం..ఈ విషయంపై ప్రభుత్వం కమిటీ వేసి పూర్తి స్థాయిలో విచారణ చేపడితే నిజానిజాలు వెలుగులోకి రావడమే కాకుండా,స్మార్ట్ సిటీ పనుల్లో జరిగిన అవకతవకలు బయటకు వస్తాయనే చర్చ జరుగుతుంది....

## వ్యవసాయ మార్కెట్ గోదాంలో భారీ అగ్నిప్రమాదం

(మొదటి పేజీ తరువాయి..)

ఫైర్ సిబ్బంది మూడు ఫైర్ ఇంజన్ ల సహాయంతో గోదాంలో సంచులకు అంటుకున్న అగ్నిని ఆర్పే ప్రయత్నం చేస్తున్నారు.వివరాల్లోకి వెళితే..గోదాం ఇంచార్జి బూరం సురేష్ తెలిపిన వివరాల ప్రకారం..పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ కమిటీ ఆవరణలో గల పురాతన గన్ని సంచుల గోదాంలో ఆదివారం ఉదయం సుమారు 10 గంటల సమయంలో మంటలు చెలరేగిన విషయమై స్థానికులు సమాచారమిచ్చిన వెంటనే..పోలీసులకు అగ్నిమాపక సిబ్బందికి గోదాం అధికారులు సమాచారం అందించారు.దీంతో మూడు ఫైర్ ఇంజన్ లు,మున్సిపల్ వాటర్ ట్యాంకర్ సహాయంతో,గోదాంకు ఉన్న కిటికీ ప్రాంతంలో గోడను జేసీబీ సహాయంతో తొలగించి మంటలను ఆర్పే ప్రయత్నం రాత్రి వరకు కొనసాగుతుంది.కాగా గత 7 ఏళ్లగా గోదాంలో వాడకానికి పనికిరాని 9 లక్షల గన్నీ సంచులు ఉండగా,వాటిలో సిబ్బంది సహాయంతో సుమారు 2లక్షల వరకు బయటకు తీసామని,దగ్ధం అయిన సంచుల విలువ సుమారు రూ.70 లక్షల వరకు ఉంటుందని గోదాం ఇంచార్జి సురేష్ తెలిపారు. ఈ అగ్నిప్రమాదం ఘటనలో ఇంకా భారీ నష్టం జరిగే అవకాశం ఉందని అధికారులు అంచనా వేస్తున్నారు. గోదాంలోని ఎలాంటి విద్యుత్ సరఫరా లేకపోగా..మూసి ఉన్న గోదాంలో అగ్నిప్రమాదం జరగడం వెనుక కారణం మాత్రం ఎవరికి అంతుపట్టడం లేదు.తాగుబోతుల పనా..లేదా ఇతర ఏ కారణమేమో అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు.కాగా ఘటనా స్థలానికి చేరుకున్న జిల్లా ఎస్పీ అశోక్ కుమార్,సివిల్ సప్లై డిఎం జితేంద్ర ప్రసాద్,ఆర్డీవో శ్రీనివాస్ మెట్పల్లి డీఎస్పీ రాములు,తహసీల్దార్ నీత,సిఐ అనిల్ కుమార్ లు పరిస్థితిని పరిశీలిస్తున్నారు.సంఘటన సంబంధించిన పూర్తి వివరాలు అధికారులను అడిగి తెలుసుకుని,గోదాం పరిసర ప్రాంతాన్ని ఎస్పీ పరిశీలించారు.ఏది ఏమైనా గోదాంలో జరిగిన అగ్నిప్రమాద నష్టం విలువ ఒక్కో అధికారి ఒక్కో రకంగా చెప్పడం,ఫైర్ అధికారులను అడిగితే ఇంకా నష్టం అంచనా వేయలేమని తెలపడం గమనార్హం.ఇంత విలువైన గోదాం పరిసర ప్రాంతాల్లో,ఎలాంటి రక్షణ చర్యలు,సీసీ కెమెరాలు లేకపోవడం పట్ల పలువురు పలురకాలుగా చర్చించుకుంటున్నారు.

# ఇల్లు పేద ప్రజల ఆత్మ గౌరవానికి ప్రతీక





**వేములవాడ రూరల్ ప్రభాతవార్త**

ఇందిరమ్మ ఇల్లు పేద ప్రజల ఆత్మ గౌరవానికి ప్రతీక అని రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అన్నారు.. ఆదివారం వేములవాడ రూరల్ మండలం చెక్కపల్లి గ్రామంలో రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న ఇందిరమ్మ ఇళ్లను రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పరిశీలించారు.. లబ్ధిదారులతో మాట్లాడి వివరాలు అడిగి తెలుసుకున్నారు..అనంతరం ఆయన మాట్లాడుతూ నియోజకవర్గ పరిధిలో ఇందిరమ్మ ఇళ్లు ఇప్పటికే బేస్ మెంట్ పూర్తి చేసుకొని నిర్మాణ పనులు శరవేగంగా కొనసాగుతున్నాయని అన్నారు..రాష్ట్రంలోని నిరుపేదలు, గూడు లేనివారు ఆత్మగౌరవంతో బతకాలనే ఆలోచనతో ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్లు నిర్మించాలని నిర్ణయించిందని తెలిపారు.. గత ప్రభుత్వం పది సంవత్సరాలపాలనలో ఒక్క డబుల్ బెడ్ రూమ్ ఇల్లు నిర్మాణం చేయలేదని అన్నారు.. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు చెప్పినట్లుగా పేద ప్రజలకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేసి నిర్మాణం చేస్తున్నామని తెలిపారు.. రాష్ట్రంలోని ప్రతి నియోజకవర్గానికి 3500 ఇళ్ల నిర్మాణాలు చేపట్టడం జరుగుతుందని తెలిపారు..ఇందిరమ్మ ఇల్లు లబ్ధిదారులు మాట్లాడుతూ గతంలో ఇందిరమ్మ కాలంలో ఇందిరమ్మ ఇల్లు మంజూరు అయ్యాయని, ఆనాడు ఇందిరమ్మ ప్రభుత్వ హయాంలో మా చిన్న కొడుకు ఇందిరమ్మ ఇల్లు వచ్చిందని మళ్లీ ఇప్పుడు నా పెద్ద కొడుకుకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు అయిందని ఆనందంతో తెలిపారు..గత పది సంవత్సరాల్లో గత ప్రభుత్వం డబ్బులు బెడ్ రూమ్ ఇల్లు ఇస్తామని ఒక్క ఇల్లు కూడా కట్టి ఇవ్వలేదని వాపోయారు.. మళ్లీ ప్రజా ప్రభుత్వంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహకారంతో, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ కృషితో నేడు ఇందిరమ్మ ఇల్లు మంజూరు అయి నిర్మాణం చేపట్టడం జరిగిందన్నారు..ఇందిరమ్మ ఇల్లు పథకం పేదోడికి గొప్ప వరం లాంటిదని అసలు ఉండటానికి ఇల్లు లేని వారికి ప్రభుత్వం చేపట్టిన ఈ పథకం ఎంతో ఉపయోగపడుతుందన్నారు..

ఇందిరమ్మ ఇల్లు నిర్మాణంతో సొంత ఇల్లు ఉందన్న సంతృప్తి కలుగుతోందన్నారు..కాగా వేములవాడ పట్టణంలోని 17వ వార్డుకు చెందిన పల్లపు శారద పూరి గుడిసెలో నివసించగా ఆదివారం రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ వారి ఇంటికి వెళ్లి గుడిసెను పరిశీలించారు.. ప్రజా ప్రభుత్వంలో ప్రభుత్వ విప్ వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ కృషితో వారం రోజుల్లోనే రేషన్ కార్డు ఇప్పియడం జరిగిందని లబ్ధిదారులు పేర్కొన్నారు... కాగ త్వరలో పల్లపు శారదకు ఇందిరమ్మ ఇల్లు ఇప్పిస్తానని ప్రభుత్వ విప్ హామీ ఇచ్చారు..



## ధర్మపురిలో చిరుత పులి సంచారం

(మొదటి పేజీ తరువాయి..)

చిరుత పులి సంచారం వాస్తవమేనని పేర్కొంటూ, చుట్టుపక్కన గ్రామస్తులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.పొలం పనులకు వెళ్లిన రైతులు, కూలీలు పనులు ముగించుకొని తొందరగా ఇంటికి చేరుకోవాలని, వెళ్లేటప్పుడు, తిరిగి వచ్చేటప్పుడు గుంపులు గుంపులుగా వెళ్లాలని సూచించారు.

## చివరి మజిలీ కి తప్పని కష్టాలు..

(మొదటి పేజీ తరువాయి..)



ప్రభుత్వం నిర్మించింది నిర్మించిన వైకుంఠధామాల్లో సమస్యలు ఉండడంవల్ల చివరి మజిలీకి కష్టాలు తప్పడం లేదు.కోనరావుపేట మండలంలో 28 గ్రామపంచాయతీలు ఉన్నాయి ప్రతి గ్రామపంచాయతీకి వైకుంఠధామం నిర్మాణానికి 13 లక్షల రూపాయలను మంజూరు చేసింది. కానీ కొన్ని గ్రామాల్లో వైకుంఠధామాలు పూర్తయినప్పటికీ సమస్యలు ఉన్నాయి మరికొన్ని గ్రామాల్లో పూర్తిస్థాయిలో నిర్మాణం జరగలేదు. పూర్తయిన వైకుంఠధామాల్లో లైట్లు నీటి వసతులు ఏర్పాటు చేయలేదు. దీనివల్ల దహన సంస్కారాలకు ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు కొన్ని గ్రామాల్లోవైకుంఠధామాల్లో సమస్యలు ఉండడం వల్ల ప్రజలు వారి పంట పొలాల్లోనే దహన సంస్కారాలు చేసుకుంటున్నారు. కొంతమంది చేతి లైట్ల ద్వారావైకుంఠధామాల్లోకి వెళ్లి దహన సంస్కారాలు తప్పని పరిస్థితుల్లో చేసుకుంటున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి వైకుంఠధామాల్లో మౌలిక వసతులు ఏర్పాట్లు చేసి చివరి మజిలీకి కష్టాలు లేకుండా చూడాలని మండల ప్రజలు కోరుతున్నారు

## ఘనంగా మార్కెట్ కమిటి చైర్మన్ పుట్టినరోజు వేడుకలు

*నెక్కొండ, ఆగస్టు 10, ప్రభాతవార్త*

మార్కెట్ కమిటీ చైర్మన్ రావుల హరీష్‌రెడ్డి జన్మదిన వేడుకల సందర్భంగా నర్సంపేట పిసిసి సభ్యులు సొంటి రెడ్డి రంజిత్ రెడ్డి ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బక్కి అశోక్ డిసిసి ప్రధాన కార్యదర్శి పెండ్యాల హరిప్రసాద్ నెక్కొండ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఐదునూరి సాయికృష్ణ నర్సంపేట కోర్టు ఏ జి పి అడ్వకేట్ బండి శివకుమార్ రామలయ కమిటీ చైర్మన్ కొమ్మిరెడ్డి సుధాకర్ రెడ్డి మండల ఉపాధ్యక్షులు గరికపాటి హన్మంత్ రావు పోలిశెట్టి బాను మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్లు ఆవుల శ్రీనివాస్ లావుడ్యా తిరుమల్ మాదటి శ్రీనివాస్ కోశాధికారి కొల్లి సుబ్బారెడ్డి మహిళా కాంగ్రెస్ అధ్యక్షులు తాటిపత్రి నాగేంద్రమ్మ యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు సింగం ప్రశాంత్ మార్కెట్ డైరెక్టర్ లు రావుల మహిపాల్ రెడ్డి పాల్గొన్నారు

# రైతులను బెదిరింపులకు పాల్పడుతున్న కాంగ్రెస్ పార్టీ

**-బిజెపి ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షులు నంద్యాడపు వెంకటేష్**

**-మండల అధ్యక్షుడు కర్ణావత్తుల వేణు**

రుద్రంగి ప్రభాతవార్త:



రుద్రంగి బిజెపి పార్టీ మండల అధ్యక్షుడు కర్ణావత్తుల వేణు ఆధ్వర్యంలో హర్ ఘర్ తిరంగా బైక్ ర్యాలీ నిర్వహించారు.చాటేది ఒక బీజేపి పార్టీనే అని బీజేపి ఓబీసి జిల్లా అధ్యక్షుడు నంద్యాడపు వెంకటేష్ అన్నారు. ఆదివారం రుద్రంగి మండలకేంద్రంలో బీజేపి ఆధ్వర్యంలో హర్ ఘర్ తిరంగా బైక్ ర్యాలీ నిర్వహించారు. దీనికి ముఖ్య అతిథిగా హర్ గర్ తిరంగ యాత్ర జిల్లా కో కన్వీనర్, బిజెపి ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షుడు నంద్యాడపు వెంకటేష్ హాజరయ్యారై మాట్లాడుతూ.. హర్ ఘర్ తిరంగా ద్వారా ప్రజలలో జాతీయ భావం పెంపొందించాలానే ఉద్దేశంతో ప్రధాని నరేంద్ర మోడీ హర్ గర్ తీరంగా యాత్ర చేపట్టాలని అన్నారు. స్వాతంత్రం కోసం మహనీయులు చేసిన పోరాటాలను స్మరించుకుంటూ, వారి జీవితాలను ఆదర్శంగా తీసుకొని ప్రతి ఒక్కరిలో దేశం పట్ల, జాతీయ జెండా పట్ల పౌరులలో జాతీయ భావం పెంచే ఆలోచనతో, మహనీయుల విగ్రహాలను సుద్ది చేయాలని, వారు భారతమాత కోసం వారి జీవితాలను త్యాగం చేశారన్నారు. అలాగే యూరియా పంపిణీ విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం అయిందని, కేంద్ర ప్రభుత్వం రైతులకు సరిపడా యూరియాను రాష్ట్ర ప్రభుత్వనికి సరఫరా చేసిందని, రాష్ట్ర ప్రభుత్వం కేంద్రానికి ఇచ్చిన నివేదిక కంటే అదనంగా 5 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా ను కేంద్ర ప్రభుత్వం ఇచ్చిందని, కానీ కాంగ్రెస్ ప్రభుత్వం యూరియాను బ్లాక్ లో అమ్ముకుంటు రైతులను ఇబ్బందులకు గురి చేస్తుందని మండిపడ్డారు. రైతులు ఇబ్బంది పడి తమ ఆవేదనను మీడియా ముఖంగా వ్యక్త పరిస్తే మళ్ళీ రైతులను బెదిరించి తప్పుడు మాట్లాడించడం గతంలో బిఆర్ఎస్ ఇపుడు కాంగ్రెస్ పార్టీ చేస్తుందని, అలా రైతులను బెదిరించి మాట్లాడించాలని చూస్తే రైతులు గమనిస్తున్నారని, యూరియా కొరత లేకపోతే రైతులు ఎందుకు క్యూ లైన్ లో గుంపులుగా ఉంటున్నారని ప్రశ్నించారు. గతంలో బిఆర్ఎస్ ప్రభుత్వం చేసిన తప్పులే కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తుందని అన్నారు. ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే రైతులకు యూరియా ఇబ్బందులు లేకుండా చూడాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు మల్యాల శ్రీనివాస్, గండి శ్రీనివాస్, మొగుళ్ళ శ్రీహరి, భుక్య నరేష్, తాళ్లపల్లి బాల కిషన్ రావు, దర్శనం లింగయ్య, బలగం శ్రీధర్, అల్లూరి రవీందర్ రెడ్డి, మంచె వసంత్, బాసని దయానందం, గసికంటి వెంకటి, అజ్మీరా నరేష్, పండుగ సంతోష్, పల్లి మనోజ్, అక్కెనపల్లి నర్సింగరావు, పండుగ గంగాధర్, మల్యాల కారుణ్య, పల్లింకొండ ప్రభాకర్, పల్లి సాత్విక్ తదితరులు పాల్గొన్నారు.

# మండల కేంద్రంలో శీతలావస్థలో సీసీ రోడ్డు.. ఇబ్బందులు పడుతున్న గ్రామస్తులు

**-రోడ్డుమీద పారుతున్న మురికి నీరు**

**-జిల్లాలోనే అభివృద్ధి నోచుకోని మండలం**

ప్రభాత వార్త కొనరావుపేట:

పాలకులు,ప్రభుత్వాలు మారిన కోనరావుపేట మండల కేంద్రం మారడం లేదు మండల కేంద్రంలోని బస్టాండ్ నుండి గాంధీనగర్ వరకు ఇరుకు రోడ్డు శీతలవస్తులు సీసీ రోడ్డుపై పారుతున్న మురికి నీరు పట్టించుకునే వారు లేరని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు గత ప్రభుత్వం ఎన్నికల ముందు మండల కేంద్రాన్ని అభివృద్ధి చేస్తానని హామీ ఇస్తున్నారు గెలిచినాక హామీలు మర్చిపోతున్నారు కానీ ఇప్పటివరకు ఏ నాయకుడు కూడా మండల కేంద్రం ని అభివృద్ధి చేయడం లేదు గత కొన్ని సంవత్సరాల క్రితం వేసిన సి సి రోడ్డు అప్పటి నుండి ఇప్పటివరకు రోడ్డుపై తట్టెడు మట్టి కూడా పోయలేదు ఇండ్లలోని మురికి నీరు రోడ్డు మీద పారడమే కాకుండా ప్రధాన రహదారి సిసి రోడ్డు గుంతల మయంగా మారింది. ప్రధాని రహదారి వెంట డ్రైనేజీలు లేకపోవడంతో ఇండ్లు మురికి



నీరు అంతా రోడ్డుమీదికి వద్దిలేయడంతో రోడ్ అంతా బురద మయంగా మారి ఈగలు దోమలు ఎక్కువ ఎక్కువ కావడమే కాకుండా దుర్గంధం వెద వెదజల్లుతుంది. వెంటనే ప్రభుత్వం రోడ్డు వెడల్పు కార్యక్రమం చేపట్టి డ్రైనేజీలు ఏర్పాటు చేసి మండల కేంద్రాన్ని అభివృద్ధి చేయాలని గ్రామస్తులు ప్రభుత్వ విప్ ఆదిశ్రీనివాస్ ను కోరారు

# బిసిల పట్ల కేంద్రానికి చిత్తశుద్ధి ఉంటే 42శాతం రిజర్వేషన్లు అమలు చేయాలి

**-సిపిఐఎం పెద్దపల్లి మండల కార్యదర్శి కల్లెపల్లి అశోక్**

**-పెద్దపల్లిలో ప్లకార్డులతో సిపిఐఎం నేతల నిరసన**

పెద్దపల్లి, ప్రభాతవార్త:



బిసిల పట్ల కేంద్రానికి చిత్తశుద్ధి ఉంటే 42శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని సిపిఐఎం పెద్దపల్లి మండల కార్యదర్శి కల్లెపల్లి అశోక్ అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో బిసిలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయడానికి కేంద్రప్రభుత్వం పార్లమెంటులో చట్టం తీసుకురావాలని, 9వ షెడ్యూల్‌లో చేర్చాలని డిమాండ్ చేస్తూ పెద్దపల్లిలోని అంబేద్కర్ విగ్రహం ముందు ఆదివారం సిపిఎం మండల కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం ప్లకార్డులతో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం 42శాతం రిజర్వేషన్ అమలు శాసనసభలో తీర్మానం చేసి కేంద్రానికి పంపితే బీజేపీ ప్రభుత్వం బిసి రిజర్వేషన్లతో ఆడుకుంటుందని, ఇది సామాజిక న్యాయానికి వ్యతిరేకం తెలంగాణలో బిసి రిజర్వేషన్ ఆడుకుంటున్న బీజేపీ, కానీ బిజెపి పాలిత రాష్ట్రాలైన గుజరాత్, యుపి, ఇతర రాష్ట్రాల్లో మైనార్టీలకు బిసి రిజర్వేషన్లు అమలు చేస్తూ, తెలంగాణలో దానికి వ్యతిరేకంగా మాట్లాడుతున్నదని అన్నారు. ముస్లిముల్లో దూదేకుల, తదితర అట్టడుగు తరగతుల వారున్నారని, వెనుకబడినవారు కాబట్టే వారికి రిజర్వేషన్లు అమలు చేస్తున్నారని, మతం ఆధారంగా రిజర్వేషన్లు కాదన్న విషయాన్ని మండల్ కమిషన్ కూడా చెప్పిందని, బిసిల రిజర్వేషన్లకు వ్యతిరేకంగా జరుగుతున్న కుట్ర ఇదని, ఇప్పటికైనా బిజెపి ఆ పద్ధతులను ఉపసంహరించుకొని, రాష్ట్రంలో బిసిలకు రిజర్వేషన్లు అమలు జరిగేలా, కేంద్రంలో చట్టం చేయాలన్నారు. బిజెపి కేంద్ర ప్రభుత్వ మొండి వైఖరి వీడనాడి బీసీ రిజర్వేషన్లు అమలుకై పార్లమెంట్లో చట్టం చేయకపోతే సిపిఎం పార్టీ కలిసొచ్చే శక్తులన్నిటిని కూడా కలుపుకొని బీసీ రిజర్వేషన్ల సాధనకై దేశవ్యాప్త ఉద్యమాలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐఎం జిల్లా కమిటీ సభ్యులు సిపెల్లి రవీందర్, నాయకులు జిల్లాల ప్రశాంత్, మోదుంపల్లి శ్రవణ్, కుమ్మరి నవీన్, అజయ్, రామ్ చరణ్ తదితరులు పాల్గొన్నారు.

## నేరాలు-దారుణాలు

# ఆత్మహత్యకు యత్నించిన కానిస్టేబుల్ చికిత్స పొందుతూ మృతి

పెద్దపల్లి, ప్రభాతవార్త:



ఆత్మహత్యకు యత్నించిన పెద్దపల్లి డిసిపి కార్యాలయంలో కానిస్టేబుల్‌గా విధులు నిర్వహిస్తున్న 2013 బ్యాచ్‌కు చెందిన కామారపు అనిల్ చికిత్స పొందుతూ ఆదివారం మృతి చెందాడు. కరీంనగర్ సుభాష్ నగర్‌కు చెందిన కానిస్టేబుల్ అనిల్ గత వారం రోజుల క్రితం గడ్డి మందు సేవించి ఆత్మహత్యకు యత్నించాడు. దీంతో అతన్ని కుటుంబ సభ్యులు హైదరాబాద్‌లోని కిమ్స్ ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. అనిల్ ఆరోగ్య పరిస్థితి విషమించి ఆదివారం మృతి చెందాడు. బంధువులు, స్నేహితులు తెలిపిన వివరాల ప్రకారం అనిల్ సుల్తానాబాద్ పోలీస్ స్టేషన్‌లో విధులు నిర్వహించి, 317 జీవోలో పెద్దపల్లి డిసిపి ఆఫీస్‌కు ఆటాచ్ అయ్యారు. అనిల్ తన స్నేహితులకు కొంత మందికి అప్పులు ఇప్పించగా, వాటిని అతని స్నేహితులు తిరిగి చెల్లించకపోవడంతో అప్పులు ఇచ్చిన వారు అనిల్ డబ్బులు చెల్లించాలని ఒత్తిడి చేయడంతో మనస్థాపానికి గురై ఆత్మహత్యకు పాల్పడ్డట్లు తెలిపారు.

# బాధిత కుటుంబానికి పరామర్శ

గొల్లపల్లి, ప్రభాతవార్త :



మండలంలోని గోవిందు పల్లి గ్రామానికి చెందిన పారిశుద్ధ కార్మికుడు లింగంపల్లి యాదగిరి శనివారం అనారోగ్యంతో మృతి చెందగా విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ముస్కు నిశాంత్ రెడ్డి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. తక్షణ సహాయం కింద కుటుంబ సభ్యులకు ఐదు వేల రూపాయల ఆర్థిక సాయం అందజేశారు. వెంట మాజీ సర్పంచ్ రేవెల్ల సత్యనారాయణ గౌడ్, చిర దిలీప్, రఘుపతి రెడ్డి లు పాల్గొన్నారు.

# ప్రమాదవశాత్తు బావిలో పడి రైతు మృతి

ప్రభాతవార్త కొనరావుపేట:



అన్నదాతకు అన్ని కష్టాలే పంట పొలంలో ప్రమాదవశాత్తు బావిలో పడి ఓ రైతు మృతి చెందిన సంఘటన కోనరా వుపేట మండలం సుద్దాల గ్రామంలో చోటుచేసుకుంది గ్రామానికి చెందిన కుంటెల్లి రామస్వామి (45) అనే రైతు వ్యవసాయ బావిలో పడి మృతి చెందాడు గ్రామస్తుల కథనం ప్రకారం రామస్వామి ఉదయం తన పొలానికి నీరు పెట్టడానికి వెళ్లాడు. ఈ క్రమంలో విద్యుత్తు స్టార్టర్ బావి పక్కనే ఉండ దంతో కరెంటు పెట్టడానికి వెళ్లి ప్రమాదవశాత్తు కాలుజారి బావిలో పడి మృతి చెందినట్లు అనుమాన వ్యక్తం . చేస్తున్నారు ఉదయం వెళ్లిన రామస్వామి రాత్రి వరకు కూడా ఇంటికి రాకపోవడంతో భార్య కొమరవ్వ కుమారుడు అరవింద్ అనుమానం వచ్చి భాయి వద్దకు వెళ్లి చూసేసరికి బావిలో శవమై కనిపించాడు. ఈ విషయమై కోనరావుపేట పోలీసులకు సమాచారం అందించడంతో ఏఎస్ఐ తిరుమల్ సంఘటన స్థలానికి చేరుకొని మృతదేహాన్ని గ్రామస్తుల ద్వారా బయటకు తీయించి ప్రమాదానికి గల కారణాలు పరిశీలిస్తున్నారు.

# నూతన టీ వరల్డ్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే దొంతి

నర్సంపేట, ఆగస్టు 10, ప్రభాతవార్త

చెన్నారావుపేట మండలానికి చెందిన కేశపాక వంశీ నర్సంపేట పట్టణంలోని నెక్కొండ రోడ్డులో నూతనంగా ఏర్పాటు చేసుకున్న టీ వరల్డ్ షాపును ముఖ్య అతిథిగా నర్సంపేట నియోజకవర్గ శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డి విచ్చేసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో నర్సంపేట నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కోట బురుజుల రక్షణకై హైకోర్టు రిటైర్డ్ జడ్జి చంద్రకుమార్ ను కలిసిన నాయకులు

కోరుట్ల, ప్రభాతవార్త :

చారిత్రక నేపథ్యం వున్న కోరుట్ల కోట బురుజుల రక్షణకై అనేక రకాలుగా పోరాటాలు చేసినప్పటికీ లక్ష్యం నెరవేరడం లేదని, ఇక న్యాయ పరమైన ఉద్యమాలకు శ్రీకారం చుట్టేందుకు హైకోర్టు రిటైర్డ్ జడ్జి బి చంద్ర కుమార్ తో తెలంగాణ ప్రజాసంఘాల జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ పేట భాస్కర్, సిపిఐ నేత చెన్న విశ్వనాథం లు మంతనాలు జరిపారు.ఆదివారం కోరుట్ల ఐబి గెస్ట్ హౌస్ లో జస్టిస్ చంద్రకుకమార్ ను కలిసిన కోట బురుజుల పరిరక్షణ సమితి నాయకులు బురుజు స్థలాలకు సంబంధించిన పూర్వాపరాలు తెలిపారు. మూడు ఎకరాల ఇరవై ఒక గుంటల గురుజు స్థలాల్లో అనేక అక్రమ నిర్మాణాలు జరిగాయని, పురావస్తు శాఖ పరిధిలో దాదాపు రెండు వందల పిట్లు దూరంలో వున్న జివోలను రియల్టర్లు కొందరు స్థానిక రాజకీయ పార్టీల నాయకులను మేనేజ్ చేసుకుని రద్దు చేయించారన్నారు. ప్రస్తుతం బురుజుల పరిధిని పదిహేను పిట్లకు కుదించి జివో తెచ్చారని వివరించి సంబంధిత ఫైల్లను అందించారు. ఈ సందర్భంగా జస్టిస్ చంద్ర కుమార్ మాట్లాడుతూ బురుజులకు సంబంధించిన పూర్వాపరాలు అన్ని పరిశీలించినట్లు ఇది న్యాయ బద్దమైన పోరాటమని ఇక్కడి ప్రజలకు అండగా తాను వుంటానని భవిష్యత్తులో పరిరక్షణ సమితి పక్షాన హైకోర్టు స్థాయి న్యాయ పోరాటాలకు సహకరిస్తామన్నారు.



# ఘనంగా మానసాదేవి సహిత నవనాగ, గణపతి, సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ప్రతిష్టాపన

కోరుట్ల, ప్రభాతవార్త :





పట్టణంలోని శ్రీ సాయిరామ ఆలయంలో మానసా దేవి సహిత నవనాగ, గణపతి సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ప్రతిష్టాపన మహోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆదివారం ఉదయం ఆలయ అర్చకులు రమేష్ శర్మ, శివపురం వినయ్ శర్మ, నారాయణ శర్మ, భరద్వాజ శర్మలు ఆదివారం ఉదయం 3:30 నిమిషాలకు బలిహరణ స్వామివారి విగ్రహ, యంత్ర ప్రతిష్టాపన మహోత్సవం చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో కాంతారెడ్డి, ఆలయ చైర్మన్ బాలే నరసయ్య, శ్రీ వెంకటేశ్వర ఆలయ చైర్మన్ యతిరాజం నరసయ్య, ఆలయ డైరెక్టర్లు, భక్తులు పుప్పాల ప్రభాకర్ ఉమాదేవి, ఎల్మెట్టి భూమిరెడ్డి, నాగభూషణం తదితరులు పాల్గొన్నారుజువ్వాడి కృష్ణారావు పూజలు....కోరుట్ల పట్టణంలోని ప్రసిద్ధి చెందిన శ్రీ షిరిడి సాయిబాబా ఆలయంలోమానసా దేవి గణపతి సుబ్రహ్మణ్య స్వామి నవ నాగ విగ్రహ ప్రతిష్టాపన ఆదివారం అంగరంగ వైభవంగా జరిగగా రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వడి కృష్ణారావు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. జువ్వాడి కృష్ణారావు వెంట పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తిరుమల గంగాధర్, ఎంబేరి సత్యనారాయణ పాల్గొన్నారు

# రాజ్యాంగం ఫలితాలు ప్రజలందరికీ దక్కాలి

## హైకోర్టు మాజీ జస్టిస్ బి చంద్రకుమార్



**కోరుట్ల, ప్రభాతవార్త :** కోరుట్ల పట్టణంలోని సినారే కళాభవన్లో వామపక్షాల పూలే అంబేద్కర్ మైనార్టీ ప్రజా సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో భారత రాజ్యాంగం నేటి పరిస్థితులు పై అవగాహన సదస్సు జరిగింది. ఈ సదస్సులో జడ్జి చంద్రకుమార్ మాట్లాడుతూ దేశంలో ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని ఓటు అమ్ముకోవద్దని, రాజ్యాంగం పేదల పక్షాన అమలుకుతుందని సమ సమాజంకై దేశ ప్రజలు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. మానస వికాస రాష్ట్ర నాయకుడు డి. హనుమంతరావు మాట్లాడుతూ మానవ హక్కులు ఈ దేశంలో భారత రాజ్యాంగం కల్పించిందని మనము ఆకులను కాపాడుకుంటూ రాజ్యాంగ బాధ్యతగా ఉండాలని తెలిపినారు దోపిడీని నిర్మించినది అని, మహిళా రక్షణ కల్పించి ఒదన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ సీనియర్ రాష్ట్ర కమిటీ సభ్యుడు చెన్న విశ్వనాథం, ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు సుతరి రాములు, ప్రధాన కార్యదర్శి ఎండి ముక్రం, ఎండి మోలానా, సిపిఎం జిల్లా నాయకులు జి తిరుపతి నాయక్, కొంచెం శంకర్, ఎండి రజియా,ఎల్లా పోచన్న,సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా నాయకుడు చింతా భూమేశ్వర్, గంగాధర్, కరీం, ప్రజా సంఘాల నేత పేట భాస్కర్, సమాజ్వాద్ పార్టీ నేత ముజాహి సిపిఐ నాయకులు ములుగురి హనుమంతు, ఎత్తండి భూమన్న, గంగరాజు, రాజయ్య ,భారత్ బచావో నాయకుడు పిట్టల నారాయణ పాల్గొన్నారు

# ప్రభుత్వ పాఠశాలలకే ప్రాధాన్యత

## ఘణనీయంగా పెరుగుతున్న ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు

## ప్రభుత్వ పాఠశాలల వైపు మొగ్గు చూపుతున్న తల్లిదండ్రులు



**గోవిందరావుపేట ప్రభాతవార్త** చల్వాయి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలకే విద్యార్థిని,విద్యార్థుల తల్లిదండ్రులు మొగ్గు చూపుతున్నారని, విద్యాస్థాయిని ప్రతిబింబించేలా ఈ ఏడాది ప్రభుత్వ పాఠశాలలో కొత్త గా చేరిన విద్యార్థుల సంఖ్య గణనీయంగా పెరిగిందని ప్రధానోపాధ్యాయులు హాట్కర్ సమ్మయ్య అన్నారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ, ప్రాథమిక పాఠశాలలో 60 మంది విద్యార్థులు కొత్తగా అడ్మిషన్ తీసుకున్నారని, ఈ పాఠశా లలో మొత్తం విద్యార్థిని, విద్యార్థుల సంఖ్య (140) చేరిందని, ప్రాథ మిక పాఠశాల చల్వాయి కృతిమ మేధాసాంకేతిక విద్య(ఏ. వన్.) అందించడం జరుగుతుంది .ప్రస్తుతం ములుగు జిల్లాలో ఐదు పాఠశాలలు మాత్రమే అందుబాటులో ఉందని, ఈ సంవత్సరం మన పాఠశాలలో కలెక్టర్ ఆధ్వర్యంలో ప్రారంభం చేయబడింది . నిష్ణాతులైన ఉపాధ్యాయులచే ప్రత్యేక శ్రద్ధతో బోధన ప్రాథమిక పాఠశాలలో జరుగుచున్నది నాణ్యత మైన బోధన వెనుకబడిన విద్యార్థులకు ప్రత్యేక శ్రద్ధతో కృత్యాదార బోధన జరుగుతున్నది. దిశా ఎద్యుకేషన్ సొసైటీ చెన్నై వారి సహకారంతో ప్రత్యేక ఇంగ్లీష్ లెర్న్ టు రీడ్ ప్రోగ్రాం జరుగుచున్నది .మా పాఠశాల విద్యార్థుల తల్లిదండ్రుల మాపై నమ్మకాలతో విద్యార్థులు ఇంకా నూతన అడ్మిషన్ జరుగు తున్నది జరుగుతున్నాయని పాఠశాల ప్రధానోపాధ్యాయులు హట్కర్ సమ్మయ్య అన్నారు. .రేండ్ల ప్రవల్లిక ఎం. పి. పి. ఎస్. వెంగళరావుపేట వెంకటా పురం మండలం. ఎస్. జి.టి. టీచరుగా పనిచేస్తున్నారు . వారి భర్త పోలీస్ డిపార్ట్మెంట్ లో పనిచేస్తున్నారు . ఇద్దరు ప్రభుత్వ ఉద్యోగులు వారి పిల్లల్ని చల్వాయి ప్రాథమిక పాఠశాల చేర్పించారని, ప్రభుత్వ పాఠ శాలలో చదివించడం అభినందనీయమని ప్రధానోపాధ్యాయులు సమ్మయ్య అన్నారు. ఈ కార్యక్రమంలోఉపాధ్యాయ బృందం వాసుదేవరెడ్డి , మాధవి లత, సంజీవరాణి , వీరబోయిన పావని ,కే .సరిత పాల్గొన్నారు .

# కోరుట్ల వార్త

# మాజీ కౌన్సిలర్ అన్వర్ కు పరామర్శ

కోరుట్ల టౌన్, ప్రభాతవార్త :



ఇటీవల ప్రమాదవశాత్తు గాయపడిన కోరుట్ల పట్టణ మాజీ మున్సిపల్ కౌన్సిలర్ అన్వర్ ను జగిత్యాల జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కల్వకుంట్ల విద్యాసాగర్ రావు స్వగృహానికి వెళ్లి పరామర్శించి, బాగోగులు అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట నాయకులు బట్టు సునీల్, మురళి, ఫహీం, అన్వర్, పలువురు బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, తదితరులున్నారు

# పలువురిని పరామర్శించిన జువ్వాడి కృష్ణారావు

కోరుట్ల టౌన్, ప్రభాతవార్త :



కోరుట్ల మున్సిపల్ తాజా మాజీ కౌన్సిలర్ సంగ లింగం, తాజా మాజీ కౌన్సిలర్ ఎంబేరి నాగభూషణం సతీమణి ఇటీవల అనారోగ్యానికి గురై శస్త్ర చికిత్స చేయించుకోగా వారిని రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు పరామర్శించి బాగోగులు అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట కోరుట్ల పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తిరుమల గంగాధర్, శీలం వేణు, ఆడెపు మధు, ఎంబేరి సత్యనారాయణ, సురేష్ గౌడ్ తదితరులు ఉన్నారు

# గణేశ నవదుర్గా మండలి అధ్యక్షులు కటుకం గణేష్ కు సన్మానం

కోరుట్ల టౌన్, ప్రభాతవార్త :

కోరుట్ల గణేశ నవదుర్గ మండలి నూతన అధ్యక్షుడిగా రెండవసారి ఏకగ్రీవంగా ఎన్నికైన సీనియర్ పాత్రికేయులు కటుకం గణేష్ ను కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు శనివారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా జువ్వాడి కృష్ణారావు మాట్లాడుతూ కటుకం గణేష్ అధ్యక్షులుగా ఎన్నిక కావడం చాలా సంతోషంగా ఉందని ఆయన అన్నారు.కటుకం గణేష్ ముమ్మందు మరెన్నో ఉన్నత స్థాయి పదవులు చేపట్టాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు తిరుమల గంగాధర్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కొంతం రాజం, పట్టణ కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు మచ్చ కవిత, వెంకటేశ్వర దేవాలయం చైర్మన్ యతిరాజం నరసయ్య, కాంగ్రెస్ పార్టీ నాయకులు జింధం లక్ష్మీనారాయణ, పుప్పాల ప్రభాకర్, కటుకం దివాకర్, దశరథం, ఎంబేరి సత్యనారాయణ పాల్గొన్నారు.



## ప్రమాదవశాత్తు ఆసుపత్రి భవనంపై నుండి పడి వ్యక్తి మృతి

మహబూబాబాద్ టౌన్,ఆగస్టు10,(ప్రభాతవార్త):



ఆసుపత్రి భవనం పై నుండి ప్రమాదవశాత్తు కిందపడి వ్యక్తి మృతిచెందిన సంఘటన ఆదివారం మహబూబాబాద్ జిల్లా ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో చోటుచేసుకుంది. ఎస్సై శివ తెలిపిన వివరాల ప్రకారం ఇనుగుర్తి మండలం చిన్ననాగారం గ్రామానికి చెందిన నాయిని చిన్న అయిలయ్య(60) ఈ నెల 7న జ్వరంతో మహబూబాబాద్ ప్రభుత్వ జనరల్ ఆసుపత్రికి తన బార్య యాదమ్మ, చెల్లెలు కోమలతతో కలసి వచ్చాడు. డాక్టర్లు చికిత్స అందిస్తున్న క్రమంలో అతడు గతంలోనే మందుకు బానిసై ఉండడంతో ఇంటికి ఎప్పుడు వెళ్లాలా అని చూస్తూఉండేవాడు. ఈ క్రమంలో ఆదివారం తెల్లవారుజామున మూడు గంటల సమయంలో తన బార్య పక్కన పడుకొని ఉండడంతో ఇదే అదునుగా బావించి ఇంటికి వెళ్లాలనే ఉద్దేశ్యంతో ఆసుపత్రి నుండి బయటకు వచ్చే క్రమంలో ప్రమాదవశాత్తు ఆసుపత్రిలోని ఆక్సిజన్ గది పక్కన ఉన్న తలుపులు తీసి అదే దారి అనుకొని ముందుకు రావడంతో కిందపడి మరణించాడు. మృతునికి ముగ్గురు పిల్లలు ఉన్నారు. మృతుని బార్య నాయిని యాదమ్మ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై శివ తెలిపారు.

## కోరిన కోర్కెలు తీర్చే తల్లి ముత్యాలమ్మ

### -ఘనంగా బోనాల పండుగ

### -పెద్దఎత్తున బోనాలు చెల్లించిన మహిళలు

మహబూబాబాద్ ప్రతినిధి,(ప్రభాతవార్త):



మహబూబాబాద్ మున్సిపాలిటి పరిధిలో ప్రజలు బోనాల పండుగను ఘనంగా నిర్వహించుకున్నారు. పట్టణంలోని కోర్టు సెంటర్ వద్ద ఉన్న ముత్యాలమ్మ ఆలయం, శిఖార్‌ఖానగడ్డ వద్ద ఉన్న ముత్యాలమ్మ ఆలయాల్లో భక్తులు పోటెత్తారు. శ్రావణమాసంలో చివరి ఆదివారం కావడంతో ముత్యాలమ్మ ఆలయాల్లో భక్తులు పెద్దఎత్తున కిక్కిరిసారు. కోరిన కోర్కెలు తీర్చే తల్లి ముత్యాలమ్మ తల్లి అని భక్తుల ప్రగాఢ నమ్మకం. మహిళలు ఉదయాన్నే తలంటు స్నానాలు ఆచరించి మట్టికుండలో బోనం తయారుచేసి బోనం కుండను వేప ఆకులతో అలంకరించి చుట్టూ బొట్లు పెట్టి అందంగా తయారుచేశారు. బోనాలను ఎత్తుకొని డప్పుచప్పుళ్ల మధ్య ఆటపాటలతో ఊరేగింపుగా సమీపంలోని ముత్యాలమ్మ ఆలయానికి చేరుకొని బోనం చెల్లించుకున్నారు. శివసత్తుల నృత్యాలు ఆకట్టుకున్నాయి. పెద్దఎత్తున భక్తులు తరలిరావడంతో ఆలయాల నిర్వాహకులు తగిన ఏర్పాట్లు చేశారు. కోళ్లను, యాటపోతులతో మొక్కులను చెల్లించుకున్నారు. చివరి ఆదివారం కావడంతో మున్సిపాలిటి కేంద్రంలో పండుగవాతావరణం సంతరించుకుంది.

## బయ్యారంలో ఘనంగా ముత్యాలమ్మ బోనాలు

బయ్యారం,ఆగస్టు10,(ప్రభాతవార్త):



బయ్యారంలో ముత్యాలమ్మతల్లి బోనాల పండుగను ఘనంగా జరుపుకున్నారు. మండలంలోని బయ్యారం, రంగాపురం, కొత్తపేట, వెంకట్రాంపురం గ్రామపంచాయతీలో ఆయా గ్రామాల ముత్యాలమ్మ ఆలయాల్లో బోనాలను చెల్లించుకున్నారు. ముందుగా కుమ్మరి, వడ్ల వారి బోనాలు చెల్లించగా తర్వాత మిగిలిన వారి బోనాలు చెల్లించుకున్నారు. తమ ఇష్టదైవమైన ముత్యాలమ్మతల్లి కోరిన కోర్కెలు తీర్చే కొంగుబంగారంగా కొలుచుకుంటారు. మహిళలు ఎద్దఎత్తున ముత్యాలమ్మ తల్లి ఆలయాలకు చరుకొని తమ వెంట తెచ్చిన పసుపు,కుంకుమ, చీర,సారేలతో తల్లికి మొక్కులు చెల్లించారు. గ్రామదేవత ఆలయాల చుట్టూ ఎడ్లబండ్లు, ట్రాక్టర్లతో ప్రదక్షిణలు జరిపారు. ఈ యేడాది ప్రజలందరు ఆయురారోగ్యాలతో చల్లగా ఉండి పాడిపంటలు సంమృద్దిగా పండాలని తల్లిని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల ముత్యాలమ్మ గ్రామ కమిటీ నిర్వాహకులు వేడుకలను ఘనంగా నిర్వహించారు.

## ప్రకృతిని కొలిచే పండుగ తీజ్

### -ఘనంగా తీజ్ వేడుకలు

### -సేవాలాల్ సేన రాష్ట్ర వర్కింగ్ ప్రసిడెంట్ వెంకన్ననాయక్

మహబూబాబాద్ అగ్రికల్చర్,(ప్రభాతవార్త):



మహబూబాబాద్ జిల్లా కురవి మండలం బాల్యాతండాలో తీజ్ పండుగను ఆదివారం ఘనంగా నిర్వహించుకున్నారు. గత తొమ్మిది రోజుల క్రితం నాటిన గోదుమలు చల్లగా అవి పైరుగా పెరుగడంతో వాటిని బుట్టల్లో పేర్చి సమీప చెరువుల్లో నిమజ్జనం చేశారు. అనంతరం జగదాంబమాతకు యాటపోతును బలిచ్చి సేవాలాల్ మహారాజ్‌కు బోగ్‌బండారో కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సేవాలాల్ సేన రాష్ట్ర వర్కింగ్ ప్రసిడెంట్ వెంకన్న నాయక్ మాట్లాడుతూ ప్రకృతిని కొలిచే పవిత్ర పండుగ తీజ్ పండుగని అన్నారు. ఈ పండుగను జాతీయ పండుగగా గుర్తించాలని కోరారు. పెళ్లికాని యువతులు వారికి మంచి భర్త రావాలని ఈ వేడుకలను నిర్వహించుకుంటారు. పాడిపంటలు సంమృద్దిగా ఉండాలని, ప్రజలందరూ సుఖసంతోషాలతో ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని కోరుకున్నారు. ఈ పండుగకు ప్రభుత్వం ప్రత్యేక నిధులను విడుదల చేయాలని, గిరిజనుల ఆరాధ్య దైవం అయిన తీజ్ పండుగరోజు ప్రభుత్వం సెలవుదినంగా ప్రకటించాలని కోరారు. డోర్నకల్ నియోజకవర్గ ఇంచార్జ్ భూక్యా నరేష్‌నాయక్, రాందాస్‌నాయక్, ధర్మనాయక్, వెంకట్‌నాయక్, యువతులు, తండావాసులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఆసుపత్రి సమస్యలపై ఎమ్మెల్యేకు వినతి

గార్ల,ఆగస్టు10,(ప్రభాతవార్త):



ప్రభుత్వ వైద్యశాలలో అదనపు వైద్యులు, సిబ్బందిని నియమించాలని సిపిఎం ఆధ్వర్యంలో ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్యకు ఆదివారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు కందునూరి శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రిలో పూర్తిస్థాయిలో వైద్యులు, సిబ్బంది లేక ప్రజలు ప్రైవేట్ ఆసుపత్రులను ఆశ్రయించి ఆర్థికంగా నష్టపోతున్నారన్నారు. మహిళా వైద్యురాలిని నియమించాలని, పోస్టుమార్టం గదిని, ఆక్సిజన్ ప్లాంట్‌ను, జనరేటర్‌ను ఏర్పాటు చేయాలన్నారు. వెంటనే స్పందించిన ఎమ్మెల్యే ఆసుపత్రి సమస్యల పరిష్కారానికై కృషిచేస్తానని హామీ ఇచ్చారు. వినతిపత్రం ఇచ్చిన వారిలో అలువాల సత్యవతి, మల్లెల నాగమణి, చింత మౌనిక, ఎస్.నాగరాజు ఉన్నారు.

## బోనమెత్తిన పల్లెలు

అశ్వాపురం (ప్రభాత వార్త)

అశ్వాపురం మండలంలోని పలు గ్రామాలలో పాడిపంటలు సమృద్ధిగా పండాలని గ్రామ ప్రజలు అష్టైశ్వర్యాలు సుఖ సంతోషాలు ఆయురారోగ్యాలతో ఉండాలని , వర్షాలు సమృద్ధిగా కురవాలని కోరుకుంటూ అశ్వాపురం మండలం లోని పలు గ్రామాలలో ముత్యాలమ్మ అమ్మవారికి రంగ రంగ వైభవంగా అత్యంత ఘనంగా బోనాలు సమర్పించారు. గ్రామంలోని మహిళా భక్తులు,రైతులు,వ్యవసాయ కూలీలు మేళతాళాలతో ముత్యాలమ్మ తల్లి ఆలయం వద్దకు వెళ్లి బోనం ప్రసాదం నైవేద్యంగా పెట్టి కోళ్ల మేకలతో మొక్కులు చెల్లించుకున్నారు. ప్రతి ఏడాది గ్రామాలలో ప్రతి ఇంటికి అన్నీ కాపాడే ఇంటి దేవత ఊరి పొలిమేరలో ఉంటూ గ్రామాన్ని కాపాడే ముత్యాలమ్మ అమ్మవారిని శ్రావణమాసంలో సొంత కూతురు ఇంటికి వచ్చినప్పుడు ప్రేమగా భోజనం పెట్టినట్లు అమ్మవారికి ప్రీతికరమైన బోన ఉండి ప్రసాదం తో పాటు చీరసారెలు సమర్పిస్తారు ఒక కుటుంబం తమ కుమార్తె తమ ఇంటికి తిరిగి వస్తే ఎంత ప్రేమగా స్వాగతిస్తారో ఆ విధంగా అదేవిధంగా భక్తులు అమ్మవారికి ఆప్యాయత అనురాగాలతో సంప్రదాయ పద్ధతిలో బోనాలు సమర్పించారు. ఈ కార్యక్రమాలకు గ్రామ పెద్దలు ఆయా గ్రామాల్లో నేతృత్వం వహించారు.

## బోదకాలు వ్యాధి నివారణ ప్రభుత్వ లక్ష్యం

### -ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య

గార్ల,ఆగస్టు10,(ప్రభాతవార్త):

బోదకాలు వ్యాధి నిర్మూలనే ప్రభుత్వ లక్ష్యమని ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య అన్నారు. ఆదివారం మండలకేంద్రంలోని ఆర్టీసీ బస్టాండ్ ప్రాంగణంలో బోదకాలు నివారణ కార్యక్రమాన్ని జిల్లా వైద్యఆరోగ్యశాఖ అధికారి రవిరాథోడ్‌తో కలసి ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ ఫైలేరియా(బోదకాలు)వ్యాధి నిర్మూలన కోసం రెండు సంవత్సరాలు పైబడిన ప్రతి ఒక్కరికి మాత్రలు పంపిణీ చేస్తున్నామన్నారు. ప్రతి ఒక్కరు తమ ఇంటి చుట్టూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. అంటువ్యాధులపై ప్రజలకు అవగాహన కల్పించాలని వైద్యసిబ్బందికి సూచించారు. దోమల ద్వారా సోకే వ్యాదుల నివారణకు స్వయంగా ఎమ్మెల్యే చేతుల మీదుగా మాత్రలు అందించారు.ఈ కార్యక్రమంలో డిప్యూటి డియంహెచ్‌వో ప్రమీల, డిసిహెచ్ చింత రమేష్, డిపివో హరిప్రసాద్, ఎంపిడివో మంగమ్మ, సూపరింటెండెంట్ శ్రీధర్‌గౌడ్, వైద్యాధికారి రాజ్‌కుమార్ జాదవ్, సుధీర్‌రెడ్డి, రాంబాబు, దుర్గాప్రసాద్, రూప్సీలక్ష్మిబాయి, వెంకట్‌లాల్, ఆయా పార్టీల నాయకులు రామారావు, శ్రీనివాస్, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## సీజనల్ వ్యాధులపై అవగాహన

నడిగూడెం, ఆగస్టు 10 (ప్రభాతవార్త):

వర్షాలు కురుస్తుండడంతో మండలంలోని వివిధ గ్రామాలలో త్రిపురవరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో వైద్య సిబ్బంది సీజనల్ వ్యాధులపై అవగాహన కలిగిస్తున్నారు. పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని సూచిస్తున్నారు. విద్యాసంస్థల్లో, రెసిడెన్షియల్ పాఠశాలల్లో సమావేశాలు నిర్వహించి ఉపాధ్యాయులకు, విద్యార్థులకు పలు సూచనలు ఇస్తున్నారు. ఆరోగ్య విషయంలో జాగ్రత్త తీసుకోవాలని సీజనల్ వ్యాధులు ప్రబలుతున్నందున నివారణ చర్యలను వివరించారు. మురుగునీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలని గుంటలో నీరు ఉంటే తొలగించి పరిసరాలను శుభ్రపరుచుకోవాలని సూచిస్తున్నారు. దోమలు వ్యాప్తి చెందకుండా చూసుకోవాలని దోమ కాటుకు జ్వరాలు వచ్చే అవకాశం ఉన్నందున జాగ్రత్త పడాలని వైద్యాధికారులు, సిబ్బంది పేర్కొన్నారు. గ్రామాల్లో వైద్య శిబిరాలను నిర్వహిస్తున్నారు. శిబిరాల ద్వారా పలు సూచనలు సలహాలు ఇస్తున్నారు. మురుగు కాలువల్లో బ్లీచింగ్ పౌడర్ చల్లే విధంగా గ్రామపంచాయతీ సిబ్బందిని ఆదేశించారు. ప్రత్యేక అధికారులు, పంచాయతీ కార్యదర్శులు మురుగునీరు నిల్వ ఉండకుండా చర్యలు చేపట్టారు. వర్షాలకు బావుల్లో, బోర్లలో కొత్తనీరు చేరడంతో బ్లీచింగ్ పౌడర్ చల్లుతున్నారు. అదేవిధంగా గ్రామాల్లో మంచినీటి ట్యాంకుల్లో కూడా బ్లీచింగ్ పౌడర్ చల్లి నీరు కలుషితం కాకుండా చర్యలు తీసుకుంటున్నారు. సీజనల్ వ్యాధులపై అవగాహన కల్పిస్తూ ప్రజలను చైతన్య పరుస్తున్నారు.

## రేషన్ కార్డు అంటే ఆహారభద్రతే కాదు

ఇనుగుర్తి ఆగస్టు 10,(ప్రభాతవార్త

పేదలకు కడుపునిండా అన్నం పెట్టాలని గొప్ప సంకల్పంతో ప్రజా ప్రభుత్వం నూతన రేషన్ కార్డులు పంపిణీ చేపట్టిందని రేషన్ కార్డు అంటే ఆహార భద్రత మాత్రమే కాదని అది పేదవాడి ఆత్మగౌరవమని మండల పార్టీ అధ్యక్షులు కూరెళ్లి సతీష్ అన్నారు మండలంలోని లక్ష్మీ పురం గ్రామంలో మహబూబాబాద్ శాసనసభ్యులు భూక్య మురళీ నాయక్ ఆదేశాల మేరకు గ్రామ పార్టీ అధ్యక్షులు ముదిరెడ్డి శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన నూతన రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై లబ్దిదారులకు రేషన్ కార్డులు అందజేశారు ఈ సందర్భంగా కూరెళ్ళి సతీష్ మాట్లాడుతూ టీఆర్ఎస్ పదేళ్ల పాలనలో ఒక్కటి కూడా కొత్త రేషన్ కార్డు ఇవ్వలేదని ఉన్న రేషన్ కార్డులను తొలగించి పేదలను ఇబ్బందులకు గురి చేశారని ఆవేదన వ్యక్తం చేశారు అర్హత కలిగి ఉండి ఇంకా రేషన్ కార్డులు రాని వారు ఎవరైనా ఉన్నా రేషన్ కార్డులలో మార్పులు చేర్పులు చేసుకోవాలన్న తాసిల్దార్ కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవాలని రేషన్ కార్డులు అనేది నిరంతర ప్రక్రియ అని సన్న బియ్యం పంపిణీ తో రాష్ట్రంలో సరికొత్త అధ్యాయానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాంది పలికారని కొనియాడా ఈ కార్యక్రమంలో డీలర్ ఉప్పలమ్మ గ్రామ కాంగ్రెస్ సీనియర్ నాయకులు మహిళలు ప్రజలు కాంగ్రెస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ సంస్కృతికి ప్రతీక బోనాలు

అనంతగిరి ఆగస్టు 10 (ప్రభాత వార్త):

తెలంగాణ జీవన విధానం,సంస్కృతి సాంప్రదాయాలకు బోనాలు ప్రతీకగా నిలుస్తాయని ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి అన్నారు.ఆదివారం మండల పరిధిలోని చనుపల్లి గ్రామంలో ఘనంగా నిర్వహించిన బోనాల ఉత్సవాలకు ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రజలు సుఖసంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని ఖాంక్షించారు.మండల ప్రజలందరికీ బోనాల పండుగ శుభాకాంక్షలు తెలిపారు.తెలంగాణ సంస్కృతి బోనాల ఉత్సవ వైభవాన్ని నేటి తరానికి తెలియజేయాల్సిన అవసరం ఉందన్నారు.

## బిజెపి ఆధ్వర్యంలో తిరంగా ర్యాలీ

చందుర్తి ఆగస్టు 10 ప్రభాతవార్త:



చందుర్తి మండల కేంద్రంలో బిజెపి పార్టీ మండల శాఖ అధ్యక్షులు మొకిలే విజేందర్ ఆధ్వర్యంలో ఆదివారం హర్ ఘర్ తిరంగా ర్యాలీ కార్యక్రమాన్ని నిర్వహించారు, ఈ కార్యక్రమానికి ముఖ్య అధితిగా బిజెపి పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి రేగుల మల్లికర్జున్ హాజరయ్యారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హర్ ఘర్ తిరంగా ద్వారా ప్రజలలో జాతీయ భావం పెంపొందించే విధంగా స్వాతంత్రం కోసం మహనీయులు చేసిన పోరాటాలని స్మరించుకుంటూ ప్రతి ఒక్కరిలో దేశం పట్ల, జాతీయ జెండా పట్ల పౌరులలో జాతీయ భావం పెంపొందించే కార్యక్రమం అన్నారు, ఈ కార్యక్రమంలో బిజెపి పార్టీ అసెంబ్లీ కన్వీనర్ మార్త సత్తయ్య, జిల్లా కౌన్సిల్ మెంబెర్ పొంచెట్టి రాకేష్ మండల ప్రధాన కార్యదర్శి లు మర్రి మల్లేశం, పేరుక గంగరాజు, ప్రోగ్రాం కన్వీనర్ మొత్కపల్లి రాజశేఖర్ నాయకులు మల్లేశం, చింతకుంట సాగర్, చిలుముల హనుమయ చారి, చింతకుంట గంగాధర్, మహిపాల్ రెడ్డి బోరుగాయ తిరుపతి, చిర్రం తిరుపతి, కూతురు మహీందర్ రెడ్డి, బాలరాజు, తిరుపతి నాయక్, కూసుంబ లింగారావు, తీపిరెడ్డి మనోహర్ రెడ్డి, బావురెడ్డి తదితరులు పాల్గొన్నారు..

## బాధిత కుటుంబాలను పరామర్శించిన చల్మెడ

చందుర్తి,ఆగస్టు10: ప్రభాతవార్త:



ఇటీవల గ్రానైట్ క్వారీలో ప్రమాదవశాత్తు మృతి చెందిన చందుర్తి మండల కేంద్రానికి చెందిన దికొండ రాజు, అలాగే మూడపల్లి గ్రామానికి చెందిన బీఆర్ఎస్ నాయకుడు కట్కూరి ఏలియా తండ్రి దేవయ్య అనారోగ్యం బారినపడి మృతి చెందగా బాధిత కుటుంబాలను ఆదివారం బీఆర్ఎస్ వేములవాడ నియోజకవర్గ ఇన్చార్జ్ చల్మెడ లక్ష్మీ ృ నరసింహారావు పరామ ర్శించి సానుభూతి వ్యక్తం చేశారు.ఆయన వెంట పార్టీ మండల అధ్యక్షుడు మ్యాకల ఎల్లయ్య,మాజీ ఎంపీపీ చిలుక పెంటయ్య, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు ప్రభాకర్ రావు,మాజీ సర్పంచులు సంటి బాబురావు,చిలుక అంజిబాబు, దుమ్ము ఆనంద్, గంద్ర లక్ష్మణ్ రావు తదితరులు ఉన్నారు.

## రాజన్న చెంత భక్తుల రద్దీ...



వేములవాడ, ప్రభాతవార్త.

వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి చెంత భక్తుల రద్దీ నెలకొంది. శ్రావణ మాసం ఆదివారం కావడంతో భారీ సంఖ్యలో భక్తులు తరలి వచ్చారు. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులతో ఆలయ ప్రాంగణాలన్ని కిక్కిరిసిపోయాయి. భక్తుల రద్దీతో క్యూలైన్లన్నీ నిండిపోయాయి. స్వామివారి దర్శనానికి 3గంటల సమయం పట్టింది. భక్తులు క్యూలైన్ల ద్వారా స్వామివారిని దర్శించుకొని కోడె మొక్కులు చెల్లించుకున్నారు. నిత్య కళ్యాణాలు, సత్యనారాయణ వ్రతాలులో పాల్గొన్నారు. 40వేల మంది

## 42 శాతం రిజర్వేషన్ వెంటనే అమలు చేయాలి

**-బిఆర్ఎస్ సమావేశానికి తరలిరావాలి**
**-ఈనెల14 కరీంనగర్ లో సమావేశం**
**-మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్**

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



కొప్పుల ఈశ్వరిజర్వేషన్ రాష్ట్ర పరిధిలో లేదు, కేంద్ర పరిధిలోని అంశం, 9వ షెడ్యూల్ లో చేరిస్తేనే అమలు... బి సి ల ఓట్లు కొల్లాగొట్టడం కోసం... శాసనసభ తీర్మానం, మంత్రి వర్గ సమావేశము, ఆర్డినేన్స్, గవర్నర్ దగ్గరకు పంపడం.. కేంద్రంకు పంపడం... ఆమోదం లభించని పరిస్థితి అందరికి తెలుసు.. సీఎం, మంత్రులు అందరు ఢిల్లీ లో ధర్నా చేస్తూ మేము ప్రయత్నం చేసినం...రాహుల్ గాంధీ ప్రధాని అయిన తర్వాత బి సి రిజర్వేషన్ సాధిస్తాం అని చెప్పడం విడ్డురంగా ఉంది.. బి సి ల కోసం బి ఆర్ యస్ పార్టీ చిత్తశుద్ధితో ఉంది.. బి సి రిజర్వేషన్ పై బి ఆర్ యస్ పార్టీ ఈ నెల 14నాడు కరీంనగర్ లో నిర్వహిస్తున్న సమావేశము కేటీఆర్ రానున్నారని జగిత్యాల జిల్లా నుండి వేలాదిగా తరలి వెళ్ళానున్నామని తెలిపారు.. వర్షాలు లేవు, రిజర్వాయర్ల లో నీళ్లు అడగంటిన పరిస్థితిఎస్ఆర్ఎస్పిలో 55టీఎంసీ ల నీళ్లు మాత్రమే ఉన్నాయి..9,65,000 ఎకరాల ఆయకట్టుకు 6లక్షల ఎకరాలకు నీళ్లు ఇచ్చే పరిస్థితి ఉందని,, ఎస్ఆర్ఎస్పి ఫేజ్ 1కింద లక్షలాది ఎకరాల్లో రైతులు పంటలు నార్లు వేసిన వారికి నీళ్లు అందిస్తారని.. రైతులు యూరియా కోసం ఇబ్బందులు పడుతున్నారని.. కేసీఆర్ ముఖ్యమంత్రి గా ఉన్న సమయంలో రైతులకు సకాలంలో ఎరువులు అందించమని, రైతు బంధు, రుణమాఫీ చేశామని పేర్కొన్నారు.. 600మంది రైతులు ఆత్మహత్య చేసుకున్నారని, మిడ్ మానేరు, యల్ యం డి, మల్లన్న సాగర్, ఎస్ఆర్ఎస్పిరిజర్వాయర్ లో నీళ్లు లేవని.. పేర్కొన్నారు.. ఈ కాంగ్రెస్ ప్రభుత్వం చిత్తశుద్ధి తో అందరికి న్యాయం చేయాలనీ పేర్కొన్నారు...కల్వకుంట్ల విద్యాసాగర్ రావు గారు మాట్లాడుతూ...కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి 19నెలలు.. అబద్ధపు హామీలతో గద్దెనెక్కి.. బి సి రిజర్వేషన్ 42శాతం సాధిస్తామని.. ఢిల్లీలో ధర్నా చేపట్టి ఇందిరా గాంధీ కుటుంబాన్ని పొగడటం.. మోడీ గారిని తిడుతూ మిమ్మల్ని ఒక మాట తిడుతా ఏమి అనుకోవద్దు అన్నట్టు ఉంది ఈ సీఎం వ్యవహారం..ఎదో ఒక వ్యవహారంతో పబ్బం గడపడం..బీసీ లను మోసం చేస్తూ...కేసీఆర్ గారిని తిట్టడం బంద్ చెయ్.. తిట్టడం వల్ల జీరో అయిపోతున్నావ్.. బి ఆర్ యస్బి సి రిజర్వేషన్ సభ ఈ నెల 14 నాడు కరీంనగర్ లో జరగనుందని తెలిపారు..దావ వసంత సురేష్ గారు మాట్లాడుతూ...సిట్ల కోసం, ఓట్ల కోసం దేవుళ్ళ మీద ఒట్టు పెడుతూ... అమలు కానీ హామీలు ఇచ్చినరని... కేసీఆర్ హయాంలో బీర్పూర్ రోళ్లవాగు ప్రాజెక్టు ను కొప్పుల ఈశ్వర్ ,అప్పటి ఎంపీ కవిత , అప్పటి మంత్రి హరీష్ రావు సహకారంతో ఆధునికరించి.. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం లో ఉన్న దీన్ని పట్టించుకోలేదని.. గోదావరి పరివాహక ప్రాంతమైన రైతులకు నీళ్లు లేని పరిస్థితి.. నార్లు ముదిరిపోతున్నాయని.. ఇందిరమ్మ ఇండ్లు ప్రొసీడింగ్ కాపీ లు, కొలతలు ప్రకారం నిబంధన్లు,, రాజీవ్ యువ వికాసం బడ్జెట్ లో డబ్బులు లేవని.. స్థానిక సంస్థల ఎన్నికల కోసమే...బీసీ లపై కపట ప్రేమ అని, కామారెడ్డి డిక్లరేషన్..బీసీ లంటే చిన్న చూపని ఏద్దేవా చేశారు..ఈ కార్యక్రమం లో బి ఆర్ యస్ రాష్ట్ర ప్రత్యేక ఆహ్వానితులు ఓరుగంటి రమణ రావు,దావ సురేష్, జవ్వాజి ఆది రెడ్డి, హరీష్ కల్లూరి, అల్లాల రాజేశ్వర్ రావు తదితరులు పాల్గొన్నారు.

# మెట్‌పల్లి వార్త

## హైకోర్టు విశ్రాంత న్యాయమూర్తిని సన్మానించిన లింగారెడ్డి

మెట్‌పల్లి అర్బన్, ప్రభాతవార్త :



ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ హైకోర్టు మాజి న్యాయమూర్తి వి చంద్రకుమార్ ను రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు హైకోర్టు న్యాయవాది కొమిరెడ్డి లింగారెడ్డి ఆదివారం ఘనంగా సన్మానించారు. అనంతరం వారు మాట్లాడుతూ పట్టణంలోని ఓ ప్రైవేట్ కార్యక్రమానికి హాజరైన న్యాయమూర్తి పట్టణంతో తనకున్న అనుబంధాన్ని గుర్తు చేశారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో హైకోర్టు న్యాయమూర్తిగా పలు క్లిష్టమైన కేసులకు పరిష్కారం చూపి ప్రజల మన్నులను పొందారు.ఈ కార్యక్రమంలో ఐ క్యు మైండ్స్ యాజమాన్యం యాసీన్, విశ్వబ్రహ్మ సంఘం అధ్యక్షులు కొండ మురళి, కుమార్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## విశ్వ బ్రాహ్మణ సంఘం అధ్యక్షుడు గా గణేష్

గొల్లపల్లి, ప్రభాతవార్త :

గొల్లపల్లి పట్టణ విశ్వబ్రాహ్మణ గాయత్రి సంఘం అధ్యక్షుడిగా పొలకల రాజ గణేష్ ఎన్నికయ్యారు. హోరాహోరీగా సాగిన ఎన్నికల్లో విజేతగా పోలుకల రాజ గణేష్ విజయం సాధించారు. ప్రధాన కార్యదర్శి గా దేవరకొండ కరుణాకర్,సహాయ కార్యదర్శి తుమ్మనపెల్లి భూమేష్, ఉపాధ్యక్షులుగా ఎదులాపురం లక్ష్మణ చారి, సజ్జనపు అశోక్, మునిగంటి ఉమాశంకర్, కోశాధికారిగా ఎదులాపురం భాస్కర చారి, గౌరవ అధ్యక్షులు తాడూరి సత్యనారాయణ,శ్రీ కోటి భూమయ్య,కార్యవర్గ సభ్యులుగా మారుపాక రాజన్న ,గోపి, రాజేందర్ మల్లేశం ,నిరంజనా చారి ,సలహాదారులుగా తుమ్మనపెల్లి భూమయ్య, కట్ట సత్యనారాయణ లు నియామకయ్యారు. అధ్యక్షులు గా ఎన్నికైన పోలుకల రాజ గణేష్ తోపాటు నూతన కార్యవర్గాన్ని మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ శాలువాలతో సత్కరింరించి అభినందించి శుభాకాంక్షలు తెలిపారు. వెంట విశ్వబ్రాహ్మణ సంఘం మండల అధ్యక్షుడు బలభక్తుల కిషన్ ఉన్నారు.

## మంచినీటి కోసం నిరసన

ప్రభాతవార్త కాల్వ శ్రీరాంపూర్:



మండలంలోని జాఫర్గాన్‌పేట గ్రామంలో మిషన్ భగీరథ నీటి కోసం ఆ గ్రామ మాజీ వార్డ్ మెంబర్ తిప్పని శ్రావణ్ నీటి కోసం ఆదివారం వాటర్ ట్యాంక్ ఎక్కి నిరసన తెలిపాడు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాటర్ ట్యాంక్ లో నీళ్లు ఉన్న గ్రామంలోకి నీరు ఇవ్వడంలేదని దీని కారణం ఏమిటి అని ప్రశ్నించారు సంబంధిత వ్యక్తుల పై చర్యలు తీసుకోవాలని ఆయన తెలిపారు.

## గీతాంజలి చైర్మన్ కు రైతు సంఘం ఆధ్వర్యంలో సన్మానం

నర్సంపేట, ఆగస్టు 10, ప్రభాతవార్త

నర్సంపేట పట్టణంలో ని గీతాంజలి విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ వేముల పల్లి సుబ్బారావు ను రాజ రాజేశ్వర రైతు సహకార పరపతి సంఘం అధ్యక్షులు అనంత గిరి రవి రాజు ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా సన్మానించారు. గీతాంజలి పాఠశాలలో చదువుతున్న తల్లిదండ్రులు కోల్పోయిన పిల్లలకు ఉచితంగా విద్య అందిస్తు, ఖానాపురం, నర్సంపేట పట్టణం లో ప్రభుత్వ పాఠశాల లో చదువుకునే విద్యార్థులకు స్టడీ మెటీరియల్ అందించి పలు సామాజిక సేవా కార్యక్రమాలు చేపడుతున్నందుకు ఇటీవల కేంద్ర ప్రభుత్వం గౌరవ డాక్టరేట్ ను సుబ్బారావు కు అందజేశారు. ఈ సందర్భంగా నర్సంపేట మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ బత్తిని శ్రీనివాస్ మాట్లాడుతూ నర్సంపేట నియోజకవర్గంలో విద్యాసంస్థలు నెలకొల్పి ఎంతో మంది విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందిస్తున్నారని అన్నారు.పేద విద్యార్థులకు అవసరమైన పుస్తకాలు,దుస్తులు పంపిణీ చేసి విద్యాభివృద్ధికి కృషి చేస్తున్న సుబ్బారావు కు ప్రభుత్వం తగిన గుర్తింపు ఇచ్చిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘం సభ్యులు రుద్రారపు పైడయ్య, కొల్లూరి లక్ష్మినారాయణ, గోనె యవరాజు, పులిగిల్ల యాదగిరి, పాలడుగుల రాజేందర్, పులి గిల్ల యాదగిరి, పాలడుగు ల రమేష్ పాల్గొన్నారు.

# సిరిసిల్ల వార్త

## మండల సమస్యలపై కేంద్ర మంత్రికి వినతి

ఇల్లంతకుంట,ప్రభాతవార్త

ఇల్లంతకుంట మండల కేంద్రంలో ఉన్న పలు సమస్యలపై బిజెపి నాయకులు ఆదివారం కేంద్ర సాయ మంత్రి బండి సంజయ్ కు విన్నవించారు.కరీంనగర్ లో క్యాంపు కార్యాలయంలో కలిసి మండల కేంద్రములో బస్టాండు ఆవరణలో మరుగుదొడ్లు లేక ప్రయాణికులు ఇబ్బంది పడుతున్నారని తెలిపారు.బస్టాండ్ ఆవరణలో మరుగుదొడ్లు ఏర్పాటు చేయాల్సిందిగా కేంద్ర మంత్రికి తెలపడంతో సానుకూలంగా స్పందించి సమస్యను త్వరలో పరిష్కరిస్తానని హామీ ఇచ్చినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అసెంబ్లీ కో కన్వీనర్ బత్తిని స్వామి, ప్రధాన కార్యదర్శి



తిప్పారపు శ్రవణ్, మండల ఉపాధ్యక్షులు గుంటి మహేష్,చిమ్మన గోట్టు శ్రీనివాస్,బీజేవైఎం అధ్యక్షులు శ్రీకాంత్ పాల్గొన్నారు.

## యువతి వివాహానికి టేకు మంచాలు అందజేత

ఇల్లంతకుంట,ప్రభాతవార్త



మండలములోని కందికట్కూర్ గ్రామంలో పేద కుటుంబానికి చెందిన యువతి వివాహానికి బి టి ఆర్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు ఆదివారం టేక్ మంచాలు అందించారు.దొమ్మాటి కనుకయ్య పద్మ పుత్రిక సాహితీ తిరుపతి వివాహానికి 10 వేల రూపాయల విలువ చేసే మంచాలను తిరుపతిరెడ్డి అందించారు.ఈ కార్యక్రమంలో రాచకొండ రోశాలు,భూమళ్ళ ప్రశాంత్, జంగిటి అజయ్,దొమ్మాటి శ్రీను, మునిగంటి భూమయ్య, దొమ్మాటి అజయ్ దొమ్మాటి రాజేందర్, శ్రీధర్,దొమ్మాటి రాజేశం,దొమ్మాటి రాకేష్,అభినయ్ తదితరులు పాల్గొన్నారు.

## వెంకట్రావుపల్లిలో కే సీ ఆర్ కిట్టు పంపిణి

ఇల్లంతకుంట,ప్రభాతవార్త



మండలములోని వెంకట్రావు పల్లెలో ఆదివారం తల్లి బిడ్డలకి కేసీఆర్ కిట్టు అందించారు.మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ ఆదేశాల మేరకు గిఫ్ట్ ఏ స్మైల్ లో భాగంగా బి ఆర్ ఎస్ నాయకులు అందజేశారు.ఈ కార్యక్రమంలో రైతు సమన్వయ సమితి మండల కోఆర్డినేటర్ చెరుకుపల్లి రాజి రెడ్డి,ఎంర్ర చందన్,తోటపెల్లి తిరుపతి, ఉప సర్పంచ్ ఐరెడ్డి రవీందర్ రెడ్డి,వీరారెడ్డి,దుద్దెడ బాల గౌడ్,జెట్టి వెంకటేశం, సొల్లు కనకయ్య, జెట్టి చంద్రయ్య పాల్గొన్నారు.

## పల్లెర్లలో వనభోజనాలు

ఆత్మకూరు(ఎం), ఆగస్టు 10 ప్రభాతవార్త:

మండలంలోని పల్లెర్ల గ్రామంలో వనభోజనాలు కార్యక్రమాన్ని ఆదివారం నిర్వ హించారు. గ్రామంలో అందరు ఐకమత్యంగా ఈ వనభోజనాలకు వెళ్లారు. అందరు ఊరి బయట చెట్లకింద భోజనాలు చేసుకుని ఆటలు పాటలతో సరదాగా గడిపారు. సాయంత్రం ఇళ్లకు చేరుకున్నారు. ఏటా ఒకసారి గ్రామ దేవతలకు పూజలు చేసి ఇలా వనభోజనాలకు వెళ్తామని, ఇలా చేస్తే గ్రామంలో పాడిపంటలు బాగా పండి అందరమూ సుఖ సంతోషాలతో ఉంటామని ఆ గ్రామస్తులు తెలిపారు. వనభోజనాలకు వెళ్లిన గ్రామస్తులు ఎడ్ల సాయిబాబా, అనిత, కొమ్ము రమేష్, అనిత, కొమ్ము మచ్చ గిరి, అనిత, కొమ్ము రాజు, సుచరిత తదితరులు పాల్గొన్నారు.

## బీసీల 42 రిజర్వేషన్ పార్లమెంట్ లో చట్టం చేయాలి

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త

తెలంగాణ రాష్ట్రంలో బీసీల విద్యా, ఉద్యోగ ,స్థానిక సంస్థల్లో 42!! రిజర్వేషన్ల బిల్లుకు పార్లమెంట్లో కేంద్ర ప్రభుత్వం చట్టం చేసి 9వ షెడ్యూల్లో కలపాలని సిపిఐ జిల్లా ప్రధాన కార్యదర్శి ముషం రమేష్ డిమాండ్ చేశారు .కేంద్ర ప్రభుత్వం దొంగ వైఖరిని నిరసిస్తూ రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో అంబేద్కర్ చౌరస్తాలో ఆదివారం నిరసన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రంలో బీసీలకు 42 విద్యా, ఉద్యోగ, స్థానిక సంస్థల్లో రిజర్వేషన్లు పెంచాలని అసెంబ్లీలో తీర్మానం చేసి ఆర్డినెన్స్ ద్వారా కేంద్రాన్ని పంపించడం జరిగింది, కేంద్ర ప్రభుత్వం ఆ బిల్లును ఆమోదించకుండా అసత్య ప్రచారాలతో ద్వంద వైఖరి అవలంబిస్తూ కాలయాపన చేస్తూ ముస్లింలు పేరు చెప్పి బీసీ బిల్లు అడ్డుకుంటుంది అన్నారు .పార్లమెంటు ఎన్నికల సందర్భంగా బిజెపి మోడీని బీసీ అంటూ బీసీలను మోసగించి ఓట్లు దండుకొని ఓబీసీలని దేశవ్యాప్తంగా మోసగించిందని అన్నారు. 42!! ఆర్డినెన్స్ బిల్లును ఆమోదించి బీసీల పట్ల కేంద్ర ప్రభుత్వం యొక్క చిత్తశుద్ధిని ప్రదర్శించాలని లేనియెడల వెనకబడిన తరగతులు అందరూ తెలంగాణలో బిజెపికి పుట్టగతులు లేకుండా చేస్తారని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కోడం రమణ, సిపిఎం జిల్లా నాయకులు మిట్టపల్లి రాజమౌళి, రాపల్లి రమేష్. నక్క దేవదాస్ ,సిరిమల్లా సత్యం, ఒగ్గు గణేష్, ఉడుత రవి, దాసరి రూప, బెజిగం సురేష్, బండి శ్రీనివాస్, సందు పట్ల పోచమల్లు తదితరులు పాల్గొన్నారు

## సాధ్యం కాని హామీలతో కాంగ్రెస్ ఆగం

ఇల్లంతకుంట,ప్రభాతవార్త

ఎన్నికల సమయములో సాధ్యం హామీలతో కాంగ్రెస్ గద్దెనెక్కిందని జడ్పీ మాజీ ఉపాధ్యక్షుడు సిద్దం వేణు విమర్శించారు.ఆదివారం ఆయన మండల కేంద్రములో విలేకరుల సమావేశములో మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ పాలన పిచ్చోడి చేతిలో రాయిలా మారిందన్నారు.42!!రిజర్వేషన్ ల పేర మళ్ళీ బీసీలను మోసం చేయాలనీ చూస్తుందన్నారు.రాబోయే స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ కు ప్రజలు తగిన గుణపాఠం చెప్పడం ఖాయమన్నారు.ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ నాయకులు కూనబోయిన రఘు,ర్యాగటి రమేష్,మెరుగు రాజు గౌడ్,బెంద్రం తిరుపతిరెడ్డి,పుట్ట చంద్రశేఖర్ రెడ్డి,నేరెళ్ల శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## చినుకు పడితే చిత్తడే. అధికారులూ పట్టించుకోండయ్యా

పరకాల ఆగస్ట్ 10 (ప్రభాత వార్త )



పరకాల పట్టణంలోని ప్రధాన రహదారుల్లోని గోతులు ఇటీవల కురిసిన వర్షాలకు ప్రమాదభరితంగా మారాయి. పరకాల హన్మకొండ రహదారుల్లోని గోతుల్లో ఇటీవల చేరిన వర్షపు నీరు చెరువవులను తలపిస్తూ తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయి. ఇటీవల కురిసిన వర్షం కారణంగా రహదారులు అస్తవ్యస్తంగా మారాయి. సంబంధిత అధికారులు గోతుల్లోని నీళ్లు మళ్లించకపోవటం, గోతులను తాత్కాలికంగానైనా పూడ్చకపోవటంతో వాహనదారులు ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని ప్రయాణించాల్సి వస్తుంది. రోడ్లను బాగు చేసి, వర్షపు నీరు పోయేందుకు ప్రత్యేక కాల్వలు నిర్మించి పట్టణ ప్రజలకు ఇబ్బందుల్లేకుండా చూడాలని బిజెపి మహిళా మోర్చా జిల్లా మాజీ ప్రధాన కార్యదర్శి రాజా పురోహిత్ సంగీత కోరారు. వర్షం పడిన ప్రతీసారి ఇవే సమస్యలు పునరావృత్తమవుతున్నాయి. వర్షం పడ్డప్పుడు తాత్కాలికంగా సమస్యను పరిష్కరిస్తున్నారే తప్పా వాటికి శాశ్వత పరిష్కారం చూపడంలో అధికారులు విఫలమయ్యారన్నారు. మరీ ఈ సారైన మున్సిపల్ అధికారులు స్పందించి మరమ్మత్తులు చేపట్టాలని రాజా పురోహిత్ సంగీత కోరారు.

## వాడవాడలో బిజెపి జెండా ఎగర వేస్తాం

### బిజెపి పట్టణ అధ్యక్షుడు దుమాల శ్రీకాంత్

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త



పట్టణంలోని వాడవాడలో బిజెపి జెండా ఎగరవేస్తామని బిజెపి పట్టణ అధ్యక్షుడు దుమాల శ్రీకాంత్ అన్నారు. ఆదివారం పట్టణంలోని 23 వ వార్డు అంబికానగర్ లో బిజెపి జెండాను పట్టణ అధ్యక్షుడు దుమాల శ్రీకాంత్ ఆవిష్కరించారు . ఈ సందర్భంగా శ్రీకాంత్ మాట్లాడుతూ పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని అన్నారు. రాబోయే ఎన్నికల్లో బిజెపి జెండా ఎగరవేసేలా పనిచేయాలని అన్నారు. కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజలకు వివరించాలని. అర్హులైన ప్రతి ఒక్కరికి అందేలా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆడెపు రవీందర్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మడేలేశ్వర సంక్షేమ సంఘం నూతన కార్యవర్గం ఎన్నిక

ఇల్లంతకుంట,ప్రభాతవార్త



మండలంలోని రహీంఖాన్ పేట గ్రామంలో ఆదివారం మడే లేశ్వర రజక సంక్షేమ సంఘం నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు.రజక సంఘం గ్రామ శాఖ నూతన అధ్యక్షులుగా అంతగిరి శ్రీనివాస్,ఉపాధ్యక్షులుగా తాడూరి మల్లయ్య,ప్రధాన కార్యదర్శిగా తాడూరి అనిల్, కోశాధికారిగా తాడూరి అనిల్,కార్యవర్గ సభ్యులుగా చంద్రశేఖర్,ప్రశాంత్, ప్రకాష్, లచ్చయ్య, రవి,అనంతగిరి, పరుశురాంను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా నూతన అధ్యక్షులు అంతగిరి శ్రీనివాస్ మాట్లాడుతూ నాపై నమ్మకంతో అధ్యక్షునిగా ఎన్నుకున్నందుకు సంఘ అభివృద్ధికి తనవంతు కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో రజక సంఘం సభ్యులతో పాటు కులస్తులు పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబానికి మానుకోట ఎంపి పరామర్శ

గూడూరు, ఆగస్టు 10, ప్రభాతవార్త

మండలంలోని రాములుతండాకు చెందిన వ్యవసాయశాఖ ఉన్నతాధికారి, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు నూనావత్ రాధ భర్త వీరునాయక్ మూడు రోజుల క్రితం అనారోగ్యంతో మృతి చెందగా మహబూబాబాద్ ఎంపి పోరిక బలరాంనాయక్ ఆదివారం కుటుంబసభ్యులను పరామర్శించారు. స్థానిక నాయకులతో కలిసి రాములుతండాకు చేరుకున్న బలరాంనాయక్ తొలుత వీరునాయక్ చిత్రపటం వద్ద నివాళులర్పించారు. అనంతరం రాధను ఇతర కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆయన వెంట కాంగ్రెస్నాయకులు కత్తి స్వామి, రమేష్నాయక్, యాకుబ్పాషా, అమరేందర్రెడ్డి తదితరులు ఉన్నారు.

# పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే

జగిత్యాల రూరల్ ప్రభాతవార్త:



జగిత్యాల మండలం రూరల్ తాటి పెల్లి గ్రామంలో 27 లక్షలతో సిసి రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేసి ఇటీవల 6 లక్షలతో వేసిన త్రాగునీటి పైప్లైన్ ను ప్రారంభించి గ్రామంలో నూతనంగా నిర్మించనున్న శివాలయం నిర్మాణానికి భూమి పూజ చేసిన ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ అనంతరం తిప్పన్న పెట్ గ్రామంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించి 20 లక్షలతో ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ కార్యక్రమం లో భాగంగా నిర్మించిన పల్లె దవాఖాన ను ప్రారంభించి ఎస్సీ సబ్ ప్లాన్ నిధులు 50 లక్షలతో వేయనున్న రోడ్లు నిర్మాణానికి భూమిపూజ చేశారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ జగిత్యాల తిప్పన్న పెట్ కు 16 కోట్ల తో బ్లాక్ స్పాట్ రోడ్డు మంజూరు చేయటం జరిగిందని గ్రామంలో లేఅవుట్ ప్రకారం నిర్మాణాలు చేపట్టాలన్నారుముఖ్యమంత్రి సహకారం అందరూ మంత్రుల అధికారుల సహకారం తో జగిత్యాల అభివృద్ధి సాధ్యమైందని తెలిపారు ఈ కార్యక్రమంలో నాయకులు దామోదర్ రావు ఎల్లారెడ్డి,బాల ముకుందం,నక్కల రవీందర్ రెడ్డి రౌతు గంగాధర్ ములసపు లక్ష్మీ శ్రీ మహేష్ నాదెం శంకర్ బక్కశెట్టి అంజన్న బోలీశెట్టి గంగారెడ్డి నీరటిగంగారెడ్డి ఎమ్మార్వో శ్రీనివాస్ డి ఈ లు మిలింద్ రామారావు ఎంపీఓ రవి బాబు ప్రోగ్రామ్ ఆఫీసర్ శ్రీనివాస్ ఏఈ విజయ్ మాజీ ప్రజా ప్రతినిధులు నాయకులు గ్రామస్తులు అధికారులు తదితరులు పాల్గొన్నారు

# బీర్‌పూర్ మండలంలో ఫేక్ అటెండెన్స్‌తో కార్యదర్శి సస్పెండ్

### -రెండు గ్రామాల్లో విధులు నిర్వహిస్తున్న కార్యదర్శి

బీర్‌పూర్ ప్రభాతవార్త:

జిల్లాలో ఇటీవల వరుసగా కార్యదర్శుల హాజరుల విషయంలో జరుగుతున్న తప్పిదాలను గుర్తిస్తూ కలెక్టర్ సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేస్తున్న సంగతి తెలిసిందే. అదేవిధంగా బీర్ పూర్ మండలంలో కోల్వాయి గ్రామానికి ఇన్చార్జ్ కార్యదర్శిగా బాధ్యతలు నిర్వహిస్తున్న రాణి ఫేక్ అటెండెన్స్ నమోదు చేశారని గుర్తించి శుక్రవారం రోజు కలెక్టర్ ద్వారా సస్పెండ్ ఉత్తర్వులు జారీ అయినట్టు ఎంపీడీవో భీమేష్ తెలియజేశారు. ఇంచార్జ్ బాధ్యతలతో కార్యదర్శులకు అటెండెన్స్ తిప్పలు.. ప్రభుత్వం కార్యదర్శుల హాజరుకు సంబంధించి ఆప్ లో హాజరు నమోదు వివరాలను కఠిన నియమాల మధ్య పరిశీలిస్తున్న నేపథ్యంలో ఇన్చార్జ్ కార్యదర్శులకు కష్టకాలం వచ్చిందని కార్యదర్శులు వాపోతున్నారు. కార్యదర్శులు సరైన సమయానికి డ్యూటీకి వచ్చినప్పటికీ వారు ఒక గ్రామ పంచాయతీలో హాజరును కరెక్టుగా నమోదు చేయగలుగుతున్నారని తెలుపుతున్నారు. మరోచోట ఇన్చార్జిగా ఉన్న గ్రామంలో హాజరు నమోదు చేయడం చాలా ఇబ్బందికరంగా మారుతుందని ఒకేసారి రెండు చోట్ల హాజరు నమోదు చేసుకోలేకపోతున్నామని, డ్యూటీకి హాజరైనప్పటికీ ఒకచోట సరైన హాజరు వేసి మరోచోట హాజరు సరిగా నమోదు చేయకపోవడం వలన ఇబ్బందులు ఎదుర్కోవాల్సిన పరిస్థితులు వస్తున్నాయని తెలుపుతున్నారు. కోల్వాయి గ్రామ ఇంచార్జ్ కార్యదర్శి విషయంలోనూ ఇలానే జరిగిందని రాణి రేకులపల్లి కార్యదర్సి గా బాధ్యతలు నిర్వహిస్తుండగా ఇన్చార్జిగా కోల్వాయి బాధ్యతలు ఇవ్వడం ఒకేసారి రెండు గ్రామాల్లో హాజరు నమోదు చేసుకో లేకపోవడం వలన ఇబ్బందులు ఎదురైనట్టు తెలుపుతున్నారు. కార్యదర్శి సస్పెండ్ గురించి ఎంపీడీవో వివరాలు తెలుపుతూ కార్యదర్శి రెండు గ్రామాలలో విధులను నిర్వహించుచున్నారని రెండు గ్రామాల బాధ్యత ఒకరే చూస్తున్నారని తెలిపారు. ఫేక్ అటెండెన్స్ నమోదు చేయడానికి గల కారణాలను విచారిస్తున్నమని తెలిపారు.

## ఇంటింటా శ్రావణ మాస లలిత సహస్రనామ పారాయణం

జగిత్యాల అర్బన్ ప్రభాతవార్త:



జిల్లా కేంద్రం అరవింద నగర్ లోని శ్రీ అభయాంజనేయ స్వామి దేవాలయం వారి శ్రావణమాస ఉత్సవాల్లో భాగంగా ఈరోజు ముక్క శ్రీనివాస్, లత,గార్ల గృహంలో వైభవంగా, సామూహిక శ్రీ లలిత సహస్రనామ పారాయణం, ఘనంగా జరిగింది భక్తులు, మాతలు భజన లు చెప్పడానికి, అధిక సంఖ్యలో ముందుకు వచ్చారని,ఈ కార్యక్రమంలో పాల్గొన్నరు ఈనాటి కార్యక్రమంలో ఆలయ కార్యవర్గ సభ్యులు, భక్తులు, మాతలు,సామాజిక కార్యకర్త త వు టు రామచంద్రం తదితరులు పాల్గొన్నారు

## అభి రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత కంటి ఆపరేషన్లు

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



జగిత్యాల పావని కంటి ఆసుపత్రి మరియు ఆపి,రోటరీ క్లబ్ జగిత్యాల వారి ఆధ్వర్యంలో ఆదివారం జగిత్యాల నియోజకవర్గానికి చెందిన నిరుపేదలు 13 మందికి ఉచిత కంటి శస్త్ర చికిత్సలు చేసిన జగిత్యాల ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ .అనంతరం ఉచిత కంటి అద్దాలు,మందులు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో డా.విజయ్,జిల్లా ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ మానిటరింగ్ కమిటీ సభ్యులు టివి సూర్యం,మాజీ వైస్ ఎంపీపీ సొల్లు సురేందర్,నాయకులు సత్తి రెడ్డి,ఆసుపత్రిసిబ్బంది,నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

# జగిత్యాల వార్త

## తదియ పర్వదినం పురస్కరించుకొని ప్రత్యేక పల్లకి సేవ

జగిత్యాల అర్బన్ ప్రభాతవార్త:



శ్రావణ మాసం, శుక్ల పక్షం, పాడ్యమి పర్వదినం సందర్భంగా పట్టణంలో శ్రీ సూర్య ధన్వంతరి దేవాలయములో ప్రత్యేక పల్లకి సేవ కార్యక్రమం నిర్వహించారు సూర్య భగవానుని విశిష్టత :ఆదివారం – సూర్య భగవానుని ప్రత్యేక దినంఆదివారం హిందూ సాంప్రదాయంలో సూర్య భగవానుని (సూర్యుని)కి అంకితమైన పవిత్రమైన రోజు నిన్న సూర్యదేవుని ఆరాధించడం వల్ల ఆరోగ్యము, ఆయుష్మానుభవం, విజయం, ధనం, మరియు ప్రసిద్ధి లభిస్తాయని విశ్వాసం ఉంది.తదియ పర్వదినం పురస్కరించుకొని శ్రీ సూర్య ధన్వంతరి దేవాలయములో శ్రీ సూర్య భగ వానుకి, ప్రత్యేక పూజల అనంతరం ప్రత్యేక పల్లకి సేవ నిర్వహించడం జరిగినది. యిట్టి కార్యక్రమములో ఫౌండర్ ఛైర్మెన్ డాక్టర్ వడ్ల గట్ట రాజన్న, ఆర్గనైసింగ్ సెక్రటరీ వోడ్నాల శ్రీనివాస, ధర్మకర్తలు భారతాల రాజసాగర్, పెద్ది శ్రీనివాస్ మరియు ఉమాపతి,భాశెట్టి హరీష్, నూనె చక్రపాని, సత్యనారాయణ, రాజు, సాయి కృష్ణ, భాగ్య లక్ష్మి శ్రీ, సతీష్, సునీత,జనార్దన్ అర్చకులు విష్ణు తదితరులు పాల్గొన్నారు.

## దివ్యాంగుల సంక్షేమశాఖ ద్వారా మంజూరైన చెక్కును అందజేసిన ఎమ్మెల్యే

జగిత్యాల రూరల్ ప్రభాతవార్త:



జగిత్యాల మండలం రూరల్ అంతర్గం గ్రామానికి చెందిన దివ్యాంగుడు అల్లెపు నరేష్ కు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం జగిత్యాల జిల్లా దివ్యాంగుల సంక్షేమ శాఖ ద్వారా మంజూరైన 50వేల రూపాయలు విలువగల చెక్కును జగిత్యాల క్యాంపు కార్యాలయంలో నరేష్ కు అందజేసిన ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ వెంట నాయకులు నక్కల రవీందర్ రెడ్డి,శ్రీనివాస్, రాజేశ్వర్ రెడ్డి తదితరులు ఉన్నారు.

# మొక్కల సంరక్షణ మనందరి బాధ్యత

◆ ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలి ◆ ఎమ్మెల్యే సంజయ్ కుమార్

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

మొక్కల సంరక్షణ మనందరి బాధ్యత అని ఎమ్మెల్యే సంజయ్ కుమార్ పేర్కొన్నారుజగిత్యాల పట్టణంలో టౌన్ హాల్ వద్ద వనమహోత్సవం కార్యక్రమంలో భాగంగా ఆదివారం మొక్కలు నాటిన జగిత్యాల శాసనసభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్ తాజా మాజీ మున్సిపల్ చైర్పర్సన్ అడువాల జ్యోతి లక్ష్మణ్ ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ గిరి నాగభూషణం , ఏఓ శ్రీనివాస్ ,డా.శశి కాంత్ రెడ్డి,బాలే శంకర్,మాజీ కౌన్సిలర్లు ,మెప్మా సిబ్బంది,పట్టణ నాయకులు తదితరులు పాల్గొన్నారు.





# అల్ఫోర్స్‌లో జాతీయ విద్యా విధానంపై అవగాహన సదస్సు

కరీంనగర్ రూరల్, ప్రభాతవార్త:




ప్రస్తుత పోటీ ప్రపంచంలో సమాజంలో వెలువడుతున్న మార్పులకు అనుగుణంగా విద్యా విధానంలో మార్పులు తీసుకురావాల్సిన అవసరం ఎంతగానో ఉందని, ఉపాధ్యాయులు వాటి పట్ల విశ్లేషణాత్మకంగా వ్యవహరించాలని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి.నరేందర్ రెడ్డి అన్నారు.ఆదివారం కొత్తపల్లి లోని అల్ఫోర్స్ హై స్కూల్ (సీబీఎస్ఇ) లో ఏర్పాటు చేసినటువంటి జాతీయ విద్యా విధానం పై నిర్వహించినటువంటి అవగాహన సదస్సుకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు..ప్రతి ఉపాధ్యాయుడు విద్యా విధానం పట్ల సమగ్ర అవగాహన కలిగి ఉండాలన్నారు.విద్యా విధానంలో చోటు చేసుకునేటువంటి మార్పులకు అనుగుణంగా బోధించాలని తెలిపారు.కేంద్ర ప్రభుత్వం వారు విద్యావిధానాన్ని సులభతరంగా చేయడానికి ప్రవేశపెట్టినటువంటి జాతీయ విద్యా విధానం ఎంతగానో దోహదపడుతుందన్నారు.విద్యా వ్యవస్థను పటిష్ట పరచడానికి ఇది చాలా ఉపకరిస్తుందని తెలిపారు. విద్యా విధానంలో చోటుచేసుకునేటువంటి సమూల మార్పులకు, అత్యుత్తమ విద్యను అందించడమే లక్ష్యంగా ఈ ప్రణాళికలను చాలా వ్యూహాత్మకంగా విశ్లేషణాత్మకంగా నిపుణులతో చర్చించిన తర్వాత ప్రవేశపెట్టడం జరిగిందన్నారు.విద్యార్థులకు అనువైన పద్ధతులలో బోధన అందించవలసిన అవసరం ఎంతగానో ఉందన్నారు.ముఖ్యంగా సృజనాత్మకంగా కొత్త కోణంలో వారికి బోధించాలని చెప్పారు. నూతన ప్రమాణాలకు దీటుగా ప్రవేశపెడుతున్నటువంటి బోధన పద్ధతులను అలవర్చుకోవడమే కాకుండా అమలుపరచాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సీబీఎస్ఇ రిసోర్స్ పర్సన్స్ ఎన్ఎస్ శ్రీనివాస్, నాంపల్లి సంజీవ్, పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# హుజురాబాద్ హైస్కూల్‌లో కోతుల బెడద

జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాత వార్త:

హుజురాబాద్ లో హైస్కూల్ మైదానంలో కోతుల బెడద రోజురోజుకు తీవ్రమవుతుంది. ఆదివారం ఉదయం వర్షం కురవడంతో హైస్కూల్ మైదానంలో నీళ్ల నిలిచి, భారీ సంఖ్యలో కోతులు గ్రౌండ్ లోకి వచ్చాయి. ఆ నీళ్లలో వందల సంఖ్యలో కోతులు ఆటలాడాయి. ఆ సమయంలో వాకింగ్ చేస్తున్న వారి పై కోతులు దాడికి ప్రయత్నించాయి. దీంతో వాకర్స్ భయపడి వాకింగ్ ఆపేశారు. ప్రతిరోజు ఉదయం వందల సంఖ్యలో వాకింగ్ చేసేవారంతా కోతుల బెడదతో ఇబ్బందులు పడుతున్నారు. కోతుల దాడిలో ఇటీవల తహశీల్దార్ కార్యాలయంలో పనిచేసే సుదర్శన్ అనే ఉద్యోగి చికిత్స పొందుతూ మృతి చెందిన విషయం తెలిసిందే. కోతులను నియంత్రించి, తమకు సురక్షితమైన వాతావరణం కల్పించాలని వాకర్స్ కోరుతున్నారు. కోతుల ఆహారం కోసం ఇళ్లలోకి, దుకాణాల్లోకి చొరబడి పాడుచేస్తున్నాయి. చిన్నారులు, మహిళల పై ఆకస్మాత్తుగా దాడికి పాల్పడుతున్నాయి. అలాగే పరిశుభ్రతకు విఘాతం కలిగిస్తున్నాయి. కోతుల ద్వారా వ్యాధులు వ్యాప్తి



చెందే ప్రమాదం ఉంది. సంబంధిత అధికారులు కోతులను పట్టుకుని అడవుల్లో వదిలిపెట్టాలని, కోతులకు అడవుల్లోనే ఆహారం దొరికేలా చర్యలు తీసుకోవాలని కాలనీ వాసులు కోరుతున్నారు. కోతులు రాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, ఇంటి తలుపులు, కిటికీలు మూసి ఉంచాలని, అధికారులు ఈ సమస్య పై తక్షణమే దృష్టి సారించి తగిన చర్యలు తీసుకోవాలని వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షులు హరి ప్రసాద్ కోరుతున్నారు.

# పేద ప్రజల కోసం పోరాటం చేసేదే కమ్యూనిస్టు పార్టీ

**-పోరాటాల ద్వారానే సిపిఐ పార్టీకి పూర్వ వైభవం**

**-సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యుడు చాడ వెంకటరెడ్డి**

**- మండల కార్యదర్శిగా కోడం స్వామి**

ఓదెల, ప్రభాతవార్త:




మార్క్సిలిజం ,లేనినిజం సిద్ధాంతాలు కలిగిన పార్టీ భారత కమ్యూనిస్టు పార్టీ అని 100 సంవత్సరముల చరిత్ర గల సిపిఐ పార్టీ ఓట్లు, సీట్లు లేవని వెనుకడుగు వేయకుండా పార్టీ ఘన చరిత్రను స్ఫూర్తిగా తీసుకుని ప్రజా సమస్యల పరిష్కారానికి సమరశీల పోరాటాలు చేయాలని కమ్యూనిస్టు నాయకులు కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఓదెల మండల కేంద్రంలోని కనగర్తిలో సిపిఐ పార్టీ మండల10వ మహాసభను కామ్రేడ్ ఇట్యాల వెంకటయ్య ప్రాంగణంలో ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా జాతీయ కార్యవర్గ సభ్యుడు చాడ వెంకటరెడ్డి మాట్లాడుతూ మార్క్సిజం, లేనినిజం సిద్ధాంతం గల పార్టీ భారత కమ్యూనిస్టు పార్టీ అని భారత దేశంలో సిపిఐ పార్టీకి 100 సంవత్సరాల చరిత్ర ఉందని భారతదేశంలో కాంగ్రెస్ బిజెపి ఇతర పార్టీలు ఒక భారతదేశానికి పరిమితమని ప్రపంచ దేశాలలో ఎర్ర జెండా పార్టీ ఉందని ఆయన అన్నారు అదేవిధంగా దేశంలో బిజెపి విధానాలను ఎదుర్కొనేందుకు పార్టీని బలోపేతం చేయాలని, ప్రభుత్వ హామీల అమలుకు, పథకాల అమలు కోసం ప్రతి కార్యకర్త ముందుండాలని సూచించారు రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపు కోసం కృషి చేయాలని, బడుగు బలహీన వర్గాల హక్కుల కోసం పోరాటం చేసిన చరిత్ర సిపిఐ పార్టీకి ఉందని క్షేత్రస్థాయిలో గ్రామ శాఖలను నిర్మాణం చేసి మండలంలో పార్టీకి పూర్వ వైభవం తీసుకురావాలని అన్నారు మోడీ ప్రభుత్వం ప్రజలకు ఎంతో మోసం చేస్తుందని పేద ప్రజలకు అన్యాయం చేస్తే అడిగే నాధుడే దిక్కులేడని పేద ప్రజలకు అన్యాయం జరిగితే వారికి అన్యాయం జరగకుండా పోరాటం చేసే పార్టీలే కమ్యూనిస్టు పార్టీలని అన్నారు మహిళలపై పెరుగుతున్న అత్యాచారాలు, పౌష్టికాహారం లోపం వంటి సమస్యలపై నిరంతర పోరాటం అవసరమని రానున్న రోజులలో ప్రజల పక్షాన నిలబడి పోరాటం చేస్తేనే పార్టీకి పూర్వ వైభవం వస్తుందని అన్నారు అనంతరం మండల నూతన కార్యవర్గ కమిటీని ప్రకటించారు.ఈ సమావేశంలో రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కలవేని శంకర్,జిల్లా కార్యదర్శి తాండ్ర సదానందం,జిల్లా కార్యవర్గ సభ్యులు తాళ్లపల్లి మల్లయ్య, దళిత హక్కుల పోరాట సమితి రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ తాళ్లపల్లి లక్ష్మణ్,నూతనంగా ఎన్నికైన మండల కమిటీ మండల కార్యదర్శి కోడం స్వామి,సహాయ కార్యదర్శిలుగా తాళ్లపల్లి రమేష్,ఆళ్ల శ్రీనివాస్ రెడ్డి, పల్లె గట్టయ్య సమ్మెట నాగేందర్ తాళ్లపల్లి కనకరాజు తుమ్మ సదయ్య లతోపాటు మహిళా కామ్రేడ్స్ పార్టీ నాయకులు పాల్గొన్నారు

# కరీంనగర్ వార్త

## వివాహ వేడుకల్లో పాల్గొన్న కేంద్ర మంత్రి

తిమ్మాపూర్, ప్రభాత వార్త:



తిమ్మాపూర్ మండలం రామక్రిష్ణకాలనీ కి చెందిన దావు సంపత్ రెడ్డి కుమార్తె తేజస్విని వివాహం సందర్భంగా ఆదివారం రేణికుంట ఫంక్షన్ హాల్ కు కేంద్ర మంత్రి బండి సంజయ్ హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు.బీజేపీ మండల అధ్యక్షులు సుగుర్తి జగదీశ్వరాచారి, రాష్ట్ర నాయకులు ఇనుకొండ నాగేశ్వర్ రెడ్డి,సొల్లు అజయ్ వర్మ,వేల్పుల ఓదయ్య, గొట్టిముక్కల తిరుపతి రెడ్డి, రాజు యాదవ్,మల్లేష్ తదితరులు ఆయన వెంట ఉన్నారు.

## మంత్రికి టీజీసీఏ

## స్టేట్ వైస్ ప్రెసిడెంట్ వినతి

పెద్దపల్లి, ప్రభాతవార్త:



రాష్ట్ర ఐటి, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబుకు తెలంగాణ రాష్ట్ర గురుకుల కాంట్రాక్టర్ అసోసియేషన్ (టీజీసీఏ) స్టేట్ వైస్ ప్రెసిడెంట్ కొంకటి లింగమూర్తి ఆదివారం వినతి అందజేశారు. 2025-26 విద్యా సంవత్సరానికి కూరగాయలు, పండ్లు, కోడిగుడ్లు, మటన్ కాటరింగ్ సరఫరా, కొత్త టెండర్ విధానంపై ఈ వినతిలో పేర్కొన్నారు. 2025-26 విద్యా సంవత్సరానికి కూరగాయలు, పండ్లు, కోడిగుడ్లు, మటన్ కాటరింగ్ సరఫరా చేసేందుకు పాత టెండర్ విధానంను మార్చారని, గత టెండర్ దారులు ఇంత వరకు సరఫరా చేస్తున్నారని, కొత్త టెండర్ విధానంలో నియమ, నిబంధనలు మార్పులు చేశారని తెలిపారు. వాటిని అనుసరించే ఆర్థిక స్తోమత తమ వద్ద లేదని, పాత విధానంలో ప్రతీ వసతి గృహానికి టెండర్ విధాన ఉండేదని, కెజిబివిలకి ఒక వసతి గృహానికి 15000 ఇఎండి, మైనారిటీ హాస్టల్‌కు ఒక దానికి 25000 ఇఎండి ఉండేదని, గురుకుల విద్యాలయానికి 30000 ఇఎండి ఉండేదని, ఇది చిన్న చిన్న కాంట్రాక్టు చేసుకునే వారికి సులభంగా ఉండేదని, ఇప్పుడు తెచ్చిన టెండర్ విధానం బడా కాంట్రాక్టర్‌లకు అనుకూలంగా ఉందని, మండల యూనిట్‌గా టెండర్ వేయాలంటే ఒక కాంట్రాక్టర్ 2 నుంచి 5లక్షల వరకు సెక్యూరిటీ డిపాజిట్ పెట్టాలని, ఇది చిన్న వారికి ఇబ్బందని తెలిపారు. గత సంవత్సరం తమకు ఒక కోడి గుడ్డుకు 5 రూపాయల పది పైసలు ఇచ్చారని, అది 50 గ్రామాలు ఉండాలని, కొత్త టెండర్ విధానంలో కోడి గుడ్డుకు 6.30రూపాయలు ఇచ్చారని, అది కూడా 45 గ్రాముల గుడ్డుకు, బడా వ్యాపారాల వల్ల విద్యార్థుల వల్ల ప్రభుత్వాలకు నష్టం జరుగుతుందని, మన రాష్ట్రంలో 1093 వసతి గృహాలున్నాయని, ఒక్కో వసతి గృహానికి 8 మంది కాంట్రాక్టర్లు, క్యాటరింగ్‌లో 4గురు పని వాళ్లు బ్రతుకుతారని, ప్రత్యక్షంగా 15 నుంచి 25వేల వరకు ఆధార పడి బతుకుతున్నారని, కొత్త విధానంతో కాంట్రాక్టర్లే లాభ పడుతారని అన్నారు. ఈ విషయంపై స్పందించి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి కృషి చేయాలని కోరారు.

# ఈనెల 20న జరిగే మున్నూరు కాపు ఆత్మీయ సమ్మేళనాన్ని విజయవంతం చేయాలి

-- పొనగంటి మల్లయ్య

**జమ్మికుంట టౌన్, ప్రభాత వార్త:** ఈనెల 20న బుధవారం జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని దుబ్బ మల్లన్న ఆలయ ఆవరణంలో హుజురాబాద్ నియోజకవర్గం మున్నూరు కాపు ఆత్మీయ సమ్మేళనాన్ని విజయవంతం చేయాలని మున్నూరు కాపు సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు పొనగంటి మల్లయ్య, సింగిల్ విండో అధ్యక్షులు పొనగంటి సంపత్ అన్నారు. ఆదివారం జమ్మికుంట మండల కేంద్రంలో మున్నూరు కాపు కుల బాంధవుల సంఘ సమావేశము మున్నూరు కాపు సంక్షేమ సంఘం పట్టణ అధ్యక్షులు ఏబూసి శ్రీనివాస్ అధ్యక్షతన నిర్వ హించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శ్రావణ మాసంలో మున్నూరు కాపు కుల బాంధవులందరూ వనభోజనాలకు వెళ్లడానికి నిర్ణ యించడం జరిగిందన్నారు. ఆ సంఘం జమ్మికుంట పట్టణ, మండల అధ్యక్షులు ఏబూసి శ్రీనివాస్, తోట లక్ష్మణ్, వీణవంక, ఇల్లంద కుంట మండల అధ్యక్షులు చేరాలు, రమేష్, నాయకులు ఆకుల రాజేందర్, సాయిని రవి మాట్లాడుతూ.... రాజకీయ పార్టీలకతీతంగా ఈ ఆత్మీయ సమ్మేళనాన్ని నిర్వ హించడం జరుగుతుందని తెలిపారు. నియోజకవర్గంలోని హుజురా బాద్, జమ్మికుంట, కమలాపూర్, వీణవంక, ఇల్లందకుంట మండలాల్లో ఉన్నటువంటి మున్నూరు కాపు కుల బాంధవులు తమ కుటుంబ సమేతంగా వనభోజనాలకు విచ్చేసి జయప్రదం చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమానికి కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్, వేములవాడ ఎమ్మెల్యే, రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, మాజీ మంత్రి కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్, మున్నూరు



కాపు సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు పుటం పురుషోత్తం రావు, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ చల్లా హరి శంకర్, కరీంనగర్ ఉమ్మడి జిల్లా మాజీ ఎమ్మెల్యేలు, నాయకులు పాల్గొంటారని వారు తెలిపారు. ఈ ఆత్మీయ సమ్మేళ నానికి నియోజకవర్గ మున్నూరు కాపు కుటుంబ సభ్యులందరూ కుటుంబ సమేతంగా విచ్చేసి జయప్రదం చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో సంఘ నాయకులు పొనగంటి సారంగం, పొనగంటి మల్లయ్య (కాంట్రాక్టర్), ఆకుల రాజయ్య, కడెం జనార్ధన్, కొలకాని రాజు, కాసర్ల రాములు, పొనగంటి రవి కుమార్ పిజేఆర్, పొనగంటి రవీందర్, పొనగంటి కొమరయ్య, ఊడుగుల మహేందర్, నీరటి సతీష్, ఆకుల పోచయ్య, ఏబూషి ఓదెలు, జెమిని సురేష్, కడెం సతీష్, శెట్టి ఉదయ భాస్కర్, విజయ్ తదితరులు పాల్గొన్నారు.




## ఘనంగా మాజీ కేంద్ర మంత్రి పుంజాల శివ శంకర్ జన్మదిన వేడుకలు

**జమ్మికుంట టౌన్, ప్రభాత వార్త:** కేంద్ర మాజీ మంత్రి, స్వర్గీయ పుంజాల శివ శంకర్ జన్మదిన వేడుకలను స్థానిక మండల కేంద్రంలో జమ్మికుంట మున్నూరు కాపు సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మున్నూరు కాపు సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు, సింగిల్ విండో అధ్యక్షులు పొనగంటి సంపత్, ఆ సంఘం పట్టణ మండల అధ్యక్షులు ఏ బూసి శ్రీనివాస్, తోట లక్ష్మణ్, నాయకులు ఆకుల రాజేందర్, సాయిని రవి లు మాట్లాడుతూ... పుంజాల శివశంకర్ కేంద్ర మంత్రిగా ప్రధాని ఇందిరా గాంధీకి అత్యంత సన్నిహితుడుగా ఉన్నాడని, సుమారు 90 కులాలను బిసిల్లో కలపడంలో ప్రముఖ పాత్ర వహించాడని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్నూరు కాపు సంక్షేమ సంఘం వీణవంక, ఇల్లందకుంట మండల అధ్యక్షులు పురంశెట్టి చేరాలు, రమేష్, నాయకులు పొనగంటి సారంగం, పొనగంటి మల్లయ్య, కాంట్రాక్టర్ ఆకుల రాజయ్య, కడెం జనార్దన్, కొలకాని రాజు, కాసర్ల రాములు, పొనగంటి రవి కుమార్, పిజేఆర్, పొనగంటి రవీందర్, పొనగంటి కొమరయ్య, ఊడుగుల మహేందర్, నీరటి సతీష్, ఆకుల పోచయ్య, ఏబూషి ఓదెలు, జెమిని సురేష్, కడెం సతీష్, శెట్టి ఉదయ భాస్కర్, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

## ఉప్పల్ రైల్వే గేట్ సమీపంలో రోడ్డు గుంతల మయం...

-- ప్రయాణికులకు తీవ్ర ఇబ్బందులు

-- అధికారులు రోడ్డు మరమ్మతు పనులు వెంటనే చేపట్టాలి



**కమలాపూర్, ప్రభాత వార్త:** ఉప్పల్ రైల్వే గేట్ సమీపంలో ఆర్ఓబి వద్ద రోడ్డు ఇరువైపులా గుంతలమయం కావడం వల్ల ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వర్షపు నీరు గుంతలలో నిలిచి ఉండటం



వల్ల అనేక ప్రమాదాలు జరిగి ప్రజలు కిందపడి గాయాలపాలవుతున్నారు. ఈ సమస్య పట్ల అధికారులు తక్షణమే చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు, ప్రయాణికులు కోరుతున్నారు. ప్రతిరోజూ వేలాది మంది ప్రయాణికులు ఈ మార్గంలో ప్రయాణిస్తున్నారు. రోడ్డు పరిస్థితి దారుణంగా ఉండటంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. గుంతల్లో నీరు నిండి ఉండటం వల్ల రోడ్డు మార్గం కనిపించడం లేదు. దీంతో ప్రమాదాలు జరిగే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి. ఈ సమస్య పరిష్కారం కోసం స్థానికులు అధికారులకు ఎన్నోసార్లు ఫిర్యాదు చేశారు. అయినా ఇంకా పరిష్కారం కాలేదు. ఇప్పటికైనా అధికారులు చొరవ చూపి, రోడ్డు మరమ్మత్తు పనులు చేపట్టాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

## మృతుని కుటుంబానికి బ్యాంకు వైస్ చైర్మన్ పరామర్శ

**వీణవంక, ప్రభాత వార్త:**



వీణవంక మండలం వల్భాపూర్ గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్, బిజెపి నేత మారముల్ల కొమురయ్య తండ్రి మారముల్ల చంద్రయ్య గత వారం రోజుల క్రితం అనారోగ్యంతో మృతి చెందగా సమాచారం అందు కొన్న జిల్లా సహకార బ్యాంకు వైస్ చైర్మన్ పింగిలి రమేష్, అడ్డిదారుల సంఘం అధ్యక్షుడు రాజేశ్వర్ రావు, మాజీ అధ్యక్షుడు ఎగిత అశోక్, మాజీ డైరెక్టర్లు శ్రీనివాస్, సదానందం, బిఆర్ఎస్ యూత్ నియోజకవర్గ ఇంచార్జి జెకె, నాయకులు చిరంజీవి, అఖిల్ లు పాల్గొన్నారు.

## బిసిల కి 42 శాతం అమలు కై ధర్నా

**జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాత వార్త:** హుజురాబాద్ మండల కార్యదర్శి కొప్పుల శంకర్ ఆధ్వర్యంలో ఆదివారం హుజురాబాద్ అంబేద్కర్ చౌరస్తాలో బిసిల కి 42 శాతం కేంద్ర ప్రభుత్వం పార్లమెంటులో చట్టం చేసి తొమ్మిదో షెడ్యూల్ లో చేర్చాలని ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం శాసనసభ తీర్మానం చేసి 42 శాతం బిసి రిజర్వేషన్ల కోసం కేంద్ర ప్రభుత్వా నికి ఆమోదం కోసం పంపిందన్నారు. కానీ కేంద్ర ప్రభుత్వం బిసిలను మోసం చేస్తూ 42 శాతం రిజర్వేషన్ల కోసం పార్లమెంటులో చట్టం చేయకుండా రిజర్వేషన్లకు మతం రంగు పులుముతున్నదని అన్నారు. రిజర్వేషన్లు ఇచ్చేది మత ప్రాతిపాదికన కాదని, వెనుకబడిన వర్గాలకు ఆర్థిక, రాజకీయ, సామాజిక, సమాన అవకాశాలు కల్పన కోసం అన్న అంశాన్ని బిజెపి పక్కన పెడుతుందని, విద్య, ఉద్యోగ ఉపాధి అవకాశాలలో సమానత్వాన్ని నిరాకరిస్తున్నదని, అందుకే బిజెపి బిసి రిజర్వేషన్లను పక్కన పెట్టాలని చూస్తుందన్నారు. బిసి




రిజర్వేషన్లకు సైతం రక్షణ కల్పించాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పార్టీకి సైతం రిజర్వేషన్లపై చిత్తశుద్ధి లేనట్లు కనిపిస్తు న్నదని అన్నారు. బిసి రిజర్వేషన్ల కోసం కేంద్రంపై ఒత్తిడి చేయాలని సిపిఎం పోరాడుతుంటే, సిపిఎం నాయకులను రాష్ట్రవ్యాప్తంగా అక్రమ అరెస్టులు చేస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం నిర్బంధాన్ని కొనసాగిస్తుందన్నారు. ఈ కార్య క్రమంలో సిపిఎం నాయకులు దాట్ల రత్నాకర్, మాట్ల చిరంజీవి, ఇమ్మడి శ్రీకాంత్, శనిగరపు కొమురయ్య, ఉమా, సరోజన, మొలుగూరు ప్రేమ్ కుమార్, ఆకునూరి సుధాకర్, వద్దూరు లక్ష్మి నారాయణ, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## ఈనెల 13 వరకు రైతు బీమా దరఖాస్తుకు అవకాశం

**జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాత వార్త:** జూన్ 5 వరకు నూతన పట్టా పొందిన రైతుల వివరాలు కార్యాలయంలో వచ్చినందున రైతు బీమా పథకము 2025 కోసం అర్హత కలిగిన రైతులు వ్యవసాయ అధికారుల వద్ద దరఖాస్తు చేసుకోవాలని హుజూరాబాద్ వ్యవసాయ శాఖ సహాయ సంచాలకులు జి. సునీత అన్నారు. ఆదివారం ఆమె మాట్లాడుతూ నూతన పట్టాదారులు ఈనెల 11 నుండి 13 వరకు తమ ప్రాంత వ్యవసాయ విస్తరణ అధికారికి దరఖాస్తు చేసుకోవాలని ఆమె కోరారు. దరఖాస్తు దారులు రైతు బీమా దరఖాస్తు ఫారం, భూమి పట్టాదారు పాస్ బుక్కు (లేదా) రిజిస్ట్రేషన్ ప్రొసీడింగ్స్ కాపీ, పట్టాదారు ఆధార్ కార్డు జిరాక్స్, నామిని ఆధార్ కార్డు జిరాక్స్ లను తీసుకొని రావాలని ఆమె అన్నారు. అంతకు ముందు బీమా కలిగి ఉండి మార్పులు ఏమైనా ఉన్న లేక అంతకు ముందు దరఖాస్తు చేసుకోలేకపోయిన కూడా సంబంధించిన వివరాలతో సంప్రదించగలరని ఆమె సూచించారు.

## బీసీ బిల్లును 9వ షెడ్యూల్లో చేర్చాలి

**చిట్యాల, ఆగస్టు 10, ప్రభాతవార్త** కేంద్ర ప్రభుత్వం తెలంగాణ బీసీ రిజర్వేషన్ బిల్లును రాజ్యాంగంలోని తొమ్మిదవ షెడ్యూల్ లో చేర్చాలని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు జిట్ట నగేష్ ,అవిశెట్టి శంకరయ్యలు డిమాండ్



చేశారు. స్థానిక మహనీయుల విగ్రహాలవద్ద ఆదివారం పార్టీ ఆధ్వర్యంలో జరిగిన ధర్నా కార్యక్రమంలో వారు పాల్గొని మాట్లాడారు. వెనుక బడిన తరగతుల బీసీ లకు తెలంగాణా రాష్ట్రంలో 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలని రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీలో తీర్మానం చేసి, రాష్ట్రపతి ఆమోదం కోసం పంపినా, కేంద్ర ప్రభుత్వం తగిన రీతిలో స్పందించక పోవడం విచారకరం అని అన్నారు. కేంద్ర ప్రభుత్వం బి.సి రిజర్వేషన్ 42 శాతం అమలు చేయకుండా నిర్లక్ష్యం చేస్తే, రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కూడా వెనకబడిన తరగతులకు అన్యాయం జరుగుతుందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. పార్టీ జిల్లా కమిటీ సభ్యులు మల్లం మహేష్, జిట్ట సరోజ, బొబ్బిలి సుధాకర్ రెడ్డి, మెట్టు పరమేష్, ఐతరాజు యాదయ్య, గుడిసె లక్ష్మి నారాయణ, అక్కెనపల్లి నాగయ్య,పాలమాకుల అర్జున్, మేడి సుగుణమ్మ, జిట్ట స్వామి, చంద్రమౌళి, చొప్పరి లింగయ్య, పోతులూరి పాల్గొన్నారు.

# బీసీలకు 42శాతం రిజర్వేషన్ బిల్లును వెంటనే ఆమోదించాలి

**సిపిఎం జిల్లా కార్యదర్శి వై.యాకయ్య**

**కేంద్ర ప్రభుత్వ వైఖరికి వ్యతిరేకంగా సిపిఎం నిరసన**

గోదావరిఖని, ప్రభాతవార్త:




కేంద్ర ప్రభుత్వం, రాష్ట్రపతి బీసీలకు 42శాతం రిజర్వేషన్ బిల్లును వెంటనే ఆమోదించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వై.యాకయ్య డిమాండ్ చేశారు. గోదావరిఖని చౌరస్తాలో సిపిఎం ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వం 42 శాతం బీసీలకు రిజర్వేషన్లు కల్పించే బిల్లును ఆమోదించాలని డిమాండ్ చేస్తూ నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆరు నెలల క్రితం బీసీలకు విద్యా, ఉద్యోగాలు, స్థానిక సంస్థల్లో 42 శాతం రిజర్వేషన్ల కోసం బిల్లు పాస్ చేసి కేంద్ర ప్రభుత్వానికి పంపినప్పటికీ, ఇప్పటికీ ఆమోదం తెలపలేదని అన్నారు. కేంద్రంలోని నరేంద్ర మోడీ బిజెపి ప్రభుత్వం బీసీ బిల్లును ఆమోదించకుండా జాప్యం చేస్తోందని అన్నారు. తెలంగాణ ప్రజలు రాష్ట్రం నుండి బిజెపి 8 మంది పార్లమెంట్ సభ్యులను, 8 మంది ఎమ్మెల్యేలను గెలిపించినప్పటికీ కేంద్రం నుండి తెలంగాణ రాష్ట్రానికి ఎలాంటి ప్రయోజనం చేకూరడం లేదని అన్నారు. పైగా 42 శాతం రిజర్వేషన్లకు కుంటి సాకులు చెబుతూ జాప్యం చేస్తుందని, తెలంగాణ రాష్ట్రం నుండి కేంద్ర మంత్రులుగా ఉన్న కిషన్ రెడ్డి, బండి సంజయ్ ముస్లింలకు 10 శాతం రిజర్వేషన్లు అందులో ఉన్నాయని, కాబట్టి బీసీలకు కాంగ్రెస్ అన్యాయం చేస్తుందని బొంకుతున్నారని అన్నారు. రిజర్వేషన్లు అనేటివి మత ప్రాతిపదికన ఇచ్చే అవకాశం లేనప్పటికీ ప్రజలను తప్పుదారి పట్టిస్తూ ముస్లింలను తొలగిస్తే తాము కేంద్రంతో ఆమోదింపజేస్తామని చెప్పడం అనేది మెజారిటీ బీసీలను మైనార్టీలపైన ఉసిగొల్పడమేనని అన్నారు. ఇలాంటి తప్పుడు వాధనలు పక్కనపెట్టి ఓబీసీలకు రిజర్వేషన్లు అమలు జరగడానికి వీలుగా కేంద్రంతో ఆమోదింప చేయాలని డిమాండ్ చేశారు. బిజెపి వైఖరి మూలంగానే నేడు రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు రిజర్వేషన్లు అమలు జరగకుండా అన్యాయం జరిగే అవకాశం ఉందని, అందుకే సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు బిల్లును వెంటనే కేంద్ర ప్రభుత్వం ఆమోదించాలని వారు డిమాండ్ చేశారు. ఈ నిరసన కార్యక్రమంలో సిపిఎం నాయకులు తుమ్మల రాజారెడ్డి, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎర్రవెల్లి ముత్యంరావు, ఎ.మహేశ్వరి, వేల్పుల కుమారస్వామి, జిల్లా కమిటీ సభ్యులు మెండ శ్రీనివాస్, ఎం.సారయ్య, ఎన్.బిక్షపతి, నాయకులు గీట్ల లక్ష్మారెడ్డి, నరువేట్ల నరసన్న, ఆరెపల్లి రాజమోళి, వడ్లకొండ నాగమణి, వెంకటస్వామి, పైముదా తదితరులు పాల్గొన్నారు.

## పెద్దపల్లి వార్త



## అక్టోబర్ 3న దసరా పండుగ జరుపుకునేందుకు సెలవు దినం ప్రకటించాలి

**- సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు తుమ్మల రాజారెడ్డి**

గోదావరిఖని, ప్రభాతవార్త:




అక్టోబర్ 2న గాంధీ జయంతి, దసరా పండుగ ఒకేరోజు వచ్చినందున అక్టోబర్ 3న దసరా పండుగ జరుపుకునేందుకు సింగరేణిలో సెలవు దినం ప్రకటించాలని సిఐటియు అనుబంధ సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు తుమ్మల రాజారెడ్డి విజ్ఞప్తి చేశారు. గోదావరిఖనిలోని సిఐటియు శ్రామిక్ భవన్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సంవత్సరం అక్టోబర్ 2న గాంధీ జయంతి, దసరా పండుగ ఒకేరోజు వచ్చిన సంగతి తెలిసిందేనని, తెలంగాణ సాంప్రదాయంలో దసరాకు ఆడబిడ్డలు, అల్లుళ్లు, కొడుకులు, కూతుళ్లతో ఇంటిల్లిపాది జరుపుకునే అతిపెద్ద పండుగని, అక్టోబర్ 2 గాంధీ జయంతి వచ్చినందున ఆరోజు మాంసం అమ్మకపోవడం వలన పండగ ఆనందదాయంగా జరుపుకోవడం వీలుకాదని తెలిపారు. ఇలాంటి సందర్భంలో కోల్‌బెల్ట్ వ్యాప్తంగా కార్మిక కుటుంబాలు అక్టోబర్ 2న కాకుండా అక్టోబర్ 3న దసరా పండుగ జరుపుకుంటారని, అందువలన అక్టోబర్ 3న పండుగ జరుపుకోవడానికి వేతనంతో కూడిన సెలవు దినం ప్రకటించాలని సింగరేణి సిఅండ్ఎండికి విజ్ఞప్తి చేస్తున్నామన్నారు. కోలిండియాలో అక్టోబర్ 2న దసరా, గాంధీ జయంతి వచ్చినందున వెస్ట్రన్ కోల్‌ఫీల్డ్‌లో రాఖీ పండుగను సెలవు దినంగా ప్రకటించిన విషయం తెలిసిందేనని, అదే విధంగా సంస్థలో పనిచేసే ఉద్యోగులకు దసరా కానుకగా సెలవును అక్టోబర్ 3కు మార్చి కార్మికులు తమ యొక్క కుటుంబ సభ్యులతో ఆనందదాయకంగా గడుపుకునే అవకాశం కల్పించవలసిందిగా విజ్ఞప్తి చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్జీ 1 అధ్యక్ష కార్యదర్శులు ఆరెపల్లి రాజమోళి, మెండె శ్రీనివాస్, పెద్దపల్లి శశికిరణ్, సందీప్ తదితరులు పాల్గొన్నారు.

## ఈశ్వర కృప వృద్ధాశ్రమాన్ని సందర్శించిన ప్రభుత్వ అడవులు, వాతావరణం మార్పుల సంయుక్త కార్యదర్శి

గోదావరిఖని, ప్రభాతవార్త:




ఈశ్వర కృప వృద్ధాశ్రమాన్ని భారత ప్రభుత్వ అడవులు, వాతావరణం మార్పుల సంయుక్త కార్యదర్శి పల్లెర్ల శరత్ కుమార్ ఆదివారం సందర్శించారు. ఈ సందర్భంగా వృద్ధులకు నూతన వస్త్రాల పంపిణీ చేశారు. అనంతరం మాట్లాడుతూ ఈశ్వర కృప వృద్ధాశ్రమంను ఆహ్లాదకరమైన వాతావరణంలో వృద్ధులకు ఆహార సంరక్షణ, మంచి వసతిని అందజేస్తుందని నిర్వాహకులను అభినందించారు. ఈ సందర్భంగా ఆశ్రమా అధ్యక్షులు స్వామి మాట్లాడుతూ ఆశ్రమ అభివృద్ధికి సహకరించాలని, ప్రభుత్వం నుంచి, ప్రభుత్వ రంగ సంస్థల నుంచి ఆశ్రమ వాసులకు కనీస కొరత లేకుండా వారు సహాయపడేటట్లు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సింగరేణి కాలరీస్ కంపెనీ ఏజెంటు చిలుక శ్రీనివాస్, ఎన్టీపీసీ ఎస్ఐ లచ్చన్న, ఆశ్రమ డైరెక్టర్లు గంట సత్తయ్య, మాధవరెడ్డి, సుంక లింగమూర్తి లక్ష్మి మ్రరాజం, బట్టల వెంకటయ్య, జాకా సత్యనారాయణ, కోటగిరి శ్రీనివాసరావు, సలహాదారుడు అలుగువెల్లి సీతారాం రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణి స్టేడియంలో కుక్కల బెడద నుండి ప్రజలకు రక్షణ కల్పించండి

గోదావరిఖని, ప్రభాతవార్త:

సింగరేణి స్టేడియంలో కుక్కల బెడద నుండి ప్రజలకు రక్షణ కల్పించాలని ఫైట్ ఫర్ బెటర్ సొసైటీ అధ్యక్షుడు మద్దెల దినేష్ ఒక ప్రకటనలో విజ్ఞప్తి చేశారు. సింగరేణి స్టేడియంలో రోజు రోజుకి కుక్కల బెడద ఎక్కువైతుందని, వాకింగ్‌తోపాటు వివిధ రకాల వ్యాయామాల కోసం వచ్చే వారు శునకాల గుంపులు గుంపులుగా వచ్చేసరికి వాటిని చూసి తీవ్ర భయభ్రాంతులకు గురవుతున్నారని తెలిపారు. రామగుండం నగర పాలక సంస్థలోని సంబంధించిన శాఖ అధికారులు స్పందించి కుక్కల బెడద నుండి ప్రజలకు రక్షణ కల్పించాలని కోరారు. కుక్కలు గుంపులుగా తిరుగుతూ, ప్రజలపై దాడి చేయడం లేదా ఇతర సమస్యలను కలిగిస్తాయని, ఇవి ప్రజల జీవనానికి, భద్రతకు ముప్పుగా మారుతాయన్నారు.

## బిఆర్ఎస్ గూటికి కాంగ్రెస్ యూత్ ఉప అధ్యక్షుడు

కాల్వ శ్రీరాంపూర్ ప్రభాతవార్త:




మండలం లోని గంగారం కాంగ్రెస్ పార్టీ యూత్ ఉపాధ్యక్షుడు ఆవుల సాయి ఆదివారం పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి నివాసంలో బి ఆర్ఎస్ పార్టీలోకి చేరారు సాయిని పార్టీ కండువా కప్పి సాధారణంగా ఆహ్వానించారు ఈ సందర్భంగా సాయి మాట్లాడుతూ గంగారంలో బి ఆర్ఎస్ పార్టీ కోసం అహర్నిశలు కృషి చేస్తానని అన్నారు ఈ కార్యక్రమంలో గంగారం మాజీ ఎంపీటీసీ కదురు మానస సతీష్ సింగిల్ విండో డైరెక్టర్ ముస్కు తిరుపతి లు ఉన్నారు

## ఇందిరమ్మ ఇంటి తొలి గృహప్రవేశం

-ఎన్నో ఏళ్లుగా సొంతింటి నిర్మాణం కోసం కలలు కన్నా కుటుంబాలు నేడు ఇందిరమ్మ ఇంటి నిర్మాణాలతో వారి సొంతింటి కలలను నెరవేర్చుకుంటున్నారు.

**-ఎమ్మెల్యే చింతకుంట విజయరమణా రావు**

జూలపల్లి, ప్రభాతవార్త:



జూలపల్లి మండలం కోనరావుపేట గ్రామంలో ఆదివారం ఆవుల ఐలమ్మ ఐలయ్య నిర్మించుకున్న నూతన ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశ మహోత్సవ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణా రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆ కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, మాజీ ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## డాక్టరేట్ అందుకున్న ప్రభుత్వ ఉపాధ్యాయుడు

పెద్దపల్లి, ప్రభాతవార్త:



పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని ట్రినిటీ ఇంగ్లీష్ మీడియం ఎయిడెడ్ పాఠశాల హెచ్ఎం పాపిరెడ్డి ద్రవిడ యూనివర్సిటీ నుండి ఫిజిక్స్ విభాగంలో ఈ నెల 5న డాక్టరేట్ అందుకున్నారు. ఎన్ ఇన్వేస్టిగేషన్ ఆన్ ఇన్ఫ్లూయన్స్ ఆఫ్ రేడియేషన్ ఆన్ సమ్ పాలిమర్స్ అండ్ కో పాలిమర్స్ అనే అంశంపై ద్రవిడ యూనివర్సిటీలో డాక్టర్ బి.సంజీవరావు గైడ్ ఆధ్వర్యంలో చేసిన పరిశోధన ఫలితంగా ఈ డాక్టరేట్ అందుకున్నారు. సుదీర్ఘకాలంగా ఫిజిక్స్ స్కూల్ అసిస్టెంట్‌గా, ఎయిడెడ్ టీచర్ గాను, డిప్యూటేషన్‌పై ప్రభుత్వ ఉపాధ్యాయుడి గాను పనిచేస్తున్న ఎం.పాపిరెడ్డి ప్రస్తుతం డిప్యూటేషన్‌పై చందపల్లి ఎంపిపిఎస్‌లో ఫిజిక్స్ స్కూల్ అసిస్టెంట్‌గా పని చేస్తున్నారు. ఎందరో విద్యార్థులకు మార్గదర్శక్కులైన పాపిరెడ్డికి పిహెచ్‌డి రావడం పట్ల ట్రినిటీ విద్యాసంస్థల వ్యవస్థాపకులు, మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి అభినందించగా, ట్రినిటీ విద్యాసంస్థల చైర్మన్ దాసరి ప్రశాంత్ రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. చందపల్లి పాఠశాల హెచ్ఎం, ఉపాధ్యాయ బృందం, ట్రినిటీ విద్యాసంస్థల అధ్యాపకులు, ప్రిన్సిపాల్‌లు హర్షం వ్యక్తం చేశారు. కాగా ఈ పరిశోధన అంశానికి సంబంధించిన ఆరు ఆర్టికల్స్ అంతర్జాతీయ జర్నల్లో ప్రచురితమయ్యాయి.

# స్థానిక ఎన్నికలలో కాంగ్రెస్ అభ్యర్థుల గెలుపుకు కృషి చేయాలి

### సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించాలి

### రాష్ట్రంలో ప్రజా పాల కొండగట్టు ఉత్సవ సమితి చైర్మన్ ఇప్ప శ్రీనివాస్ రెడ్డి



**చొప్పదండి ప్రభాతవార్త,** స్థానిక సంస్థల ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థుల గెలుపుకు కాంగ్రెస్ కార్యకర్తలు కృషి చేయాలని కొండగట్టు ఉత్సవ సమితి చైర్మన్ కాంగ్రెస్ పార్టీ మండల శాఖ అధ్యక్షులు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి అన్నారు ప్రజా ప్రభుత్వం లో చేపట్టిన సంక్షేమ పథకాలను పార్టీ కార్యకర్తలు గడపగడపకు వివరించాలని అన్నారు టిఆర్ఎస్ బిజెపిలను ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరని అన్నారు రేవంత్ రెడ్డి అధికారంలోకి రావడంతోనే ప్రజా పాలన కొనసాగుతుందని తెలిపారుఈ మేరకు పల్లె పల్లెకు కాంగ్రెస్ జెండా సబ్బండ వర్గాలకు ప్రజా ప్రభుత్వ అండ కార్యక్రమంలో భాగంగా మండలంలోని దేశాయిపేటలో గ్రామ ఇంచార్జి మాజీ ఎంపిపి వల్లాల కృష్ణహరి, గ్రామశాఖ అధ్యక్షుడు పెరుమాండ్ల శేఖర్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ జెండా ఆవిష్కరించి గ్రామంలో ప్రజా ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలను వివరించారు. తెలంగాణ రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత పేదల సంక్షేమమే లక్ష్యంగా పని చేయడంతో పాటు రేవంత్ రెడ్డి నాయకత్వంలో ఇందిరమ్మ రాజ్యం దిశగా పరిపాలన సాగిస్తున్నా మన్నారు. చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం సహకారంతో నియోజకవర్గంలో సంక్షేమం అభివృద్ధిని జోడు గుర్రాలుగా పరుగులు పెట్టిస్తున్నామని రాబోవు స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపరచిన అభ్యర్థులను గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ కొత్తూరు మహేష్, వైస్ చైర్మన్ మునిగాల రాజేందర్, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి, జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షుడు పురం రాజేశం, మార్కెట్ డైరెక్టర్ పెరుమాండ్ల రవి, మాజీ సర్పంచ్ జక్కయ్య, మాజీ ఎంపిటిసి తిరుపతి, హన్మంత రెడ్డి, మోహన్ గౌడ్, క్రిష్ణ,పట్టణ అధ్యక్షుడు నిజానపురం చందు, ఆత్మ చైర్మన్ గుర్రం రాజేందర్ రెడ్డి, ముద్దం తిరుపతి, పెరుమాండ్ల గంగయ్య గౌడ్, కొట్టె అశోక్, మావురపు రాములు, కడారి శంకర్, ఎన్నం మనోహర్, అనుమల్ల సత్యం, దూస కైలాసపతి, బండారి రాజేష్, కళ్యాణపు శ్రీనివాస్, ఈర్ల స్వామి, పత్తిపాక నరేశ్, పెద్ది రాజేం దర్, పెద్ది శ్రీనివాస్, ఎన్నం మునీందర్, చిలుముల స్వప్న, గర్షకుర్తి సునీత, గోస్కుల కొమురెల్లి, కూకట్ల రాజేష్, ఒరుగల రమేష్, వెల్మ కృష్ణారెడ్డి, కొత్తూరు అజయ్, ఎరుకల.పరశురాములగౌడ్, పాల్గొన్నారు...

# చొప్పదండి వార్త



## గడ్డం మోహన్ రెడ్డి మృతి తీరని లోటు

### మాజీ ఎమ్మెల్యే సుంకే రవి శంకర్



**చొప్పదండి ప్రభాతవార్త,** మండల పరిధిలోని మంగళపల్లి గ్రామానికి చెందిన బి.ఆర్.ఎస్ సీనియర్ నాయకులు గడ్డం మోహన్ రెడ్డి మృతిచెందడం తీరని లోటు అన్ని చొప్పదండి మాజీ శాసనసభ్యులు సుంకే రవిశంకర్ అన్నారు ఈ మేరకు గడ్డం మోహన్ రెడ్డి అనారోగ్యంతో మృతిచెందగా భౌతిక కాయాన్ని ఆయన సందర్శించి పూలమాలలు వేసి నివాళులు అర్పించి మాట్లాడారు తెలంగాణ ఉద్యమ సమయంలో ఆయన అందించిన సేవలు మరువలేనివని కొనియాడారు ఈ సందర్భంగా కుటుంబ సభ్యులను ఓదార్చారు ఈ కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ వెల్మ మల్లారెడ్డి బిఆర్ఎస్ పార్టీ మండల శాఖ అధ్యక్షులు వెల్మ శ్రీనివాస్ రెడ్డి జిల్లా గ్రంధాలయ సంస్థ మాజీ చైర్మన్ ఏనుగు రవీందర్ రెడ్డి మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ గడ్డం చుక్కారెడ్డి మాజీ జెడ్పిటిసి ఇప్పనపల్లి సాంబయ్య మాజీ సర్పంచ్ నాగిరెడ్డి చొప్పదండి పట్టణ శాఖ అధ్యక్షులు లోక రాజేశ్వర్ రెడ్డి మున్నూరు కాపు సంఘం నాయకులు టిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు

## చట్టసభల్లో బీసీ లకు సరైన ప్రాతినిధ్యం కల్పించాలి

### ఓబీసీ పోరుబాట పుస్తక సమీక్ష లో వక్తలు



**చొప్పదండి: ప్రభాత వార్త,** సీఎం బీసీ లకు జనాభా ప్రాతిపదికన చట్ట సభల్లో సరైన ప్రాతినిధ్యం కల్పించాలనీ పలువురు వక్తలు కోరారు. చొప్పదండి పట్టణంలోని గీర్వాణి ఉపాధ్యాయ శిక్షణ కళాశాలలో నిర్వహించిన సమావేశం లో పాల్గొని మాట్లాడారు.. బీసీ లు అందరూ ఐకమత్యం తో కలిసి మెలసి ఉండి రాజ్యాధికారం సాధించాలని కోరారు. ఓబీసీ ల ఐక్యత కోసమే సీనియర్ ఐఏఎస్ అధికారి పరికిపండ్ల నరహరి ఓబీసీ పోరుబాట అనే పుస్తకాన్ని రాశారని అన్నారు. ఓబీసీ లు అన్ని రంగాల్లో రాణించాలని ఇందుకు ప్రతి ఒక్కరూ సమాయత్తం కావాలని సూచించారు. అనంతరం ఓబీసీ ల పోరుబాట పుస్తకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీలు చిలుక రవీందర్, వాసల రమేష్, తౌటు మురళీ, మాజీ జడ్పీటీసీ సభ్యులు సాంబయ్య, మాజీ ఎంపీటీసీ సభ్యుడు ఎలిగేటి తిరుపతి, నాయకులు మునిగల సుధాకర్, ఎన్నం మనోహర్, నాగభూషణం, రాజేశం, కృష్ణ తదితరులు పాల్గొన్నారు

## పుస్తకావిష్కరణలో పాల్గొన్న చత్రపతి

చొప్పదండి ప్రభాతవార్త,



చొప్పదండి పట్టణానికి చెందిన ప్రముఖ సినిమా పాటల రచయిత పుస్తక రచయిత తెలుగు భాష పండిత సంక్షేమ సంఘం రాష్ట్ర ఉప అధ్యక్షులు తాళ్ల పెల్లి చత్రపతి శ్రీనివాస్ హైదరాబాదులో నిర్వహించిన సింధూర్ ఆపరేషన్ పుస్తకావిష్కరణలు పాల్గొని తన భావనలను వినిపించారు. ఈ మేరకు పి వీ సాహిత్య పీఠం శరత్ సాహితి కల సాహితిఆధ్వర్యంలో సంయుక్తంగా నిర్వహించిన పుస్తకావిష్కరణలో ఆయన పాల్గొని మాట్లాడారు డాక్టర్ సబ్బాని లక్ష్మీనారాయణ సంపాదకత్వంలో వెలువడిన ఆపరేషన్ సింధూర్ కవిత సంకలనం ఆవిష్కరణ చేసి కవితల గొప్పతనాన్ని చాటి చెప్పారు

## నేడు ఆయిల్ ఫాం పరిశ్రమకు శంకుస్థాపన

ములుగు జిల్లా బ్యూరో ప్రభాత వార్త,

రాష్ట్ర వ్యవసాయం, మార్కెటింగ్ , సహకారం, చేనేతలు, వస్త్రాలు శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు, గ్రామీణ నీటి సరఫరా మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క ఆయిల్ పామ్ పరిశ్రమ నిర్మాణ పనులకు సోమవారం శంకుస్థాపన చేయనున్నారు. ఉన్నత అధికారులతో సమీక్ష సమావేశం సందర్భంగా, జిల్లా కలెక్టరేట్లో నేడు నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు చేసినట్లుజిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్ ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. వచ్చే సోమవారం యథావిధిగా జిల్లా కలెక్టరేట్ లో ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు కలెక్టర్ ఆ ప్రకటనలో వెల్లడించారు.

## పసర లో సెంట్రల్ లైటింగ్ ఉన్న విద్యుత్ వెలుగులు సున్నా.

### బిఆర్ఎస్ జిల్లా నాయకులు భూక్య జంపన్న

**గోవిందరావుపేట ప్రభాతవార్త** పసర 163 వ జాతీయ రహదారి, గత మూడు నెలలుగా పసర చౌరస్తా నుంచి చీకటి పడితే చాలు నిరక్ష్యప్లు, చీకటి రాజ్యమేలుతుందని, గత కొన్ని నెలల క్రితం నూతనంగ సెంట్రల్ లైటింగ్ ను, పసర పి.ఎస్.ఆర్. గార్డెన్స్ పరిధి వరకు ఏర్పాటు చేశారని, ప్రజా ప్రభుత్వం ప్రజా పాలన రైతన్నల పార్టీ అంటేనే కాంగ్రెస్ పార్టీని చెప్పే నేతలు రాత్రివేళ గ్రామం లో పాదచార్యులు వాహనదారులు తీవ్ర ఇబ్బందులు




పడుతున్నారని, బి ఆర్ ఎస్ జిల్లా నాయకులు భూక్య జంపన్న తెలిపారు. ఆదివారంమీడియాతో జంపన్న మాట్లాడుతూ మంత్రి సీతక్క నిత్యం ఇదే రహదారిలో ప్రయాణిస్తున్న ప్పటికీ పట్టించు కోవడం లేదని గ్రామస్తులు తెలుపుతున్నారు. కనీసం ప్రజల ప్రాణాలు, భద్రత పణంగా ఉన్నా అధికారులు పట్టించుకోవడం లేదు. ఇది క్షమించ రాని నిరక్ష్యంల్లి" అని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. రోడ్లపై చీకటి కారణంగా ప్రమాదాలు, దొంగతనాల భయం పెరిగిందని జంపన్న తెలిపారు. వెంటనే సెంటర్ లైటింగ్ పునరుద్ధరించాలి. లేకపోతే ప్రజలతో కలిసి రోడ్డెక్కుతాం.. ఉద్యమం తప్పదు" అని హెచ్చరించారు. ప్రజల సమస్యలపై ఎప్పటికప్పుడు కళ్ళు మూసుకునే అధికారులను సైతం ఆయన తీవ్రంగా ధ్వజమెత్తారు.

## డిండి ప్రాజెక్టులో పెరుగుతున్న నీటిమట్టం

*డిండి,ఆగస్టు 10, ప్రభాతవార్త,*

ఎగువన కురుస్తున్న భారీ వర్షాలకు డిండి జలాశయానికి దుందుభి వాగు ద్వారా వరద ప్రవాహం పెరుగుతుంది. దీంతో డిండి ప్రాజెక్టు జలాశయంలోకి 2500 క్యూసెక్కుల నీరు వస్తుందని ఇరిగేషన్ ఏఈ పరమేష్ తెలిపారు. ప్రాజెక్టు స్థాయి నీటిమట్టం 36 అడుగులు కాగా 24 అడుగులకు చేరిందని తెలిపారు. పైన కురుస్తున్న వర్షాలకు ఎటిమట్టం మరింత పెరగనుందని తెలిపారు.

## గ్రామ హద్దులపై వివాదం

### పలువురిపై ఠాణాలో ఫిర్యాదు



**మల్యాల, ప్రభాతవార్త** మల్యాల మండలం రామన్నపేట గ్రామపంచాయతీ పరిధిలోని సర్వే నెంబర్లలో నూతనంగా నిర్మాణం చేపట్టిన వారు రామన్నపేట పంచాయతీ పేరు బోర్డుపై ప్రదర్శిస్తే, నూకపల్లి గ్రామానికి చెందిన కొందరు వ్యక్తులు రామన్నపేట బోర్డు ఉండకూడదని ఇది నూకపల్లి సరిహద్దు అని పలువురు నిర్మాణం చేపట్టిన వారిని భయభ్రాంతులకు గురిచేసి దౌర్జన్యానికి పాల్పడుతున్నారని వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని కోరుతూ మల్యాల పోలీస్ స్టేషన్ లో రామన్నపేటకు చెందిన గ్రామ నాయకులు ఫిర్యాదు చేశారు, ఈ మేరకు వారు ఆదివారం మల్యాల సిఐ నీలం రవిని కలిసి ఫిర్యాదు పత్రాన్ని అందజేశారు, కార్యక్రమంలో రామన్నపేట గ్రామ కమిటీ అధ్యక్షులు పన్నాల మహేందర్ రెడ్డి సీనియర్ నాయకులు వె లమ లక్ష్మారెడ్డి, గడ్డం మల్లారెడ్డి, నేరెళ్ల సతీష్ రెడ్డి, పోచమల ప్రవీణ్, అజారుద్దీన్, వలీ మహ్మద్ ,కోరుట్ల మురళి, నరసింహారెడ్డి తోపాటు పలువురు గ్రామస్తులు పాల్గొన్నారు,

## 13 లోగా రైతు భీమా నమోదు చేసుకోవాలి

మల్యాల, ప్రభాతవార్త

మల్యాల మండలంలోని రైతులు ఈనెల 13 లోగా రైతు బీమా దరఖాస్తు చేసు కోవాలని మండల వ్యవసాయ అధికారి చంద్ర దీపక్ కోరారు, గతంలో భీమా నమోదు చేసుకున్నవారు తిరిగి దరఖాస్తు చేయనవసరం లేదని, కొత్తగా 2025 జూన్ 5 వరకు పట్టాదారు పాస్ బుక్కులు పొంది,1859 వయసుగల రైతులు భీమా నమోదు చేసుకోవాలన్నారు, అర్హులైన రైతులు పట్టా పాస్ బుక్ ,రైతు ఆధార్ కార్డు, నామిని ఆధార్ కార్డు జిరాక్స్లతో సంబంధిత ఏ ఈ వో సంప్రదించాలన్నారు,

# వేములవాడ వార్త

## మేడ్చల్ లో జరిగే సీపీఐ రాష్ట్ర 4వ మహాసభ పోస్టర్ ఆవిష్కరణ

వేములవాడ రూరల్ ప్రభాతవార్త:



సీపీఐ పార్టీ వేములవాడ నియోజకవర్గ ఇంచార్జ్ కదారి రాములు ఆధ్వర్యంలో మేడ్చల్‌లో జరగనున్న సీపీఐ రాష్ట్ర 4వ మహాసభ పోస్టర్‌ను ఆదివారం వేములవాడలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కదారి రాములు మాట్లాడుతూ, దేశంలో అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం రైతులపై నల్ల చట్టాలను అమలు చేస్తోందని, వాటిని వెంటనే వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. 44 కార్మిక చట్టాల నుండి 29 చట్టాలను 4 కోడ్‌లుగా విభజించి, కార్మికుల కనీస వేతనాలు, సమ్మె హక్కులను తొలగించే ప్రయత్నం జరుగుతోందని పేర్కొన్నారు. 12-13 గంటల పనివేళలను రద్దు చేసి, 8 గంటల పని విధానాన్ని అమలు చేయాలని, శ్రమకు తగ్గ వేతనాలు చెల్లించాలని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వాన్ని ఉద్దేశించి, ఆసరా పెన్షన్ పెంపు హామీ అమలు చేయాలని, పావలా వడ్డీ రుణాలు, రేషన్ కార్డులు, అర్హులైన పేదలకు డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు, ఇందిరమ్మ ఇల్లు నిర్మాణదారులకు 5 లక్షలు అందజేయాలని కోరారు. అలాగే 60 ఏళ్లు నిండిన వారికి పెన్షన్ ఇవ్వాలని, వేములవాడ తిప్పాపురం, ఎల్లమ్మ, నాంపల్లి పల్లగుట్ట, మర్రిపెల్లి ప్రాంతాల్లోని ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ రైతుల భూములను బ్లాక్‌లిస్ట్ నుండి తొలగించి వారికే ఇవ్వాలని డిమాండ్ చేశారు. వేములవాడ రోడ్ వెడల్పు కార్యక్రమం మంచిదే అయినా, తవ్విన మట్టిని తొలగించకపోవడం వల్ల ప్రమాదాలు జరుగుతున్నాయని, వీధి దీపాల లేమితో మహిళలు ఇబ్బంది పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రాబోయే స్థానిక ఎన్నికల్లో సీపీఐ పార్టీ ఎంపీటీసీ, జెడ్పిటిసి, సర్పంచ్, వార్డ్ మెంబర్, కౌన్సిలర్ స్థానాల్లో పోటీ చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వేములవాడ పట్టణ సిపిఐ కార్యదర్శి ఎల్ల దేవరాజు నాయకులు గాజుల పోశెట్టి, కోరేపు క్రాంతి, కోరేపు శ్రీను, పెంట శ్రీను, తాటికొండ ఎల్లయ్య, పెంట లింగం, విక్రమ్ తదితర సీపీఐ నాయకులు పాల్గొన్నారు.

## మిత్రురాలు కుటుంబానికి అండగా నిలిచిన పూర్వ విద్యార్థులు

రుద్రంగి ప్రభాతవార్త:



రుద్రంగి మండల కేంద్రానికి చెందిన దాసరి భూమేష్ (38)అనే యువకుడు గత 30 రోజుల క్రితం గుండెపోటుతో మృతి చెందాడు. మృతుడు భూమేష్ కు భార్య ఇద్దరు చిన్న పిల్లలు ఉన్నారు. కుటుంబ పెద్దను కోల్పోవడంతోవారు ఆర్థికంగా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. భూమేష్ ది నిరుపేద కుటుంబం కావడం, ఇంటి పెద్ద దిక్కును కోల్పోవడంతో అతని కుటుంబం దిక్కుతోచని స్థితిలోకి వెళ్ళిపోయింది. ఈ విషయం తెలుసు కున్న 2007-2008 పదోతరగతి బ్యాచ్ పూర్వ విద్యార్థులు భూమేష్ కుటుంబానికి 52000/- ఫిక్స్ డిపాజిట్ బాండ్ పేపర్, 5000/-నగదు నిత్యావసర సరుకులు అందజేశారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు మాట్లాడుతూ. మా స్నేహితురాలు అయిన దాసరి శ్రీవాణికి మునుముందు ఏ ఆపద వచ్చిన ఆదుకుంటామని భరోసా ఇవ్వడం జరిగినది. దాతలు ముందుకు వచ్చి భూమేష్ కుటుంబానికి అండగా నిలవాలని కోరారు. ఈ కార్యక్రమంలో గాజుల శ్రీకాంత్, నరిగే విజయ్ కుమార్, పడాల నరేష్, ఆకుల మల్లేష్, ఆకుల మహేష్, సిరిపురం శ్రీకాంత్, అల్వాల ప్రవీణ్, సింగారపు నవీన్, ఆకుల రాజు, పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రశ్నించే గొంతులను నొక్కేస్తున్న కాంగ్రెస్ నాయకులు

### -రైతును రాజును చేసిన పార్టీ బిఆర్ఎస్
### -బీఆర్ఎస్ నాయకులు ఆరోపిస్తు ప్రెస్ మీట్

రుద్రంగి ప్రభాత వార్త:



ప్రశ్నించే గొంతులను నొక్కేస్తున్న కాంగ్రెస్ నాయకులు. రైతును రాజును చేసిన పార్టీ బిఆర్ఎస్, పార్టీ మండల అధ్యక్షుడు దెగావత్ తిరుపతి ఆధ్వర్యంలో ప్రెస్ మీట్. యూరియా బస్తాలు మాకు అందడం లేదంటూ రైతులు మీడియా ముఖంగా ఖండిస్తే.. రైతులను, వార్త కవర్ చేసిన మీడియా ప్రతినిధుల గొంతు నొక్కేస్తున్నారని బీఆర్ఎస్ పార్టీ నాయకులు విమర్శించారు. ఈ సందర్భముగా రుద్రంగి మండలకేంద్రంలో బీఆర్ఎస్ నాయకులు మీడియా సమావేశం నిర్వహించారు. వారు మాట్లాడుతూ.. కాంగ్రెస్ నాయకులు వారి నాయకుని మెప్పుకోసమే పనిచేస్తున్నారని, యూరియా అందుబాటులో ఉంటే రాత్రి వరకు రైతులు ఎందుకు పడిగాపులు కాస్తున్నారో చెప్పాలని డిమాండ్ చేసారు. అపెరల్ పార్క్ లోని గోదాంలో యూరియా నిలువ ఉందని కాంగ్రెస్ నాయకులు అనడం విడ్డూరంగా ఉందని, అక్కడ ఉంటే ఏమి లాభమని, రైతులకు అందుబాటులో లేని యూరియా ఎక్కడ ఉంటే ఏందని, కేవలం రైతులను ఇబ్బంది పాలు చేయడమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యమని అన్నారు. ప్రజాపాలన అని చెప్పుకునే అర్హత కాంగ్రెస్ నాయకులకు లేదన్నారు. కేసీఆర్ ప్రభుత్వం ఉన్నపుడు ఫోన్ చేస్తే యూరియా బస్తాలు ఇంటికాడ వేసేవారని అన్న మహిళా రైతు మాటలు వాస్తవమని, ఇది జీర్ణించుకోని కాంగ్రెస్ నాయకులు ఆ మహిళా రైతును బెదిరించి వారికి అనుకూలంగా మట్లాడించుకున్నది వాస్తవం కాదా అని నిలదీసారు. కాంగ్రెస్ పార్టీ ఓ నియంతల వ్యవహరిస్తుందని మండిపడ్డారు. ఇప్పటికైన రైతులకు అవసరమైన యూరియాను సకాలంలో అందించాలని డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమంలో గ్రామశాఖ అధ్యక్షుడు దయ్యాల కమలాకర్, నాయకులు గంగం మహేష్, చెప్యాల గణేష్, మంచే రాజేశం, కంటే రెడ్డి, కాదాసు లక్ష్మన్, ఉప్పులూటి గణేష్, గెంటె ప్రశాంత్, నాగులపెల్లి రవీందర్, అల్లూరి గంగారెడ్డి, ఎల్లాల గంగారెడ్డి, దయ్యాల పెద్దులు, సింగారపు గంగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## నాంపల్లి లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో అనువంశిక అర్చక కుటుంబాల ప్రత్యేక పూజలు

వేములవాడ రూరల్ ప్రభాతవార్త:



శ్రావణ మాసం సందర్భంగా నాంపల్లి లక్ష్మీ నరసింహస్వామి ఆలయంలో వేములవాడ అను వంశిక అర్చక కుటుంబాల మహిళలు, గొప్పన్నగారి మాధవి ఆధ్వర్యంలో ప్రత్యేక పూజల తో పాటుగా భజన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి శ్రావణ మాసంలో వేములవాడ అనువంశిక అర్చక కుటుంబాల తో ఇలాంటి కార్యక్రమాలను చేపడు తున్నట్లు మాధవి తెలిపారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున మహిళలు పాల్గొన్నారు.

## నిరుపేద కుటుంబానికి అండగా నిలిచిన ప్రభుత్వ విప్

### - గూడు లేని ఆ కుటుంబానికి ఇందిరమ్మ ఇళ్లు మంజూరికి హామీ

వేములవాడ, ప్రభాతవార్త.



నిరుపేద కుటుంబానికి వేములవాడ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అండగా నిలిచారు. వేములవాడ పట్టణంలోని 17వ వార్డుకు చెందిన పల్లపు శారద పూరి గుడిసెలో నివసిస్తుండగా, ఆదివారం రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ వారి ఇంటికి వెళ్లి గుడిసెను పరిశీలించారు. గూడు లేని ఆ కుటుంబానికి ఇందిరమ్మ ఇళ్లు మంజూరికి హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆ నిరుపేద కుటుంబం మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వంలో ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ కృషితో వారం రోజుల్లోనే రేషన్ కార్డులు ఇప్పించడం జరిగిందని, కాగా త్వరలోపు తమకు ఇందిరమ్మ ఇళ్లు ఇప్పిస్తానని ప్రభుత్వ విప్ హామీ ఇచ్చారని, పల్లపు శారద కుటుంబం ఆనందం వ్యక్తం చేసింది.

## సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహావిష్కరణ ఆహ్వాన పత్రిక అందజేసిన గౌడ సంఘం నాయకులు

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



జగిత్యాల జిల్లా బి ఆర్ యస్ పార్టీ అధ్యక్షులు కల్వకుంట్ల విద్యాసాగర్ రావు , మాజీ జడ్పీ ఛైర్పర్సన్ దావ వసంత సురేష్ గార్లకు శ్రీ శ్రీ శ్రీ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ మహారాజ్ విగ్రహ ఆవిష్కరణ మహోత్సవ ఆహ్వాన పత్రికను అందజేసిన కటికవాడ గౌడ సంఘం అధ్యక్షులు కొత్తకొండ గంగాధర్ గౌడ్, గీత పారిశ్రామిక సంఘం అధ్యక్షులు పంజల తిరుపతి గౌడ్, ఉపాధ్యక్షులు గొల్లపెల్లి ప్రసాద్ గౌడ్, గంగాధర్గౌడ్, నాగరాజు గౌడ్, శ్రీకాంత్ గౌడ్ మరియు జవ్వాజి ఆది రెడ్డి, కల్లూరి హరీష్ తదితరులు ఉన్నారు.

## తిమ్మంపేట పోచమ్మ బోనాలు

*దుగ్గొండి, ఆగస్టు 10, ప్రభాతవార్త*

మండలంలోని తిమ్మంపేట గ్రామంలో ఆదివారం పోచమ్మ బోనాలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సంవత్సరం వనలు బాగా కురిసి పాడిపంటలు బాగా పండాలని దేవున్ని వేడుకున్నారు.

## అగ్రహారం పాలిటెక్నిక్ కళాశాలలో స్పాట్ అడ్మిషన్స్

వేములవాడ రూరల్ ప్రభాతవార్త:

అగ్రహారం పాలిటెక్నిక్ కళాశాలలో స్పాట్ అడ్మిషన్ ద్వారా ప్రవేశం పొందుటకు ఈనెల 11 సోమవారం చివరి అవకాశం కల్పిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ ఒక ప్రకటనలో తెలిపారుకళాశాలలో డిప్లమా ( సివిల్ ఇంజనీరింగ్ ) డిప్లమా (మెకానికల్ ఇంజనీరింగ్ ) మరియు డిప్లమా టెక్స్టైల్ టెక్నాలజీ (ఫ్యాషన్ టెక్నాలజీ స్పెషలైజేషన్ తో) లో కొన్ని సీట్లు అందుబాటులో ఉన్నాయని ఈ అవకాశాన్ని ఆసక్తి గల విద్యార్థులు ఉపయోగించుకోగలరని కళాశాల ప్రిన్సిపాల్ కోరారు. అడ్మిషన్ పొందుటకు అన్ని ఒరిజినల్ సర్టిఫికెట్లు మరియు 6000 ఫీజుతీసుకొని సోమవారం సాయంత్రం నాలుగు గంటల లోపుకళాశాలలో సంప్రదించాలని, మరిన్ని వివరములకు ఫోన్ నెంబర్ 9912342024 లో తెలుసుకోవచ్చని తెలిపారు.

## ప్రమాదవశాత్తు ఆసుపత్రి భవనంపై నుండి పడి వ్యక్తి మృతి

*మహబూబాబాద్ టౌన్,ఆగస్టు10,ప్రభాతవార్త:*



ఆసుపత్రి భవనం పై నుండి ప్రమాదవశాత్తు కిందపడి వ్యక్తి మృతిచెందిన సంఘటన ఆదివారం మహబూబాబాద్ జిల్లా ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో చోటుచేసుకుంది. ఎస్సై శివ తెలిపిన వివరాల ప్రకారం ఇనుగుర్తి మండలం చిన్ననాగారం గ్రామానికి చెందిన నాయిని చిన్న అయిలయ్య(60) ఈ నెల 7న జ్వరంతో మహబూబాబాద్ ప్రభుత్వ జనరల్ ఆసుపత్రికి తన బార్య యాదమ్మ, చెల్లెలు కోమలతతో కలసి వచ్చాడు. డాక్టర్లు చికిత్స అందిస్తున్న క్రమంలో అతడు గతంలోనే మందుకు బానిసై ఉండడంతో ఇంటికి ఎప్పుడు వెళ్లాలా అని చూస్తూఉండేవాడు. ఈ క్రమంలో ఆదివారం తెల్లవారుజామున మూడు గంటల సమయంలో తన బార్య పక్కన పడుకొని ఉండడంతో ఇదే అదునుగా బావించి ఇంటికి వెళ్లాలనే ఉద్దేశ్యంతో ఆసుపత్రి నుండి బయటకు వచ్చే క్రమంలో ప్రమాదవశాత్తు ఆసుపత్రిలోని ఆక్సిజన్ గది పక్కన ఉన్న తలుపులు తీసి అదే దారి అనుకొని ముందుకు రావడంతో కిందపడి మరణించాడు. మృతునికి ముగ్గురు పిల్లలు ఉన్నారు. మృతుని బార్య నాయిని యాదమ్మ ఇచ్చిన ధరఖాస్తు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై శివ తెలిపారు.

## కోరిన కోర్కెలు తీర్చే తల్లి ముత్యాలమ్మ

### -ఘనంగా బోనాల పండుగ

### -పెద్దఎత్తున బోనాలు చెల్లించిన మహిళలు

*మహబూబాబాద్ ప్రతినిధి,ప్రభాతవార్త:*



మహబూబాబాద్ మున్సిపాలిటి పరిధిలో ప్రజలు బోనాల పండుగను ఘనంగా నిర్వహించుకున్నారు. పట్టణంలోని కోర్టు సెంటర్ వద్ద ఉన్న ముత్యాలమ్మ ఆలయం, శిఖార్ఖానగడ్డ వద్ద ఉన్న ముత్యాలమ్మ ఆలయాల్లో భక్తులు పొటెత్తారు. శ్రావణమాసంలో చివరి ఆదివారం కావడంతో ముత్యాలమ్మ ఆలయాల్లో భక్తులు పెద్దఎత్తున కిక్కిరిసారు. కోరిన కోర్కెలు తీర్చే తల్లి ముత్మాలమ్మ తల్లి అని భక్తుల ప్రగాఢ నమ్మకం. మహిళలు ఉదయాన్నే తలంటు స్నానాలు ఆచరించి మట్టికుండలో బోనం తయారుచేసి బోనం కుండను వేప ఆకులతో అలంకరించి చుట్టూ బొట్లు పెట్టి అందంగా తయారుచేశారు. బోనాలను ఎత్తుకొని డప్పుచప్పుళ్ల మద్య ఆటపాటలతో ఊరేగింపుగా సమీపంలోని ముత్యాలమ్మ ఆలయానికి చేరుకొని బోనం చెల్లించుకున్నారు. శివసత్తుల నృత్యాలు ఆకట్టుకున్నాయి. పెద్దఎత్తున భక్తులు తరలిరావడంతో ఆలయాల నిర్వహకులు తగిన ఏర్పాట్లు చేశారు. కోళ్లను, యాటపోతులతో మొక్కులను చెల్లించుకున్నారు. చివరి ఆదివారం కావడంతో మున్సిపాలిటి కేంద్రంలో పండుగవాతావరణం సంతరించుకుంది.

## బయ్యారంలో ఘనంగా ముత్యాలమ్మ బోనాలు

*బయ్యారం,ఆగస్టు10,ప్రభాతవార్త:*



బయ్యారంలో ముత్మాలమ్మతల్లి బోనాల పండుగను ఘనంగా జరుపుకున్నారు. మండలంలోని బయ్యారం, రంగాపురం, కొత్తపేట, వెంకట్రాంపురం గ్రామపంచాయతీలో ఆయా గ్రామాల ముత్మాలమ్మ ఆలయాల్లో బోనాలను చెల్లించుకున్నారు. ముందుగా కుమ్మరి, వడ్ల వారి బోనాలు చెల్లించగా తర్వాత మిగిలిన వారి బోనాలు చెల్లించుకున్నారు. తమ ఇష్టదైవమైన ముత్యాలమ్మతల్లి కోరిన కోర్కెలు తీర్చే కొంగుబంగారంగా కొలుచుకుంటారు. మహిళలు ఎద్దఎత్తున ముత్మాలమ్మ తల్లి ఆలయాలకు చరుకొని తమ వెంట తెచ్చిన పసుపు,కుంకుమ, చీర,సారేలతో తల్లికి మొక్కులు చెల్లించారు. గ్రామదేవత ఆలయాల చుట్టూ ఎడ్లబండ్లు, ట్రాక్టర్లతో ప్రదక్షిణలు జరిపారు. ఈ యెడాది ప్రజలందరు ఆయురారోగ్యాలతో చల్లగా ఉండి పాడిపంటలు సంమృద్ధిగా పండాలని తల్లిని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల ముత్మాలమ్మ గ్రామ కమిటీ నిర్వహకులు వేడుకలను ఘనంగా నిర్వహించారు.

## ప్రకృతిని కొలిచే పండుగ తీజ్

### -ఘనంగా తీజ్ వేడుకలు

### -సేవాలాల్ సేన రాష్ట్ర వర్కింగ్ ప్రసిడెంట్ వెంకన్ననాయక్

*మహబూబాబాద్ అగ్రికల్చర్,ప్రభాతవార్త:*



మహబూబాబాద్ జిల్లా కురవి మండలం బాల్యతండాలో తీజ్ పండుగను ఆదివారం ఘనంగా నిర్వహించుకున్నారు. గత తొమ్మిది రోజుల క్రితం నాటిన గొదుమలు చల్లగా అవి పైరుగా పెరుగడంతో వాటిని బుట్టలల్లో పేర్చి సమీప చెరువుల్లో నిమజ్జనం చేశారు. అనంతరం జగదాంబమాతకు యాటపోతును బలిచ్చి సేవాలాల్ మహారాజ్కు బోగ్బండారో కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సేవాలాల్ సేన రాష్ట్ర వర్కింగ్ ప్రసిడెంట్ వెంకన్న నాయక్ మాట్లాడుతూ ప్రకృతిని కొలిచే పవిత్ర పండుగ తీజ్ పండుగని అన్నారు. ఈ పండుగను జాతీయ పండుగగా గుర్తించాలని కోరారు. పెళ్లికాని యువతులు వారికి మంచి భర్త రావాలని ఈ వేడుకలను నిర్వహించుకుంటారు. పాడిపంటలు సంమృద్ధిగా ఉండాలని, ప్రజలందరూ సుఖసంతోషాలతో ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని కోరుకున్నారు. ఈ పండుగకు ప్రభుత్వం ప్రత్యేక నిధులను విడుదల చేయాలని, గిరిజనుల ఆరాద్య దైవం అయిన తీజ్ పండుగరోజు ప్రభుత్వం సెలవుదినంగా ప్రకటించాలని కోరారు. డోర్నకల్ నియోజకవర్గ ఇంచార్జ్ భూక్య నరేష్నాయక్, రాందాస్నాయక్, ధర్మనాయక్, వెంకట్నాయక్, యువతులు, తండావాసులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఆసుపత్రి సమస్యలపై ఎమ్మెల్యేకు వినతి

*గార్ల,ఆగస్టు10,ప్రభాతవార్త:*



ప్రభుత్వ వైద్యశాలలో అదనపు వైద్యులు, సిబ్బందిని నియమించాలని సిపిఎం ఆధ్వర్యంలో ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్యకు ఆదివారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు కందునూరి శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రిలో పూర్తిస్థాయిలో వైద్యులు, సిబ్బంది లేక ప్రజలు ప్రైవేట్ ఆసుపత్రులను ఆశ్రయించి ఆర్థికంగా నష్టపోతున్నారన్నారు. మహిళా వైద్యురాలిని నియమించాలని, పోస్టుమార్టం గదిని, ఆక్సిజన్ ప్లాంట్ను, జనరేటర్ను ఏర్పాటు చేయాలన్నారు. వెంటనే స్పందించిన ఎమ్మెల్యే ఆసుపత్రి సమస్యల పరిష్కారానికై కృషిచేస్తానని హామి ఇచ్చారు. వినతిపత్రం ఇచ్చిన వారిలో అలువాల సత్యవతి, మల్లెల నాగమణి, చింత మౌనిక, ఎస్.నాగరాజు ఉన్నారు.

## బోనమెత్తిన పల్లెలు

*అశ్వాపురం (ప్రభాత వార్త)*

అశ్వాపురం మండలంలోని పలు గ్రామాలలో పాడిపంటలు సమృద్ధిగా పండాలని గ్రామ ప్రజలు అష్టైశ్వర్యాలు సుఖ సంతోషాలు ఆయురారోగ్యాలతో ఉండాలని , వర్షాలు సమృద్ధిగా కురవాలని కోరుకుంటూ అశ్వాపురం మండలం లోని పలు గ్రామాలలో ముత్యాలమ్మ అమ్మవారికి రంగ రంగ వైభవంగా అత్యంత ఘనంగా బోనాలు సమర్పించారు. గ్రామంలోని మహిళా భక్తులు,రైతులు,వ్యవసాయ కూలీలు మేళతాళాలతో ముత్యాలమ్మ తల్లి ఆలయం వద్దకు వెళ్లి బోనం ప్రసాదం నైవేద్యంగా పెట్టి కోళ్లు మేకలతో మొక్కలు చెల్లించుకున్నారు. ప్రతి ఏడాది గ్రామాలలో ప్రతి ఇంటికి అన్నీ కాపాడే ఇంటి దేవత ఊరి పొలిమెరలో ఉంటూ గ్రామాన్ని కాపాడే ముత్యాలమ్మ అమ్మవారిని శ్రావణమాసంలో సొంత కూతురు ఇంటికి వచ్చినప్పుడు ప్రేమగా భోజనం పెట్టినట్లు అమ్మవారికి ప్రీతికరమైన బోన ఉండి ప్రసాదం తో పాటు చీరసారలు సమర్పిస్తారు ఒక కుటుంబం తమ కుమార్తె తమ ఇంటికి తిరిగి వస్తే ఎంత ప్రేమగా స్వాగతిస్తారో ఆ విధంగా అదేవిధంగా భక్తులు అమ్మవారికి ఆప్యాయత అనురాగాలతో సంప్రదాయ పద్ధతిలో బోనాలు సమర్పించారు. ఈ కార్యక్రమాలకు గ్రామ పెద్దలు ఆయా గ్రామాల్లో నేతృత్వం వహించారు.

## బోదకాలు వ్యాది నివారణ ప్రభుత్వ లక్ష్యం

### -ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య

*గార్ల,ఆగస్టు10,ప్రభాతవార్త:*

బోదకాలు వ్యాది నిర్మూలనే ప్రభుత్వ లక్ష్యమని ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య అన్నారు. ఆదివారం మండలకేంద్రంలోని ఆర్టీసీ బస్టాండ్ ప్రాంగాణంలో బోదకాలు నివారణ కార్యక్రమాన్ని జిల్లా వైద్యఆరోగ్యశాఖ అధికారి రవిరాథోడ్తో కలసి ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ ఫైలేరియా(బోదకాలు)వ్యాది నిర్మూలన కోసం రెండు సంవత్సరాలు పైబడిన ప్రతి ఒక్కరికి మాత్రలు పంపిణీ చేస్తున్నామన్నారు. ప్రతి ఒక్కరు తమ ఇంటి చుట్టూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. అంటువ్యాదులపై ప్రజలకు అవగాహన కల్పించాలని వైద్యసిబ్బందికి సూచించారు. దోమల ద్వారా సోకే వ్యాదుల నివారణకు స్వయంగా ఎమ్మెల్యే చేతుల మీదుగా మాత్రలు అందించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటి డియంహెచ్వో ప్రమీల, డిసిహెచ్ చింత రమేష్, డిపివో హరిప్రసాద్, ఎంపిడివో మంగమ్మ, సూపరింటెండెంట్ శ్రీధర్గౌడ్, వైద్యాధికారి రాజ్కుమార్ జాదవ్, సుధీర్రెడ్డి, రాంబాబు, దుర్గాప్రసాద్, ఝాన్సీలక్ష్మిబాయి, వెంకట్లాల్, ఆయా పార్టీల నాయకులు రామారావు, శ్రీనివాస్, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## సీజనల్ వ్యాధులపై అవగాహన

*నడిగూడెం, ఆగస్టు 10 ప్రభాతవార్త;*

వర్షాలు కురుస్తుండడంతో మండలంలోని వివిధ గ్రామాలలో త్రిపురవరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో వైద్య సిబ్బంది సీజనల్ వ్యాధులపై అవగాహన కలిగిస్తున్నారు. పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని సూచిస్తున్నారు. విద్యాసంస్థల్లో, రెసిడెన్షియల్ పాఠశాలల్లో సమావేశాలు నిర్వహించి ఉపాధ్యాయులకు, విద్యార్థులకు పలు సూచనలు ఇస్తున్నారు. ఆరోగ్య విషయంలో జాగ్రత్త తీసుకోవాలని సీజనల్ వ్యాధులు ప్రబలుతున్నందున నివారణ చర్యలను వివరించారు. మురుగునీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలని గుంటలో నీరు ఉంటే తొలగించి పరిసరాలను శుభ్రపరుచుకోవాలని సూచిస్తున్నారు. దోమలు వ్యాప్తి చెందకుండా చూసుకోవాలని దోమ కాటుకు జ్వరాలు వచ్చే అవకాశం ఉన్నందున జాగ్రత్త పడాలని వైద్యాధికారులు, సిబ్బంది పేర్కొన్నారు. గ్రామాల్లో వైద్య శిబిరాలను నిర్వహిస్తున్నారు. శిబిరాల ద్వారా పలు సూచనలు సలహాలు ఇస్తున్నారు. మురుగు కాలువల్లో బ్లీచింగ్ పౌడర్ చల్లే విధంగా గ్రామపంచాయతీ సిబ్బందిని ఆదేశించారు. ప్రత్యేక అధికారులు, పంచాయతీ కార్యదర్శులు మురుగునీరు నిల్వ ఉండకుండా చర్యలు చేపట్టారు. వర్షాలకు బావుల్లో, బోర్లలో కొత్తనీరు చేరడంతో బ్లీచింగ్ పౌడర్ చల్లుతున్నారు. అదేవిధంగా గ్రామాల్లో మంచినీటి ట్యాంకుల్లో కూడా బ్లీచింగ్ పౌడర్ చల్లి నీరు కలుషితం కాకుండా చర్యలు తీసుకుంటున్నారు. సీజనల్ వ్యాధులపై అవగాహన కల్పిస్తూ ప్రజలను చైతన్య పరుస్తున్నారు.

## రేషన్ కార్డు అంటే ఆహారభద్రతే కాదు

*ఇనుగుర్తి ఆగస్టు 10,ప్రభాతవార్త*

పేదలకు కడుపునిండా అన్నం పెట్టాలని గొప్ప సంకల్పంతో ప్రజా ప్రభుత్వం నూతన రేషన్ కార్డులు పంపిణీ చేపట్టిందని రేషన్ కార్డు అంటే ఆహార భద్రత మాత్రమే కాదని అది పేదవాడి ఆత్మగౌరవమని మండల పార్టీ అధ్యక్షులు కూరేల్లి సతీష్ అన్నారు మండలంలోని లక్షీ మ్మపురం గ్రామంలో మహబూబాబాద్ శాసనసభ్యులు భూక్య మురళి నాయక్ ఆదేశాల మేరకు గ్రామ పార్టీ అధ్యక్షులు ముదిరెడ్డి శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన నూతన రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై లబ్ధిదారులకు రేషన్ కార్డులు అందజేశారు ఈ సందర్భంగా కూరెళ్ళి సతీష్ మాట్లాడుతూ టీఆర్ఎస్ పదేళ్ల పాలనలో ఒక్కటి కూడా కొత్త రేషన్ కార్డు ఇవ్వలేదని ఉన్న రేషన్ కార్డులను తొలగించి పేదలను ఇబ్బందులకు గురి చేశారని ఆవేదన వ్యక్తం చేశారు అర్హత కలిగి ఉండి ఇంకా రేషన్ కార్డులు రాని వారు ఎవరైనా ఉన్నా రేషన్ కార్డులలో మార్పులు చేర్పులు చేసుకోవాలన్న తాసిల్దార్ కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవాలని రేషన్ కార్డులు అనేది నిరంతర ప్రక్రియ అని సన్న బియ్యం పంపిణీ తో రాష్ట్రంలో సరికొత్త అధ్యాయానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాంది పలికారని కొనియాడా ఈ కార్యక్రమంలో డీలర్ ఉప్పలమ్మ గ్రామ కాంగ్రెస్ సీనియర్ నాయకులు మహిళలు ప్రజలు కాంగ్రెస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ సంస్కృతికి ప్రతీక బోనాలు

*అనంతగిరి ఆగస్టు 10 ప్రభాత వార్త:*

తెలంగాణ జీవన విధానం,సంస్కృతి సాంప్రదాయాలకు బోనాలు ప్రతీకగా నిలుస్తాయని ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి అన్నారు. ఆదివారం మండల పరిధిలోని చనుపల్లి గ్రామంలో ఘనంగా నిర్వహించిన బోనాల ఉత్సవాలకు ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రజలు సుఖసంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని ఖాంక్షి చారు. మండల ప్రజలందరికీ బోనాల పండుగ శుభాకాంక్షలు తెలిపారు. తెలంగాణ సంస్కృతి బోనాల ఉత్సవ వైభవాన్ని నేటి తరానికి తెలియజేయాల్సిన అవసరం ఉందన్నారు.


# గొల్లపల్లిలో వెలుగుచూసిన దొంగ ఓట్లు

**-తహాశీల్దార్,ఎలక్షన్ కమీషన్‌కు ఫిర్యాదు**


**-అధిక సంఖ్యలో స్థానికేతరుల ఓట్ల నమోదు**

**-దొంగ ఓట్లతో నాయకుల భవితవ్యం,గ్రామ అభివృద్ధిపై ప్రభావం**

గొల్లపల్లి, ప్రభాతవార్త :


677
IOF0112151

1120 | 3
XLH2649986
ఓటరు పేరు : శైలత కొక్కు
భర్త పేరు: మల్లేశ కొక్కు
ఇంటి సంఖ్య : 8-150/3
వయస్సు : 29 లింగము : స్త్రీలు


1128 | 1
XLH2657062
ఓటరు పేరు : రాకేష్ చిర్ర
తండ్రి పేరు: లచయ్య చిర్ర
ఇంటి సంఖ్య : 6-16
వయస్సు : 30 లింగము : పురుషులు

1115 | 1
XLH2649531

ప్రజాస్వామ్యంలో నేతల రాతలు మార్చేదీ ప్రజల భవిష్యత్తును,గ్రామాల అభివృద్ధిని నిర్ణయించేది ఓటే.అలాంటి ఓటును కొంతమంది దొంగ ఓట్లు నమోదు చేసుకున్న ఘటన గొల్లపల్లి మండల కేంద్రంలో వెలుగు చూసింది.దిన దినాభివృద్ధి చెందుతున్న గొల్లపల్లి లో దొంగ నమోదు వెలుగుచూడటంతో గ్రామస్తులు ఆందోళన చెందుతున్నారు.కొద్దిరోజులలో రానున్న స్థానిక సంస్థల ఎన్నికలు నోటిఫికేషన్ వస్తుందని రాష్ట్ర ప్రభుత్వం నుండి సమాచార మాధ్యమాల ద్వారా ఊహాగానాలు వెలువడుతుండటంతో గ్రామాలను అభివృద్ధి చేయాలని ఉత్సాహవంతులైన నాయకులు, అభివృద్ధికి పాటుపడే నాయకులను ఎన్నుకోవాలని ప్రజలు ఎన్నికలకు సమాయత్త మవుతున్న వేళ గొల్లపల్లి మండల కేంద్రంలో వెలుగుచూసిన దొంగ ఓట్లతో నాయకులు,ప్రజలు ఆందోళన చెందుతున్నారు. స్థానికులు కాకుండా స్థానికేతరులు గ్రామంలో ఎలాంటి నివాసం లేకున్నా ఓట్లు నమోదు చేసుకున్నారు.18 సంవత్సరాలు నిండినవారు ఓటు నమోదు చేసుకోవాలని ఎన్నికల సంఘం తెలపడంతో ఆన్లైన్ ద్వారా, ఆఫ్లైన్ ద్వారా కొంతమంది ఓట్లు నమోదు చేసుకున్నారు. తాజాగా వచ్చిన ఓటర్ లిస్టులో గ్రామంలో గ్రామస్తులు నివ్వాస ఉంటున్న వారు కాకుండా స్థానికేతరుల ఓట్లు గొల్లపల్లి లో నమోదు కావటంతో అసలైన ఓటర్లు ఆందోళన చెందుతున్నారు.616 లో చిర్ర దిలీప్ కుటుంబ సభ్యులు నివాసం ఉంటున్నారు. అదే నెంబర్ పై చిర్ర రాకేష్, చిర్ర సుస్మిత ఓట్లు నమోదు చేసుకున్నారు. వారు స్థానికంగా నివాసం ఉండకపోవడం అలాంటి వ్యక్తులు గొల్లపల్లిలో లేకపోవడంతో అట్టి ఓట్లను తొలగించాలని చిర్ర దిలీప్ తహసిల్దార్, ఎలక్షన్ కమిషన్ ఫిర్యాదు చేశాడు.స్థానికంగా నమోదైన కొన్ని ఇంటి నెంబర్లపై ప్రభాతవార్త వెళ్లి స్వయంగా పరిశీలించగా అట్టి నెంబర్ లపై అటువంటి వ్యక్తులు ఎవరు లేరని సదరు ఇంటి యజమానులు తెలిపారు.ఒకే వ్యక్తి పేరుతో రెండు ఓట్లు కొక్కు శ్రీలత భర్త మల్లేష్ ఇంటి నెంబర్ 315/ఏ,8150/3 లలో రెండు ఓట్లు నమోదయ్యాయి.ఓ వ్యక్తి ఇంటి నెంబర్ వద్ద పోలీస్ స్టేషన్ పేరుతో ఓటు నమోదు చేసుకోవడం గమనార్హం అట్టి ఓటును ఆమోదించడంలో అధికారులు ఏ మేరకు విధులు నిర్వహిస్తున్నారు తేటతెల్లమవుతుంది. రానున్న స్థానిక ఎన్నికలలో స్థానికంగా ఉండని స్థానికేతరుల దొంగ ఓట్ల వల్ల నాయకుల గెలుపోటములు, గ్రామ అభివృద్ధి పై ప్రభావం చూపే అవకాశం ఉంది స్థానికంగా నివాసం ఉండని వారి ఓట్లను తొలగించకపోవడం దొంగ ఓట్లు నమోదు నమోదు లో నాయకుల ప్రోత్సాహం తోనే జరిగినట్లు స్థానికులు అనుకుంటున్నారు.ఉన్నతాధికారులు స్పందించి క్షేత్రస్థాయిలో పరిశీలన చేసి దొంగ ఓట్లు నమోదు చేసుకున్న ఆమోదించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుని దొంగ ఓట్లను తొలగించాలని గ్రామస్తులు కోరుతున్నారు.

## సౌదీ జైల్లో వెంగాళాయిపేట వాసితన తండ్రిని జైలు నుంచి విడిపించాలి

పెగడపల్లి, ప్రభాతవార్త:



జగిత్యాల జిల్లా పెగడపల్లి మండలం వెంగళాయిపేట గ్రామానికి చెందిన పబ్బతి ప్రశాంత్ (41) గత ఎనిమిది నెలలుగా సౌదీ అరేబియా లోని రియాద్ జైల్లో ఉన్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. వారు తెలిపిన వివరాల ప్రకారంముంబయి లోని ఒక రిక్రూటింగ్ ఏజెన్సీ ద్వారా ప్రశాంత్ జూన్ 2022 లో కూలీగా పని చేయడానికి రియాద్ కు వెళ్లాడన్నారు. సరైన పని, జీతం లేకపోవడంతో నెల రోజులకే కంపెనీ నుండి బయటకు వెళ్ళిపోయి ఖిఖల్లివెల్లిఖ గా మారి వేరే చోట పనికి కుదిరాడు. ఇతనికి గతంలో ఖతార్, కువైట్ దేశాలలో పనిచేసిన అనుభవం ఉండడంతో బయట పని చేసుకుంటున్న సందర్భంలోప్రశాంత్ నాటు సారా మద్యం కేసులో అరెస్టు అయినట్లు అనధికార సమాచారం. సౌదీ చట్టాల ప్రకారం మద్యం తయారీ, విక్రయం, వినియోగం పూర్తిగా నిషేధం. జరిమానా, జైలు శిక్షతో పాటు దేశ బహిష్కరణ విధిస్తారు. గత ఎనిమిది నెలలుగా తన తండ్రి జైల్లో ఉండటం వలన ఆదాయం నిలిచిపోయి, ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నామని కుమారుడు సంజయ్ వాపోతున్నారు. ప్రశాంతను సౌదీ జైలు నుంచి విడిపించాలని కుటుంబ సభ్యులు కోరుతున్నా రు. జైల్లో ఉన్న వ్యక్తి ప్రశాంత్ ను విడిపించి ఇండియా దేశానికి తీసుకురావాలని ప్రవాసి మిత్ర లేబర్ యూనియన్‌రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, సయిండ్ల రాజిరెడ్డి ప్రభుత్వాన్ని కోరారు.

## వెంకటేశ్వర ఆసుపత్రిని ప్రారంభించిన ఎమ్మెల్యే

*నర్సంపేట, ఆగస్టు 10, ప్రభాతవార్త*

పట్టణంలోని నెక్కొండ రోడ్డులో వెంకటేశ్వర ఆసుపత్రిని స్థానిక ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రైవేటు ఆసుపత్రుల యాజమాన్యం నిరుపేదలను గుర్తించి వైద్య సౌకర్యాలు అందించాలన్నారు.

## బాధిత కుటుంబాలను పరామర్శించిన మాజీ మంత్రి కొప్పుల

గొల్లపల్లి, ప్రభాతవార్త :



గొల్లపల్లి మండలంలోని శ్రీరాములపల్లి, రాఘవపట్నం, తిరుమలాపూర్ (పిడి), గ్రామాలకు చెందిన యువకులు,ఇతరులు మృతి చెందగా వారి కుటుంబ సభ్యులను మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ ఆదివారం పరామర్శించారు. శ్రీరాములపల్లి కి చెందిన తునికి శ్రీనివాస్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతిచెందగా, రాఘవపట్నం కు చెందిన గరిగంటి అనిల్ రాఖీ పౌర్ణమి రోజు గుండెపోటుతో మృతిచెందగా, తిరుమలాపూర్ గ్రామానికి చెందిన బోయబోతు నరసయ్య, పబ్బ అన్వేష్ లు అనారోగ్యం ఇతర కారణాలతో మృతి చెందగా వారి కుటుంబ సభ్యులను స్థానిక నాయకులతో కలిసి మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ పరామర్శించి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. వారి వెంట బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు గోస్కుల జలందర్, మాజీ వైస్ ఎంపీపీ ఆవుల సత్యం,బి ఆర్ ఎస్ పార్టీ మండల కోఆర్డినేటర్ బోయపోతు గంగాధర్, మాజీ ఏ ఎం సి చైర్మన్ కాంపెల్లి హన్మాండ్లు, మాజీ సర్పంచ్ లు నేరెళ్ల గంగారెడ్డి, రాగం శంకరయ్య, ఎరవేణి రమేష్, కచ్చు కొమురయ్య, నాయకులు కోమల్ల జలందర్, సల్లూరి శోభన్ గౌడ్, బరిగేలా నరేష్, సిద్ధంకి మల్లారెడ్డి, మరియు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు..

# ధర్మపురి వార్త

## రైతు బీమాకు దరఖాస్తు చేసుకోండి

**-ఏవో కే.మహేష్**

ఎండపల్లి,ప్రభాతవార్త:



రైతు బీమాకు మండలంలోని రైతులు దరఖాస్తు చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి మహేష్ ఒక ప్రకటనలో తెలిపారు, రాష్ట్రంలో రైతు బీమాకు సంబంధించి 2025–26 బీమా సంవత్సరం ఈనెల 15 నుంచి ప్రారంభం కానుంది. అలాగే గత ఏడాది బీమా గడువు ఈ నెల 14 తో ముగియనుంది. మండలంలోని కొత్త పట్టాదారు,రైతులు ఈనెల 13వ తేదీలోగా రైతు బీమాకు దరఖాస్తు చేసుకోవాలని.అలాగే జూన్ 5 వరకు పట్టాపాసు పుస్తకం వచ్చిన రైతులు అలాగే అంతకు ముందు బీమా చేసుకోని రైతులు కూడ చేసుకోవాలని తెలిపారు. ఆధార్ కార్డు లో 18 సంవత్సరాల నుంచి 59 సంవత్సరాల వయసున్న రైతులు సంబంధిత దరఖాస్తు ఫారం,పట్టా పాస్ బుక్, రైతు ఆధార్ అలాగే నామినీ ఆధార్ జిరాక్స్ ప్రతులను వెంట తీసుకొని సంబంధిత వ్యవసాయ విస్తరణ అధికారులను(ఏ ఈ ఓ) సంప్రదించాలని పేర్కొన్నారు.

## స్వర్ణకార సంఘం అధ్యక్షుడిగా సింగరాజు ప్రసాద్

ధర్మపురి,ప్రభాతవార్త:



ధర్మపురి పట్టణ స్వర్ణకార సంఘం అధ్యక్షుడిగా సింహరాజు ప్రసాద్ గెలుపొందాడు.ధర్మపురి పట్టణ స్వర్ణకార సంఘం అధ్యక్షుడి నియామకం కోసం ఆదివారం ఎన్నికలు నిర్వహించారు.ఇట్టి ఎన్నికల్లో ప్రసాద్ తో పాటు చిన్నోజి ప్రభాకర్ పోటీల్లో పాల్గొనగా 26 ఓట్ల మెజార్టీతో ప్రసాద్ విజయం సాధించాడు. ఈ సందర్భంగా అతన్ని స్వర్ణకార సంఘం సభ్యులు అభినందిస్తూ సన్మానించారు.

## విశ్వ బ్రాహ్మణ సంఘం అధ్యక్షుడుగా గణేష్

గొల్లపల్లి, ప్రభాతవార్త :



గొల్లపల్లి పట్టణ విశ్వబ్రాహ్మణ గాయత్రి సంఘం అధ్యక్షుడిగా పొలకల రాజ గణేష్ ఎన్నికయ్యారు. హోరాహోరీగా సాగిన ఎన్నికల్లో విజేతగా పోలుకల రాజ గణేష్ విజయం సాధించారు. ప్రధాన కార్యదర్శి గా దేవరకొండ కరుణాకర్,సహాయ కార్యదర్శి తుమ్మనపెల్లి భూమేష్, ఉపాధ్యక్షులుగా ఎదులాపురం లక్ష్మణ చారి, సజ్జనపు అశోక్, మునిగంటి ఉమాశంకర్, కోశాధికారిగా ఎదులాపురం భాస్కర చారి, గౌరవ అధ్యక్షులు తాడూరి సత్యనారాయణ,శ్రీ కోటి భూమయ్య,కార్యవర్గ సభ్యులుగా మారుపాక రాజన్న ,గోపి, రాజేందర్ మల్లేశం ,నిరంజనా చారి ,సలహాదారులుగా తుమ్మనపెల్లి భూమయ్య, కట్ట సత్యనారాయణ లు నియామకయ్యారు. అధ్యక్షులు గా ఎన్నికైన పోలుకల రాజ గణేష్ తోపాటు నూతన కార్యవర్గాన్ని మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ అభినందించారు. వెంట విశ్వబ్రాహ్మణ సంఘం మండల అధ్యక్షుడు బలభక్తుల కిషన్ ఉన్నారు.

# నాటడం..నరకడం కోసమేనా..?

-ఆచరణకు నోచుకోని చెట్లను పంచే నినాదాలు

-హరితహారం, వన మహోత్సవాల పేరుతో నాటిన చెట్లను కొట్టేస్తున్న వైనం

-లక్షల కోట్లు వెచ్చించి నాటిన చెట్లు నరకడం కోసమేనా?

-విద్యుత్ వైర్ల కింద చెట్లను నాటడం నరకడం

-కొడిమ్యాల మండలంలో అధికారుల ఆధ్వర్యంలో జరుగుతున్న పరిస్థితి

కొడిమ్యాల, ప్రభాతవార్త:








తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టి అమలు చేస్తున్న వనమహోత్సవం కార్యక్రమంలో భాగంగా చెట్లను నాటడం పర్యావరణాన్ని రక్షి ంచడం, పచ్చని చెట్లు ప్రగతికి మెట్లు అంటూ మొక్కలు నాటాలనే దృఢ సంకల్పంతో ప్రత్యేక దృక్పథంతో లక్షల రూపాయలు వెచ్చించి మొక్కలు నాటితే క్షేత్ర స్థాయి అధికారుల నిరక్ష ్యంతో నాటిన మొక్కలు గొడ్డలి వేటుకు గురవుతున్న పరిస్థితి జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండలంలో నెలకొంది. గత బీఆర్ఎస్ పాలనలో హరితహారం పేరిట లక్షల కోట్ల రూపాయలు వెచ్చించి ఉపాధి హామీ ఇతర కూలీలతో మొక్కలు నాటి రక్షణ ఏర్పాటుచేసి నిరంతరం నీరు అందిస్తూ చెట్లు పెరిగే వరకు వాటిపై దృష్టి సారించిన విషయం తెలిసిందే..అదే కార్యక్రమంలో భాగంగా ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం కూడా వన మహోత్సవం కార్యక్రమాన్ని చేపట్టి చెట్లు నాటి పెంచుతున్న క్రమంలో క్షేత్రస్థాయిలో విద్యుత్ వైర్లకి ఆటంకం కలుగుతుందని కింద ఉన్న చెట్లను పంట పొలాలలో పంటకి నీడ వస్తుందని గట్లపై ఉన్న చెట్లను నరికి వేస్తున్నారు. అధికారులు నిర్దేశించిన లక్ష్యాన్ని పూర్తిచేసే క్రమంలో పంచాయతీ ఇతర సిబ్బంది కనీస అవగాహన లేకుండా కరెంటు తీగల కింద మొక్కలు నాటి ఆ చెట్లు పెరిగాక విద్యుత్ సరఫరాకు అడ్డుగా ఉన్నాయని వాటిని ఇష్టం వచ్చినట్లు నరికి వేయడం పరిపాటిగా మారింది. వృక్షో రక్షతి రక్షి తః..పచ్చని చెట్లు ప్రగతికి మెట్లు..అనే నినాదాలు పలకడానికి కానీ ఆచరణకు సాధ్యం కాదా...?అనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. మొక్క దశలో ఉన్నప్పుడు మేకలు, గేదెలు మేస్తే యజమానులకు 2000 రూపాయల జరిమానా విధించాలన్న ప్రభుత్వాధికారులు ప్రస్తుతం చెట్లను నరికేస్తే ఎలాంటి చర్యలు చేపట్టకపోవడం పలువురిలో ప్రశ్నగా మారుతుంది. ఇలా పంట పొలాలలో నీడ వస్తుందని గట్లపై ఉన్న చెట్లను నరికి వేయడం రోడ్లకి ఇరువైపులా అవగాహన లేకుండా చెట్లను నాటి పెరిగే సమయానికి నరికి వేయడం లక్షల కోట్ల రూపాయల అభివృద్ధి ఖర్చు వృధా అవుతుందని పలువురు విశ్లేషకులు విమర్శిస్తున్నారు. ఇలా మొక్కలు ఇష్టారీత్య ఎందుకు నాటడం అనే విమర్శలు ప్రజల్లో వెల్లువెతుతున్నాయి. ప్రస్తుత తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కోట్లాది రూపాయలు వన మహోత్సవం కార్యక్రమ అభివృద్ధికై వెచ్చిస్తుంటే మరోవైపు పెరిగిన చెట్లను నరికి ప్రభుత్వ ప్రజాధనాన్ని వృధా చేస్తున్నారని ప్రకృతి పరిశోధకులు ప్రశ్నిస్తున్నారు. చెట్లను కాపాడాలని కోరుకుంటూ వెంటనే క్షేత్రస్థాయిలో పరిశీలించి సంబంధిత బాధ్యులపై తగిన చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు కోరుతున్నారు.

# కాంగ్రెస్ ప్రజా పాలనలో గ్రామ గ్రామాన అభివృద్ధి

పెద్దపల్లి, ప్రభాతవార్త:

- ◆ గడప గడపకు సంక్షేమం
- ◆ మహిళలను కోటీశ్వరులను చేయడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యం
- ◆ ఇచ్చిన హామీలు నెరవేర్చుతున్నాం
- ◆ స్థానిక సంస్థల ఎన్నికల్లో ఆశీర్వదించండి
- ◆ పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణా రావు





గ్రామ గ్రామాన అభివృద్ధి... గడప గడపకు సంక్షేమమే లక్ష ్యంగా కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజా పాలన సాగుతుందని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణా రావు అన్నారు. పెద్దపల్లి మండలం అప్పన్నపేట, బొంపల్లి, మేరపల్లి గ్రామాల్లో ఆదివారం రూ.1 కోటి 10 లక్షల నిధులతో చేపట్టిన రోడ్లు, డ్రైనేజీలు, వివిధ అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే ఆదివారం శంకుస్థాపన చేశారు. అదేవిధంగా మహిళా సంఘ భవనం, అప్పన్నపేటలో కామన్ సర్వీస్ సెంటర్‌ను ప్రారంభించారు. ఆయా గ్రామాల్లో ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు ప్రొసీడిరగ్స్ అందజేసి, ఇళ్ల నిర్మాణాలకు ముగ్గులు పోశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయడమే లక్ష ్యంగా పనిచేస్తున్నట్టు చెప్పారు. పేదలకు ఇందిరమ్మ ఇండ్లు, కొత్తగా రేషన్ కార్డులు, మహిళలకు ఉచిత ఆర్టీసీ బస్సు ప్రయాణం, రైతులకు రూ. రెండు లక్షల రుణమాఫీ, రూ.5వందలకే గ్యాస్ సిలిండర్, రేషన్ కార్డు లబ్ధిదారులకు సన్న బియ్యం పంపిణీ, రాజీవ్ ఆరోగ్యశ్రీ ద్వారా వైద్య సదుపాయానికి రూ. 10 లక్షల పెంపు, కటింగులు లేకుండా వడ్ల కొనుగోలు, సన్న వడ్లకు రూ. 500 బోనస్, ఇసుక సులభతరం వంటి ఎన్నో సంక్షేమ కార్యక్రమాలు ప్రజల ముంగిటకు తీసుకు వచ్చినట్టు చెప్పారు. ప్రతి కుటుంబానికి కూడా కాంగ్రెస్ ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అందుతున్నాయని అన్నారు. మరోవైపు గ్రామ గ్రామాన ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించేందుకు అభివృద్ధి పనులను చేపడుతున్నట్లు చెప్పారు. తమ సేవలను గుర్తించి రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో తాను, కాంగ్రెస్ పార్టీ బలపరిచే అభ్యర్థులను గెలిపించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఆరె సంతోష్, సందవేణి రాజేందర్, చింతపండు సంపత్, కాలబోయిన మహేందర్, నుగుల్లా మల్లయ్య, ఏడ్లి శంకర్, బొంకురి అవినాష్, ముత్యాల నరేష్, జెడల రాజు, వేరేశం, రాజు, శ్రీనివాస్, శ్రీకాంత్, శ్రీనివాస్, నరేష్ తదితరులున్నారు.

## బండి సంజయ్ ఆధారాలు లేని ఆరోపణలు చేస్తే చూస్తూ ఊరుకోం

### -ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి

జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాత వార్త:



ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో కేంద్రమంత్రి బండి సంజయ్ బీఆర్ఎస్ అధినేత కేసిఆర్, వర్కింగ్ ప్రెసిడెంట్ కేటిఆర్ లపై చేసిన ఆరోపణలు పూర్తిగా నిరాధారమైనవి, ఇది చిల్లర రాజకీయాలకి నిదర్శనం అని, ఆధారాలు లేని ఆరోపణలు చేస్తే చూస్తూ ఊరుకోమని ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి ఆయన పై మండిపడ్డారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆదివారం మాట్లాడుతూ బండి సంజయ్ కి ఫోన్ ట్యాపింగ్‌పై కనీస అవగాహన కూడా లేదని, ఏమి మాట్లాడుతున్నారో తెలియక అడ్డగోలుగా మాట్లాడుతున్నారని దుయ్యబట్టారు. ఆధారాలు లేకుండా ఎవరి మీదైనా ఆరోపణలు చేస్తే చూస్తూ ఊరుకోమని హెచ్చరించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మొన్న ఢిల్లీలోనే ఫోన్ ట్యాపింగ్ సర్వసాధారణ విషయం అని స్పష్టం చేసినప్పటికి, మీడియా ఫోకస్ కోసం బండి సంజయ్ అతి ఉత్సాహంతో అబద్ధపు ప్రచారం చేస్తున్నారని విమర్శించారు. కేసీఆర్, కేటీఆర్ లపై చేసిన నిరాధార వ్యాఖ్యలను వెంటనే వెనక్కి తీసుకుని బహిరంగా క్షమాపణ చెప్పాలని, లేనిపక్షంలో ప్రజల ముందు, చట్టపరంగా తగిన మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందని ఎమ్మెల్యే స్పష్టం చేశారు.

## కాంగ్రెస్ ప్రభుత్వంతోనే అభివృద్ధి

-అభివృద్ధి పనులు త్వరగా పూర్తి చేయాలి

-నాణ్యత ప్రమాణాలు పాటించాలి

-అధికారులు ప్రతిరోజు పరిశీలించాలి

-ఎమ్మెల్యే సంజయ్ కుమార్

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:





కాంగ్రెస్ ప్రభుత్వం లో అభివృద్ధి సాధ్యమని జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్ పేర్కొన్నారు.జగిత్యాల పట్టణ 19 26 27 వార్డులలో 50 లక్షలతో సిసి రోడ్డు డ్రైనేజీ పనులకు ఆదివారం జగిత్యాల శాసనసభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్ భూమి పూజ చేశారుఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్రంలో 141 మున్సిపల్ లో జగిత్యాల కు అత్యధిక నిధులు...జగిత్యాల కు ఇప్పటి వరకు 140 కోట్ల నిధులు మంజూరు...స్టాంప్ డ్యూటీ 10 కోట్లు మొత్తం గా 150 కోట్లు జగిత్యాలకు మంజూరు చేయటం జరిగింది గతంలో 34 కోట్లు నేడు 20 కోట్లు మొత్తంగా 54 కోట్ల తో డబల్ బెడ్ రూం ఇండ్ల కు మోలిక సదుపాయాలు కల్పిస్తున్నాం..ప్రణాళికలు కూడా చేయటం జరిగింది.డబల్ బెడ్ రూమ్ జగిత్యాల పట్టణ అభివృద్ధికి 60 కోట్లు సిద్ధంగా ఉన్నాయి..తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం లో అన్ని వర్గాల సంక్షేమం అభివృద్ధి కోసం కృషి చేస్తున్నామని మజీద్ అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేయటం జరిగింది అని పూర్తి అయిన పనులకు చెక్కు కూడా రెండు రోజులో అందజేస్తామని అన్నారు.చింతకుంట స్మశాన వాటికలో రహదారి కూడా నిధులు మంజూరు చేస్తామని అన్నారు.కుల మత బేదం లేకుండా అన్ని వర్గాల సంక్షేమం కోసం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కట్టు బడి ఉంది.బీసీ రిజర్వేషన్ అమలుకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉంది.ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ లు మెట్టబట్టి, గిరి నాగభూషణం, అడువాల జ్యోతి లక్ష ్మణ్, మాజీ వైస్ చైర్మన్ గోలి శ్రీనివాస్, డి ఈ వరుణ్ఖ్ లు అనిల్ శరన్ ,అబ్దుల్ ఖాదర్ ముజాహిద్,బాలే శంకర్, కౌన్సిలర్లు నారాయణ రెడ్డి ,రజీ,షకీల్,రంగు మహేష్ ,రామకృష్ణారెడ్డి, ఖాజిం అలీ,రహీం , గౌస్, పుర్ఖన్, జాఫర్, అంజాద్, ఫారూఖ్,జిలానీ, మునీర్,అహమ్మద్,మాజీ కౌన్సి లర్ లు,పట్టణ నాయకులు ,మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.